జూన్ '71
ఒకరూపాయి






అన్నపూర్ణ ఆర్ట్ పిక్చర్స్

# అమాయకురాలు

నిర్మాత D మధుసూదనరావు B.A    దర్శకుడు V మధుసూదనరావు

అన్నపూర్ణ ఫిలిమ్స్ రిలీజ్

సచిత్ర మాసపత్రిక

7 A శివాజీ స్ట్రీట్
టి. నగర్, మద్రాసు-17.
ఫోన్ : 442001

విడి ప్రతి వెల
1 రూపాయి

ఏడాది చందా
పన్నెండు రూపాయలు

సంపుటి 9
జూన్ 1971
సంచిక 6

సంస్థాపకులు :
కీ॥ శే॥ వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్:
శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

---

Edited and Published by Smt. V Leelavaty and Printed by K. Damodaram at Sri Kala Printers, 83, Lake view Road, Madras-33

తొలిమాట 4

కాకి-కోకిల
—పవని నిర్మల ప్రభావం

ప్రాసక్రీడలు 17
—శ్రీ శ్రీ

గొడుగు 19
—వల్లూరి విజయకుమార్

ఆశల శిఖరాలు 29
—యద్దనపూడి సులోచనారాణి

ఆకలి 33
—ఆచంట శారదాదేవి

మాయలేడి 40
—ఎం. రామకోటి

నా యిల్లు తూరుపు 56
—కె. శివారెడ్డి

థాంక్స్ టు ది రైన్ 57
—వి. ఆర్. శశిరథుడు

చిన్న కథ 71
—గణేష్ పాత్రో

శిక్ష (సీరియల్) 83
—మాదిరెడ్డి సులోచన

వాస్తవ గాథలు 93
—వ్యాస్‌చంద్


పదబంధ ప్రహేళిక 97
—శ్రీ శ్రీ

సినిమా 99

ప్రశ్నలు జవాబులు 105
—శ్రీమతి సూర్యకాంతం

తుదిమాట 109
—శ్రీ కె. ప్రత్యగాత్మ

ముఖచిత్రం
మధుమాపీస్
'కళ్యాణమంటపం'


కూతురు-కోడలు
DEVI

# తొలిమాట

జ్యోతి తనకు వాటిల్లిన ఘోరమయిన విపత్తుతో తీరని నష్టాన్ని భరించింది. అధి అనూహ్యము ఆ మధ్య మహామహాలు. హేమాహేమీలు. అనుకొన్న కవులకు స్త్రీలతో 'ఆ బోతుల పోరాటములో లేగ దూడ నలిగి నట్లుగా'' జ్యోతికి కూడ కొన్ని దెబ్బలు తగులక పోలేదు.

అంతలో శ్రీ రాఘవయ్యగారు జ్యోతికి దూరంగా వెళ్లారు. అను కోని విధంగా గొప్పవారి దూషణ భూషణలమండి దూరంగా జరిగింది జ్యోతి.

పోతే అంతకు ముందున్న పజిల్ కూడా చాలాకఠినంగా ఉంటూంది, దానిని పూరించడం అందరికీ అందుబాటులో ఉండుటలేదని-చాలా ఫిర్యాదులు వచ్చినవి. అందువలన సామాన్య సాహిత్యాభిలాషుల కొఱకు మహాకవి శ్రీ శ్రీ గారు దిగివచ్చి తమ ప్రజ్ఞాపాటవాన్ని మరల కొనసాగించబోతు న్నారు ఈ సంచిక నుంచే. ఇంకా మీ అభిమాన రచయిత (త్రు)ల కమ్మని కథలతో, ఎన్నెన్నో విశేషాలతో, ఆకర్షణలతో నిండుగా ఉన్నానంటోంది మీ 'జ్యోతి'.

జూన్ 10 విడుదల

ప్రతిభావంతులైన తారలతో
మేధావులయిన సాంకేతిక నిపుణులతో
తయారయిన అసాధారణ తెలుగు చిత్రం




సుందర్‌లాల్ నహతా సమర్పించు

**SS** శ్రీకాంత్ & శ్రీకాంత్
ఎంటర్‌ప్రైసస్ వారి

# సతీ అనసూయ

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం బి.ఏ.సుబ్బారావు
సంగీతం పి ఆదినారాయణరావు

రాజశ్రీ రిలీజ్

MOULIS


కాకి?-కోకిల?
పవనినిర్మల
ప్రభావతి

వంటసామాను వేసిన గోతాం, చిన్న సూట్‌కేసూ, ఓ చిన్న కట్టెలమోపూ, స్టౌ పెట్టిన అట్టపెట్టె. కిరసనాయిల్ డబ్బా ఇలా ఒకొటొకటిగా బడిపిల్లల నెత్తిన పెడుతున్న తరళ తాచుపాములా బుసలు కొడుతూంది. పంతులమ్మ అలా మండి పోతున్నందుకు (లోలోపల) కారణం ఆ వూరి ప్రెసిడెంటు పెరుమాళ్ళుకు తెలుసు. తన కాస్తంత దూరంలో నిల్చునివున్న తమ్ముడు నరసింహం కేసి కసిగాచూచాడు. నరసింహం, నరసింహంలానే నిర్లక్ష్యంగా జులపాల్లాటి క్రాఫ్‌ను, తలతోనే వెనక్కి విదిలించుకున్నాడు.

“నీ మగసిరి మండిపోను! పల్లెటూరనీ పలుకుబడిగలవారమనీ, కొండంత ఆశతో, కాస్తంత నిలువనీడ ఇవ్వమని కోరిన పెళ్ళిగాని పంతులమ్మను...అది కాస్త యిచ్చామన్న అహంతో, నిలువునా ముంచుదామని చూశావు. రోషంగల పిల్ల, బిచాణా ఎత్తివేస్తుంది! ఎగస్ పార్టీ గోవిందరావు అప్పుడే వాసన పట్టి కబురంపాడు ఆమెకు. అప్పటికప్పుడే వాళ్ళ పశువులకొట్టాం శుభ్రం చేయించి, చుట్టూరా దడి కట్టించి, పాలు, పెరుగూ, నెయ్యీ, తన ఇంటినించి ఇచ్చే ఏర్పాటు కూడా చేసేశాడు ఇదొక్కటీ చాలు ..రేపొద్దున్న ఎలక్షన్‌లో జనం నా కాళ్ళు మొదలంటా నరకటానికి! కాకున్నా అంత ఒళ్ళెరగని కామ మేమిటి? అవతలి మనిషి ప్పా? నీరా? అన్న అంచనా అక్కర లేదూ? వాకూ నలభై దాటాయి! ఇలాటి అవకతవక చేశావూ ఏనాడేనా? ఎక్కడో, ఏమిటో? గుట్టూ ...గుంభనా ...మూడో కంటివాడికి తెలీదు!

ఏం వ్యవహారం? అప్పటి కప్పుడే పొక్కిపోయింది చూడు, తెల్లారిందో లేదో ..నీ తెలివి తెల్లారినట్టే ...నిన్నలా రాత్రి మన ముందుగదిలో నిశ్చింతగా నిద్రపోతున్న పంతులమ్మ దగ్గరకు ...ఆ పోతులా వెళ్ళావని. ఆమె నిన్నూ, నిన్ను కన్నవాళ్ళనీ....నిన్ను ఇలా తయారుచేసిన నన్నూ, ఆశ్రయమిచ్చి, అక్రమానికి దిగిన మన పెద్దమనిషి తరహానే నిర్మొహమాటంగా దులిపిన వైనం సూర్యోదయం. కంటే ముందే....శర వేగంతో, గాలితోబాటు దూసుకు పోయాయా?

నిన్ను నాలుగు తగలనివ్వొచ్చు .. కానీ....కాని ..ఒచ్చిన చిక్కు ఒక్కటే! నువ్వూ, గోవిందరావూ చేతులు కలిపితే, ఇక ప్రెసిడెంట్‌గిరికి నీళ్ళు వదులుకోవలసి వస్తుంది నేను! దాని దుంపతెగ! ఓసారి ప్రెసిడెంటు అయ్యాక, ఇక ఆ పదవిని ప్రాణాలు ఒడ్డి అయినా నిలుపుకోవలసి వస్తుంది.

ఆ మటుకూ ఆ తరళమ్మను ప్రతిమాలాను. “నా తమ్ముడు ‘కాకి’ అయితే కావచ్చుగానీ ...నేను ‘కోయిల’ను తల్లీ! మరోమారు ఇలాటి పని జరగనివ్వను” అంటూ. ఏం లాభం....గోవిందరావు

గాలం విసిరాడు. ఈ చేప గాలానికి తగిలింది. వెళుతోంది! సరేకానీ! అక్కడ ఈ పూటకిమరో నాలుగు పూటలూ వుండనిచ్చి గుమాస్తా రాములిచేత చెప్పి పంపిస్తాను. తిరిగి నా గూటికే రమ్మని ..నిశ్చింతగా వుండమనీ. రాములు కుల మేదైనా, సాంప్రదాయమైన కుర్రాడు . ''

"వెళ్ళొస్తా బాబాయిగారూ! '

ఖంగుమన్న తరళ కంఠస్వరం పెరుమాళ్ల స్వగతాన్ని త్రుంచివేసింది. చామన ఛాయలో, సన్నగా పొడుగ్గా వున్న తరళ, పెదవులు నొక్కిపట్టి, సంస్కారహద్దులలో, సభ్యత పరిధిలో తనను తాను నిగ్రహించుకొంటోంది.

"ఇంకేం చెప్పనమ్మాయీ! కానీ చదువుకున్న దానివి, సంపాదనపరురాలివి. నువ్వే ఆలోచించు. సారం రాని కుర్రాడికి.... మొదటిసారే పేముబెత్తం రుచి చూపే కంటే, ఒక్కసారి మందలించి చూడటం మంచిది. ఇది నీకు తెలియని సంగతి కాదనుకో. ఏం చేస్తాం? కాకులూ. కోయిలలూ, ఒకే గూటిలో వుంటాయంటారు పెద్దవాళ్ళు!" పెరుమాళ్ళు వయసును మించిన పెద్దరికాన్ని, పెద్దమనిషి తరహానీ రంగరించాడు మాటలతో. తరళకు తలనొప్పిగా ఉంది. అసలే రాత్రంతా నిద్రలేదు. మనస్సు మండిపోతుంది. పై పెచ్చు కాఫీ చేసుకు తాగితేగానీ తనెవరో....ఏమిటో కూడా గుర్తుకు రానంతగా మెదడు మొద్దుబారిపోయావుంది! అర్ధరాత్రినుంచీ షుమారు అరవై మార్లయినా ఈ 'కాకి-కోయిల' సామ్యం చెబుతూనే వున్నాడు పెరుమాళ్ళు. బహుశా ఏదో ఎలక్షన్ సందర్భంలో వంటబట్టిన ఊతపదాల్లా వున్నాయి ఆయనగారి కివి!

" ...గొంతు విప్పాక, రెంటి గూళ్లూ వేరు కాక తప్పదనీ అంటారనుకో.''

"వెళ్లొస్తా బాబాయిగారూ! అప్పుడే ఆరున్నర కావొస్తోంది టైం. ఏడున్నరకల్లా స్కూలు మొదలవ్వాలి కదా!'' ఇక జవాబు ఆశించకుండా, ఆఖరుగా మిగిలిన ఫ్లాస్కూ, చిన్న గొడుగూ చేతపట్టుక, గోవిందరావింటివైపు నడిచింది తరళ.

గోవిందరావూ, అతగాడి నలుగురు కొడుకులూ. భార్యా, ఐదుగురు జీతగాళ్లూ, ప్రపంచాన్ని జయించిన వీరుల్లా, ఉత్సాహంగా ఎదురొచ్చారు. సుమారు మూడెకరాల ఖాళీస్థలంలో, రాజప్రసాదం లాటి పెద్ద పాతకాలపు భవంతివేపు అడుగులు వేస్తుంటే తరళ గుండె గుబగుబ లాడిందెందుకో. ఒక్క సింగిల్ టీచరున్న చిన్న స్కూలుగల ఈ గ్రామంలో, పెరుమాళ్లు మకుటంలేని మహారాజు అయితే, గోవిందరావు తలవంచని వీరుడు! గ్రామం రెండు ముక్కలయిందన్నట్లు ఇద్దరికీ రెండు పార్టీలూ, పోటీలూ .. ఇరువురిలో ఏ ఒక్కరినో ఆశ్రయిస్తే తప్పు, అనుసరిస్తే తప్పు, పొరుగువాడికి పచ్చిగంగ దొరకనన్న నిజం, తరళ, ఆ స్కూలుకు మొదటి

తీదరుగా వచ్చి, మొదటిరోజే తెలుసుకుంది! ఉద్యోగరీత్యా తను కలుసుకోవలసింది పెరుమాళ్లను....ఆ పనే చేసింది ...అతగాడి విశాలమైన ఆవరణ, పెద్ద భవనంలో ఓ గది కేటాయించబడటంతో బసఏర్పాటు ఓ కొలిక్కి వచ్చిందనుకుంది! కానీ అప్పుడప్పుడూ . . ఈ పార్టీలూ, పాడూ తల్చుకున్నప్పుడల్లా రాజీనామా గీకి పారెయ్యాలనిపించేసి! ఏం లాభం? ఆరుగురు అర్భకులకు అక్కగా, ఆరు సంవత్సరాలుగా బి.ఏ. పాసుకానడానికి మానవ మాత్రం వ్రాస్తూ అందులో "కుటుంబానికి మచ్చ తెచ్చే పనులు చెయ్యక....నీ ఉనికి మరొకళ్ళకి తెలియనంతటి మంచిగా మసులుకో!" అని నీతులు వ్రాసే తండ్రి తెలివితేటల్ని, అన్న పెద్దరికాన్ని, తల్లి హితబోధల్ని జీర్ణించుకుంటూ....తన మీద తనే విశ్వాసాన్ని పెంచుకుంది! తనకు తనొక్కర్తే అనుకుంది. పెరుమాళ్ళఇల్లు 'కాకి గూడు' అని తేలిపోయింది. ఇక గోవిందరావు ఆశ్రయం 'కోయిల నెలవు' అంటున్నారంతా!

---

కాకి — కోకిల .

కూతలో తేడా వున్నా కలర్‌లో మార్పిడి జరుగుతుందా?

పసిగుడ్డుగా వున్నపుడు కాకిపెట్టిన గడ్డేగా మేసింది?! వసంతంలో కమ్మని గానంతో విశ్వాన్ని మైమరపించినా కాకిగూటి గుణం మారుతుందని నమ్మకమేమిటి?

---

ప్రయత్నం ఏమీ చెయ్యని మహా మేధావి! ఒక్కగా నొక్క అన్నకు పెద్ద చెల్లెలిగా, ఆడపిల్లకు నాలుగక్షరాలు చెప్పించి, ఉద్యోగంలో వదిలేస్తే, ఇక దానికి పెళ్ళి అవసరం లేదనీ, పదిమంది మగపిల్లలు పెట్టుగా కుటుంబాన్ని లాక్కువస్తుందనీ. గ్రహించిన తల్లిదండ్రులకు - పిల్లగా పుట్టిన తను ఆ బంధాలు ఎలా వదిలించుకోగలదు? అంత దూరాన వున్న అడవి లాటి పల్లెలో - తన మానాన తనని బ్రతకమని వదిలేసి, వారానికో జాబు

"రా! రా! పంతులమ్మా! ఇక్కడెవరూ కొత్తవాళ్ళనుకోకు. ఇది పరాయి యిల్లు అనుకోకు. ఇదుంది చూడు..ఇది... నా భార్య పేరేమంత షోకైనది కాదులే, వెంకమ్మ. అది నీ స్వంత అప్పచెల్లెలనుకో. ఇదిగో ఈ బృందమంతా వీడు నా పెద్దవాడు. బస్తీలో ఇంటర్ చదువుతున్నాడు. ఇదుగో మూడు నాలుగు వెధవలిద్దరూ. ఒకడు ఐదు, ఒకడు రెండు ... అన్నమాటేగానీ అక్షరముక్కలు రాలేదింకా! నీ శిష్యులు వీళ్ళిద్దరూ. ఇదుగో

వీళ్ళంతా నా పేద్యగాళ్లూ. చాకలిదివుండనే వుండె. నాకు అరలూ తెరలూ పనికిరావు. అందరం ఒకింట్లో మనుష్యుల్లా మెలగుదాం."

గోవిందరావు పలకరింపూ, వాళ్ళందరూ ఇచ్చిన స్వాగతం చూస్తూంటే.... తరళకు తమ పరో లోకంలో అడుగెట్టానని పించింది, ఆయన చెబుతున్నట్లు తన స్వంత అక్కగారింటికి వచ్చినట్టు తోచింది. "కాకిగూటిలో నుంచి తప్పించుకున్నాను. నిజం!" అందామె మనస్సు వుల్లాసంగా.

* * *

నెలరోజులు తిరిగేసరికి తరళ మనస్సు విశ్రాంతగా తయారయింది. మనిషీ కాస్తంత వళ్ళు చేసి, వన్నె పెట్టింది. పండగనీ, పబ్బమనీ వారంలో నాలుగు రోజులు వెంకమ్మ భోజనానికి పిలుస్తోంది. మిగతా మూడు రోజులూ వండిన కూరలు చేసిన పచ్చళ్లు, మంచి పెరుగూ రానే వస్తుంటే. వేరుగా గోడ్ల సావిడిలో అర కట్టారన్న మాటేగానీ, స్కూలువేళ మినహా, వాళ్ళింట్లోనే తన బస! గోవిందరావంటే ఎనలేని గౌరవమూ ఏర్పడింది తరళకు, వయస్సు నలభయి ఐదు సంవత్సరాలు వున్నా మనిషి పడుచువాడిలా వుంటాడు. మాయని చిరునవ్వూ, ఆ వని హాస్య సంభాషణా, ఆదరణా అతగాడి ప్రత్యేకమైన ఆభరణాలు....

"ఒక్కసారి మా పెరుమాళ్ళబాబు గారు తమర్ని పిల్చుకురమ్మన్నారు!" అంటూ వచ్చారు, ఆ రోజు సాయంత్రం రాములు తరళ దగ్గరకు.

"ఎందుకూ?" కోపంగా అడిగింది తరళ ఈ కోయిలగూటినుంచి ఆ కాకి గూటిను చూడాలన్న అసహ్యం వేస్తోంది ఆమెకు.

"ఏమో నాకు చెప్పలా!"

"ఏమిటిట?" వెంకమ్మ వచ్చిందీ లోగా. సంగతి తెలుసుకుంది.




ఆశ

పాట్ పాన్

★ భారతదేశంలో మొట్టమొదటిది

గంటకు 300 నుండి 400 పూరీలు.

భకారీలు చెయ్యవచ్చు

ఐ. బి. ఇండస్ట్రీస్

నవసారి (గుజరాత్)

ADROIT/IB/96




"మరి వెళతావా?" అనుమానంగా చూస్తూ అడిగింది. తరళ ఇరకాటంలో పడింది. 'మీ వాడిని అడగండి. వారెలా చెబితే అలా చేస్తాను" అంది మెల్లిగా. మరో ఐదు నిముషాల్లో గోవిందరావే అక్కడికి వచ్చాడు.

"ఊ! ఇక్కడ నువ్వేం అగచాట్లు పడుతున్నావో నీ నోటి చేత చెప్పించాలనిలే. .ఆ పిలుపు, అదేమంటే కాకులూ, కోయిలలూ అంటూ సామెతలూ మొదలెడతాడు...." సాలోచనగా చూస్తూ అన్నాడు గోవిందరావు.

తరళ కోపంగా తల విదిల్చింది. "నాకిక్కడ రాజాలా జరుగుతోంది! ఆ మాటే చెబుతాను. భయమా?"

గోవిందరావు షెప్పదలగా నవ్వాడు.

"భేష్! నాకు తెల్సు, నువ్వు ముక్కుకు సూటిగా పోయే పిల్లవని. వెళ్ళిరా. ఎంతైనా ప్రెసిడెంటు ఆయన. నువ్వాయన నమసరించుకు పోవాల్సిన ఉద్యోగివి!"

"పంతులమ్మగారూ! జర ఇటు పోదాం పదండి" అంటూ పెరుమాళ్ళు ఇంటికి పెరటివేపుండే మామిడితోటవేపు దారితీశాడు రాములు.

"పెరటిత్రోవన ఎందుకూ వెళ్ళటం?" అంది తరళ విసుగ్గా.

"కొంతసేపు కూర్చోండి. నాదొక్క మాట వినిపోదురుగాని."

కోపంగా అతగాడివేపు చూచింది తరళ. బహుశా స్వతహాగా తెల్లటివాడైనా ఎండకూ, గాలికీ కాలి, కాలి, కమిలినట్లు ఉంటాడు. పాతికేళ్ళవయస్సున్నా, పసి

పెల్లాడిలా, అమాయకమైన చూపులు.... బహుశా ఇతను తన స్వామి (పెరుమాళ్ళు) గొప్పవాడనీ, గోవిందరావు చెడ్డవాడనీ చెప్పి ...స్వామిభక్తి ప్రదర్శించుకోవాలనుకుంటున్నాడు కాబోలు . .

ఇతనిని గురించి చాలా వింది తను పేద్యగాళ్ళ ద్వారా! పెరుమాళ్లు పెళ్ళయిన కొత్తలో శ్రీరామనవమి ఉత్సవాలకు భద్రాద్రి వెడితే ...గుట్టల మాటున పసిగుడ్డుగా దొరికాడట! కులమూ, జాతీ ఏదో తెలీకున్నా. చూస్తూ, చూస్తూ పారవెయ్య లేక, వెంట తీసుక వచ్చి, ఇంటి పశువుల పాకలో తొట్టి కట్టించాడట. దోవనబోయే ప్రతి వాలింతా... కడుపు పెరిగిన ప్రతి తల్లీ చనుబాలిచ్చిందట-పెరిగే కొద్దీ పెరుమాళ్ళకు కుడిభుజంగా ఉంటూ ఇంటి వ్యవహారాలు,కమతం చక్కదిద్దుతున్నాడు కాబట్టి పెరుమాళ్ళు నిశ్చితంగా రాజకీయాల్లోకి దిగాడట-నెగ్గుక వస్తున్నాడట.

"తరళమ్మగారూ," రాములు గొంతు చాలా మెల్లిగా వినయంగా, ధ్వనించటంలో, ఆలోచనలు వదలి చిరాగ్గా వాడికేసి చూసింది తరళ.

"తమరిలా ఇంగ్లీషు చదువుకున్న వాణ్ని కాదు నేను, ఒక్క మాట వినండి. మీరు కొత్తవారు. మీకు భర్త అనే ఆలంబన లేనిది - ఈ గ్రామంలోనే కాదు ఏ గ్రామంలోనైనా ఇలాటి చిక్కులు సంభవిస్తుంటాయి. కాకులేవో - కోయిల్లేవో తమరు పోల్చుకోలేరిక్కడ....ఇంకా ఏదో చెప్పబోతున్న రాములు మాటలకు అడ్డొస్తూ అరిచింది తరళ.

"ఇదేనా నువ్వు చెప్పదల్చుకుంది? ఈ కాకులలతో కోయిలలతో—వినలేక ఛస్తున్నాను... పద నాకు టైం లేదు.... మీ బాబుగారితో మాట్లాడి వెళ్ళాలి త్వరగా!" ముళ్ళ మీద నడుస్తున్నట్లే నడిచిందిముందుకు ...వెనకనుంచి రాములు నిట్టూర్పు వినిపించి మరి కాస్త విసుక్కగిందామె.

"రా! రా! పంతులమ్మా! ఎట్లా ఉన్నావో. ఏమిటో! మళ్ళీ తిరిగి చూడలేదు ఇటువేపు!" పెరుమాళ్ళు ఆప్యాయంగా పలకరించాడు.

"ఏదీ టైము వుండటం లేదు...." పొడిగా అంది.

"ఒక్కమాటవినిపో ...ఆట్టేఆలస్యం చెయ్యను ...మా నరశింహులు వూరి కెళ్ళిపొయ్యాడు. ఇకవాడు ఇక్కడికి రాడు ... ఐస్త్రీలోనే బట్టలషాపు పెట్టుకుంటాడు. ఇక నీ కొచ్చిన ఫర్వాలేదు. నేను నీ తోబుట్టువులాటి వాణ్ని ...అదుగో ...అది నీ వదిన ...నీ తల్లిలా తన కడుపులో పెట్టుకుంటుంది....నువ్వు తిరిగిరా! వూళ్లో తలెత్తుకొలేకుండా ఉన్నాను....మా వాడు చెసిన పనికి నువ్వు గోవిందరావింట్లో వుండటానికి-పెరుమాళ్ళు కంఠస్వరంలో ఎంతో బాధ, వేడికోలు నిండివున్నాయి. తరళ క్షణకాలం మౌనంగా వుంది

పోయింది. తన సంభాషణకు సాక్ష్యంగా రాములు తప్ప మరెవ్వరూ లేరక్కడ. దృఢ నిశ్చయంతో మెల్లిగా అంది...." మిమ్మల్ని అవమానపరచాలనే భావం నాకు లేదు....కానీ తమ దయవల్ల ....తమరన్నట్లు కాకులేవో! కోయిలలేవో పోల్చుకొనే అవకాశం మాత్రం దొరికింది! చివర మాటంటూ హేళనగా రాములు వేపు చూచింది తరళ....రాములు తలొంచుకొన్నాడు.

"నిజంగా?" పెరుమాళ్లు ఆనందంగా అరిచాడు ..మరి పోల్చుకున్నావు కదా?"

"ఆహా! ఇక చీటికీ మాటికీ పిల్లి పిల్లల్లా ఇళ్ళు మార్చడం హాస్యాస్పదంగా వుంటుంది. ఏదేనా అసౌకర్యమనిపిస్తే తిరిగి తమ అండ వుండనే వుంది!", చివరి మాటలు ఆమె ఏ భావంతో అందో, శ్రోత లిద్దరికీ అర్థం కాలేదో, అయినా వూరుకున్నారో తెలీదు.

'మరి వెళ్లొస్తా!'' తరళ తిరిగి బయలుదేరింది. రాములు మౌనంగా అనుసరించాడు. "ఏ క్షణాన్నొచ్చి కేకేసినా నే పలుకుతానండీ! గేటువద్ద పాకలోనేనే మందేది!" అన్నాడు శ్రోవలో. తరళ నవ్వుకుంది. ఈ వెర్రి మనిషికి తన మాటల్లో....తనా ఇంటికి తిరిగి వస్తావన్న అర్థం ధ్వనించింది కాబోలు!

జరిగిందంతా తూ. చ. తప్పకుండా గోవిందరావుగారితో. వెంకమ్మతో చెప్పేంతవరకూ తరళకు తోచలేదు....వాళ్ళతో చనివ్వలేదు.

* * *

శివరాత్రి నాడు . .పగలంతా ఊరేగే ప్రభలతో వూరు వూరంతా ఎంత కోలాహలంగా వుందో, ప్రభలతోబాటు. వూరిలోని పడుచులూ, పడుచుకుర్రాళ్లూ, నడవగలిగిన ముసలీ ముతకా అంతా వెళ్ళటంతో... మనుషుల్లేని వూరిలా మాటుమణిగి వుంది. గోవిందరావు జీతగాళ్లూ, పిల్లలూ కూడా తిరునాళ్ళకు వెళ్ళారు .... పెరుమాళ్లు ఇంట్లో కూడా పెరుమాళ్ళూ, అతగాడి భార్యా తప్ప, అందరూ వెళ్లారు.. ఎన్నడూలేంది . .రాములు కూడా వెళ్లాడట!

"రాత్రి పన్నెండు దాటేవరకైనా మేలుకొంటే చాలు....పుణ్యం వస్తుందిట!" అన్నాడు గోవిందరావు ఆవులిస్తూ నవ్వుతూ.

"అంచేతే ఈ రోజు ఏడయ్యేసరికే ఆవులిస్తున్నారు!'' అంది వెంకమ్మ

---

పాండు:- ఓరేయ్ ప్రభూ మీ నాన్న సంవత్సరానికి రెండుసార్లు జండా ఎగరేస్తారని గొప్పా. మా నాన్న రోజూ ఎగరేస్తారు.

ప్రభు:- అయితే మీ నాన్న ఏం పని చేస్తారురా!

పాండు:- పెద్ద బ్యాంకిలో ప్యూను.

కొండూర్

నవ్వుతూ. తరళా శృతికలిపిందా నవ్వులో.

"చదరంగం ఆడదామా?" అన్నాడు గోవిందరావు భార్యతో.


"నాకా ఆట తల నొప్పి! తరళకొచ్చు మనపిల్లలతో ఆడుతూంటుందెప్పుడూ!"

తరళ, గోవిందరావూ ఆటకూర్చున్నారు... 'శివాశివా" అంటూనే ఆవులిస్తూనే.. ."ఇకనేమేలుకోలేను"అంటూనే నిద్రపోయింది వెంకమ్మ. ఆటసాగుతోంది టైం జరిగిపోతోంది. తరళకు ఆటలో పట్టుదలా,హుషారూ ఎక్కువవుతున్నాయి. గోవిందరావుకు మరేదో ఆలోచనా, ఆట మీద నిర్లక్ష్యతా ఎక్కువవుతున్నాయి.

"ఏమిటా ఎత్తు? మీ అంతట మీరే మీ రాజుని నా కప్పగించేశారు!' నవ్వుతూన్న తరళ....త్రోసినట్లుగా తూలింది. ఏం జరిగిందో గ్రహించే లోగానే గోవిందరావు చేతులు ఆమెను చుట్టివేసి అమాంతం పైకి ఎత్తేశాయి!

"ఏమిటి ..ఏమిటి?" గాలిలో తేల తేలుతున్న దానిలా. .భయంతో గద్ద కట్టుకుపోతూ....మాటసరిగా రాక అరవబోతున్న ఆమె నోటిని....అతగాడి పెదవులు అదిమేస్తున్నాయి. ఇంత గొడవ జరుగుతున్నా వెంకమ్మ కెందుకు మెలకువ రావటం లేదో . తరళకు అర్థం కావటంలేదు పులినోట్లోని మేకపిల్లలాగ గిజగిజలాడుతోంది.

"ఎవరూలేరు ఎవరికీ అనుమానం రానివ్వను . నా భార్య ఆ కాలపుదే



అబ్బ! నా వొళ్ళంతా ఇప్పటికే తడిసి
పోయింది ఇంకా నన్ను పొగడొద్దు బాబూ!

అయినా ...ఇలాటి విషయాల్లో చాలా సోషల్ ఏమీ అనదు.... తెలిసినా తెలీనట్లు నటిస్తుంది. గుట్టుగా స్తుంది ..నమ్మ అగౌరవంగా చూడద్దు .. పేద్యగాళ్ళకూడా వాసనరాదు'' మత్తుగా, గమ్మత్తుగా మాట్లాడుతూన్న గోవిందరావు....గదితలుపులు తెరిచివున్నా పర్వాలేదంటున్నాడు నవ్వుతూ.

తరళకళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. గొంతుక పూడిపోయి గుండె లెవరో పిండేస్తున్నట్లు.. మాట పెగలటం లేదు. రెండు చేతులూ అప్రయత్నింగా జోడించింది. ఆ యిల్లు....ఆ గది ...ఆ మనిషి కాకి గూడులా ...సాలెగూడులా ...భయంకరంగా ఆమె చుట్టూరా తిరుగుతున్నట్లుంది.

"ఛ....ఛ....అలా కంగారు పడితే ''హాయి'' వుండదు తరళా! ఫ్రీగా మెలిగితేనే బావుంటుంది ...'' గోవిందరావు బాగా దగ్గరగా వచ్చాడు. అప్రయత్నంగా కెవ్వుమంటూ అరిచింది తరళ....అ అరుపు మరెవరికీ వినిపించే అవకాశం లేదని ఆమెకూ తెలుసు.

"పంతులమ్మగారూ! భయం లేదు లెండి!"

ఏదో పిశాచం గొంతువిప్పినట్లు చివ్వున

వెనుదిరిగాడు గోవిందరావు. తనది కాద న్నట్లు పావులు డబ్బాలో వేస్తున్న వెంకమ్మ నివ్వెరపోతూ చూచింది! నష్టేట మునుగనున్న వాడికి నావదొరికినట్లు చూచింది తరళ. నమ్మలేకుండా వుందామె మనస్సు.

"రండిపోదాం!" చేతులో వున్న ముల్లు గర్ర నేలమీద అన్చి దృఢంగా అన్నాడతడు. సోలిపోతున్నట్లున్న ఆమె చట్టూరా చేయివేసి పరుగులాటి నడకతో. ఆవరణ దాటించాడు. భుజం మీదికి లాక్కుని....గబ గబ పెరుమాళ్లు ఇంటి కేసి నడిచాడు. తన చిన్న పాకలో మెల్లిగా దించాడు.

"హాయిగా పడుకోండి! తెల్లారి మాట్లా డుదురుగానీ? నాకు తెలుసు. మా బాబుగా రన్నట్టు....కాకేదో కోకిలేదో....తిరణాల పోతానని అట్టట్టా తిరిగి మీరు చద రంగం మొదలెట్టేసరికి మీరున్న గది వారకి దొంగలా దాక్కున్నాను."

తరళ కేమీ వినిపించటంలేదు. కని పించటం లేదు. పది రోజులు తిరిగేసరికి తరళ అమ్మ, నాన్న, అన్నయ్యలు తరళ చచ్చినట్లు ఏడ్చిపోయారు.

కారణం ...ఇంగ్లీషు చదువురాని— పట్నవాసపు నాగరికతలేని ఓ పల్లెటూరి వ్యక్తిని....అఫ్టరాల్ ఓ పశువుని,రాముల్ని తరళ పెళ్లాడేసిందన్న కబురు....తరళే స్వయంగా వ్రాసింది.పైగా . .ఆ ఉత్తరం లోని వాక్యాలు ఆమెకు పిచ్చి పట్టిపోయిం దన్న విషయాన్ని దృఢపరుస్తున్నాయి వారికి.

"చదువు చెప్పింది....నా సంపాద నొక్కటే కావాలిగానీ! నేనేమైనా ఫర్వా లేదన్న ధోరణిలో....మీ గూటిలోంచి నెట్టేశారు నన్ను .. పరశింపాలు ప్రవ ర్తన చూచి ...పెరుమాళ్లు ఇల్లు కాకి గూడన్న అపోహతో పారిపోయాను.

నన్ను మీరు ఓ విధంగా విసిరివేస్తే- రాములు తల్లి తండ్రులతన్ని.. .తన తల్లె వరో, తండ్రి ఎవరో, కులగోత్రాలేమిటో కూడా తెలుసుకోలేని స్థితిలో... ప్రపం చంలో చావో, బ్రతుకో తేల్చుకోమన్ని, నిర్దాక్షిణ్యంగా త్రోసివేశారు.

పరిస్థితులైతేనేం. అనుభవాల పాఠా లైతేనేం . నేను గ్రహించగలిగాను.... రాములు కోయిలపీ అతగాడి గూడే నాకు చక్కని రక్షణ దుర్గమనీ ఇంగ్లీషు చదువురాకున్నా, డిగ్రీలు లేకున్నా అతగా డిలో మనిషి క్కావలసినవన్నీ, వున్నా యనీ .. "మీకేం భయంలేదు!" అంటూ అతగాడు నా కోసం చాచిన చేతులలో ఎంతటి ఆలోచనా .అనుభవం వుందో గ్రహించాను.

నాకు పెళ్ళి చెయ్యవలసిన బాధ్యత మీకు లేదని మీరు భావించినా! పెళ్ళ య్యాక మీకు తెలియజేయ వలసిన బాధ్యత నాకుందనే ఉద్దేశ్యంతో వ్రాస్తున్నాను. ఇంతకంటే వివరాలు అనవసరమనే నా భావం." మీ

తరళ."

# ప్రాసక్రీడలు

—శ్రీ శ్రీ

ఆలోచనమీద నిషా
వేస్తున్న లఫంగులు
పోలీసుల కొత్తపేరు
పుస్తకాల దొంగలు

ఆంధ్రా గవర్నమెంటా, పెంటా
ఆగు ఆగు పై బోల్తాహం
విభాయించు మరి, తమాయించు నీ
శవంమీద పై చల్తాహం

అంతస్తులు చదునుచేసి
అధికారుల పని పడతా
మంత్రస్తుల కళయమిచ్చి
సమ ధర్మం నిలబెడతా

విస్సిగాణ్ణి నమ్ముకున్న
వెర్రి వెంగళప్పయా
సాహిత్యంమీద చెయ్యి
వెయ్యబోకు తప్పయా

పరమానందయ్యగారి
శిష్యుల్లో ఒకడివి
బ్రహ్మానందయ్యగారి
ఠటుల్లోన శగటువి

క్రైము, సెక్సు పుస్తకాలు
కమ్మని నీ భోజనం
జాతిని మేల్కొలుపు ఝుంఝు
విప్లవ వీరాజనం

కనిపించని మాధవుణ్ణి
కావ్యాలిచ్చి కొలుస్తావ్
కనిపించే మానవుణ్ణి
కాలరాయ దలుస్తావ్

పాతబడ్డ పురాణాలు
పరకీయ ప్రబంధాలు
అందుకనే విద్యార్థులు
అశాస్త్రీయ దివాంధాలు

ఈ పదవులు యీ బ్రమకులు
శాశ్వతమని భ్రమించకు
ఎరుపెక్కిన తూర్పుదిక్కు
అపరాధుల క్షమించదు


ఉల్లాసకరమైన తాజారుచిని అనుభవించండి
మీ దాహాము‌ను తీర్చుకోండి!
GOLD SPOT
గోల్డ్ స్పాట్ యొక్క రుచి అపురూపమైనది.
దానిని త్రాగుట వలన ఎంత మజా వస్తుంది! దాని
మధురమైన తాజా రుచిని ఆనందించండి. పర్వతములలోని
సెల ఏరుల చల్లని నీటి తాజాదనము గల ఈ
పానీయమును త్రాగి సాటిలేని ఆనందమును పొందండి.
మజా మజాగా ఉండండి... గోల్డ్ స్పాట్ త్రాగండి!
mcm/pb/37, tel



# గొడుగు

వడ్డూరి

రేకు షెడ్డుమీదపడి టపటపా శబ్దం చేస్తు న్నాయి వాన చినుకులు. చొక్కా యెక్కడ తడుస్తుందో అని మరికాస్త లోపలికి జరిగాడు విశ్వం.

"ఈ వాన యెక్కువౌతుందే కానీ తగ్గదు" నిట్టూర్చాడు. షెడ్డుకింద జనం కిటకిటలాడుతున్నారు. అంతవరిలో కూడా చాలా వుక్కగా వుంది.

"ఈ బస్సులోహటి సమయానికి రావు" విసుక్కున్నాడొక ముసలాయన.

పక్కనున్న పడుచు కుర్రాడు వుందో లేదో అన్నట్టు మాటి మాటికీ రిస్టువాచీ వైపు చూస్తున్నాడు, సగం తడిచిన జుత్తుని పైకెగదోసుకుంటూ.

"అబ్బా, ఆరింటికే యెంత చీకటై పోయినా దబ్బా, కాస్త ఆపింటా జరుగూ" మాట్లాడుతూనే విసుక్కున్నాడో పల్లెటూరి ఆసామి.

విశ్వం దృష్టి యిక్కడెక్కడా లేదు. అంత వర్షంలోనూ దర్జాగా గొడుగుల కింద వడిచిపోతున్న వాళ్ళనీ చూస్తు న్నాడు.

"నాకూ ఓ గొడుగుంటే, ఈ పాటికి యిల్లు చేరుకుందునా?" అయినా ఆశయితే వుందికానీ డబ్బేదీ?

డబ్బు! వెధవ డబ్బు! దాన్ని తల్చు కుంటేనే విశ్వానికి భయం వేస్తుంది.

ప్రతియేడూ సరిగ్గా వానాకాలంలో అనిపిస్తుంది విశ్వానికి గొడుగొహటి కావా లని. నెలజీతం వారం పదిరోజుల్లోనే అయిపోతుందాయె. మిగిలినా ఒకటో అరో! అదీ యెంత జాగ్రత్తగా వాడితే! అది కాస్తా యే బాబిగాడి జబ్బుకో, నాని గాడి జ్వరానికో ఖర్చయిపోకుండా వుం డాలిగా? కొనాలి కొనాలనుకుంటూండగానే వర్షాల కాలం కాస్తా దాటిపోతుంది.

"లాభంలేదు, అప్పు చేసన్నా సరే రేపో మరెప్పుడో కొనేస్తాను. అసలు శకుంతల రోజూ అంటూనే వుంటుంది 'మీకో గొడుగు కావాలి సుమండీ' అని."

శకుంతల జ్ఞాపకానికి రాగానే మల్లె పువ్వులు మదిలో మెదిలాయి. వాటితో పాటు యీ నెల చేసిన అప్పులూ తొంగి చూశాయి.

జేబులో అర్ధరూపాయకాసు, వెచ్చగా కుసుకుతున్నది. ఈ వర్షం కనక లేకపోతే హాయిగా పది పైసలకి మల్లెదండ కొనుం దును కదా! విచారించాడు విశ్వం.

ఏదున్నా లేకపోయినా, ప్రతిరోజూ సాయంత్రం శకుంతలకి పువ్వుల పొట్లం మాత్రం తీసుకెళ్తాడు. బస్సుకి, విశ్వానికీ యెప్పుడో కాని పడదు. ఎందుకూ. రానూ పోనూ బస్సువాడికి పొయ్యడం? ఆ డబ్బెట్టి, యే పువ్వులో కొంటే హాయి కదూ.

అధవా గొడుగు కొందామన్నా నాలుగో ఐదో రూపాయలకి వచ్చి చావదు కదా. కొత్తదైతే యెంత .లేదన్నా పదిహేనుకి తగ్గదాయె!

విశ్వం దృష్టి పక్కనున్న ముస

లాయన చేతిమీదే పడిందిసారి. రెండు చేతుల్లో రెండు సంచీలు పాపం అతగాడిని కుంగదీస్తున్నాయి. చంకలో కొత్త గొడుగు. ఎవరికీ పొడుచుకోకుండా జాగ్రత్తగా నిల్చున్నాడాయన.

ఎంతకొన్నాడో గొడుగు! అడుగుదునా? అనిపించింది. మళ్లీ యెందుకులే, అడిగినంత మాత్రాన అది నాదికాదుగదా! అనుకున్నాడు.

ఇక్కడే వుంది మగాళ్ళకి ఆడాళ్ళకీ తేడా, యిదే ఆడదైతే, యెక్కడ

ఈలోగా బురబుర లాడుతూ వచ్చేసింది బస్సు. ఎప్పుడూ బస్సు మొహం చూడని వాళ్ళలా పొలోమంటూ కొంత మంది అటు పరుగెత్తారు.

'మహా రద్దీగా వుంది సుమా' గొసులు పట్టుకుని వేళ్ళాడుతున్న మనుషులని చూస్తూంటే వికారం లాంటిది కలిగింది. ఇంతమంది యెలా పుట్టారబ్బా! నిజమే, జనాభా పెరిగిపోతున్నది. బస్సులోనిక్కి, భారతం జనాభాకీ వున్న సంబంధం ఛస్తే బోధపడదు విశ్వానికి.

---

వచ్చేదే వర్షాకాలం!

గొడుగు లేందే కాలు కదపలేం!

గొడుగు కొనాలంటే ఎంత చికాకో కొంతమందికి. అయినా దేశంలో ఎంత మంది మతిమరుపు మహనీయులు లేరు? రద్దీ వున్న బస్సుల్లో అదే పనిగా తిరుగుతూంటే కనీసం ఒకట్రెండు గొడుగు చేతికందదా? కానీ కానీ .

---

కొన్నారు? యెప్పుడు కొన్నారు? యెంత క్కొన్నారు? యేదీ, ఓసారిలా యివ్వండి, చూస్తాను .. యిత్యాది ప్రశ్నలొచ్చుండేవి.

ముసలాయన చంకలో వున్న గొడుగుని చూస్తూంటే వైరాగ్యంరాదుకదా అని భయపడ్డాడు విశ్వం.

'పెధవ గొడుగు, యేంత బావుందో' గొణుక్కున్నాడు.

''ఏం, డబ్బు లేదూ?'' అంతరంగం వెక్కిరించింది నిజమే, డబ్బు వుండాలే కానీ వుంటే బాగుండకేం?

''వెళ్ళవయ్యా, వెళ్ళు లోపలికి'' గదమాయిస్తున్నాడొకడు గుంపును ముందుకి తోస్తూ.

'ఉండు .... యెక్కాలా . .. అరిస్తే యెలా?'' మెట్టుమీదే మంచుని వాదన ప్రారంభించాడా శాల్తీ.

సర్లేవయ్యా కదులూ, యివతల తడిసిపోతూంటే.''

చినుకులు టపటపా రాలిపోతున్నాయి. కండక్టరు హాయిగా వోమూల నించున్నాడు తనకేం పట్టనట్టు.

"అయ్యో. కాస్త ముందుకి జరగాలి" బస్సులోంచెవరో అరిచారు. అదెవరినుద్దేశించో?

విశ్వం యెక్కబోయేంతలో ముసలతను అడ్డుపడ్డాడు. అతని వెనకాల యింకా యెంత గుంపు!

"ఎక్కవయ్యా" చికాగ్గా అరుస్తున్నారు బయటి వాళ్ళు. ఆయన్ని వంకలోని గొడుగు యెక్కనివ్వటంలేదాయె.

రెండు చేతులా రెండు సంచీలు, చంకలో గొడుగుతో బస్సెక్కడమంటే మాటలా? అందులోనూ యిలాంటప్పుడు. మాటి మాటికీ అడ్డం తిరుగుతున్నది మాయదారి గొడుగు.

"ఇలా యివ్వండి మాస్టారూ, నేపట్టుకుంటా" సాయంగా చెయ్యి చాపాడు విశ్వం.

"వెయ్యేళ్ళు వర్ధిల్లు నాయనా! మెనక్కి చూడకుండానే అతను దీవించాడు. గొడుగు విశ్వం చేతిలోకి మారింది. ముసలాడినయిపోయానా, .గొణుగుతూ ఆయన లోపలికి యెక్కాడు.

వెనక రాపుడూ .. ముందు తోపుడూ. విశ్వం యెక్కి యెక్కగానే గంయ్ మంది కండక్టరు యీల. ఒక్క కుదుపుతో బస్సు వేగాన్నందుకుంది.

టికెట్ .. టికెట్ అలా అరుస్తూనే వున్నాడు కండక్టరు. పద్మవ్యూహంలోకి అభిమన్యుడు కూడా అతను గుంపులో దూరబడుతున్నంత చాక చక్యంగా వెళ్ళుండడు.

విశ్వం కళ్ళు ముసలాయనకోసం వెతికాయి. అంత మందిలో ఆయన కనిపించలేదు.

మెట్లు దగ్గరగా నిల్చున్న విశ్వం బయటికి చూశాడు. రోడ్డు దీపాల కాంతిలో జలజలా జారుతున్న వర్షం హెచ్చినట్టు అనిపించింది.

తమ దిగిపోవల్సిన స్టాపింగు రానే వచ్చేస్తున్నది. ముసలతనికోసం మరోసారి వెతికాయి విశ్వంకళ్ళు. ఆయన కనిపించలేదు.

"ఇప్పుడు నా దగ్గిర గొడుగుంది కదా, దిగిపోతేనేం?" అనుకున్నాడు విశ్వం. చిలిపిగా అనిపించిందీ వూహ అతగాడికి.

ఆయన పాపం గొడుగుకోసం వెతుక్కోడూ?

ఎందుకు వెతుక్కోడూ? విశేషంగా వెతుకుతాడు కానీ అప్పటికి తనక్కడుండేగా, పోనీలే, చూడ్డానికి కాస్తంత వున్నవాడిలాగే వున్నాడు. ఇది పోతే మరోటి కొనుక్కుంటాడాయన.

బస్సు ఆగింది.

ముసలాయన యే మూలనుంచెన్నా చూస్తున్నాడేమో! వంక యిస్తూనే దిగేశాడు విశ్వం. టప టప రాలిపోతున్నాయి చినుకులు. కంగారుగా వుంది విశ్వానికి. వెధవ తద్దినం. యెప్పుడూ లేంది యీ వాళెందుకిలా చేసాను చెప్మా! తప్పుగాదూ? పోనీ గొడుగుని బస్సులో పడేద్దునా! కంగారు

పడి పోతున్నాడు.

గంయ్‌మంటూ కదిలిపోయింది బస్సు.

తమాయించుకుని ఓసారి చుట్టూచూసి, గొడుగు తెరిచాడు. సరికొత్త గొడుగు, చాలా బావుంది. తుంపరకూడా మీద పడ టంలేదు.

చకచకా నడిచి పోతున్నాడు విశ్వం. దర్జాగా! హాయిగా వర్షం నీళ్లు గొడుగు మీదపడి వింతగా శబ్దం చేస్తూంటే ఆనం దంగా వుందతనికి.

చిలిపితనం ఆలోచనలని వలవేసి ఆపే సింది.

హఠాత్తుగా గొడుగెక్కడిదని శకుంత లడిగితే?

"అప్పుడేదో వొహటి చెప్పొచ్చులే" నిశ్చయించేసాడు విశ్వం.

'ఎవరికేది రాసుంటే అది జరుగు తుంది. పాపం, ముసలాయనకివాళ గొడుగు దక్కకూడదని రాసుంది కాబోలు' విశ్వా నికి యింతకాలానికి వేదాంతం చాలా వచ్చింది.

* * *

"ఇది నాది .

ఊహూ, నాదీ.

ఒదులు, నాన్నతో చెప్తా.... నానిగాడు బాబిగాడి చేతిలోంచి గొడుగు తీసుకుంటు న్నాడు.

"నాన్నా" బాబిగాడు రాగం ఆలపిం చేసాడు.

"నీవు చీరి, చీపురు కడతాను, వెధవ ల్లారా, అరువులూ మీరూను! పదండి భోజ నానికి" శకుంతల చర్రుమంటూ విరుచుకు పడింది చెప్పకేం కానీ, విశ్వంకూడా కొంచెం ఝడుసుకున్నాడు.

కిక్కురుమనకుండా కుర్ర వాగమ్మ లిద్దరూ వంటింట్లోకి నడిచారు. శకుంతల గోడమన్న కొక్కానికి తగిలించింది గొడు గుని.

"నీకా గొడుగెక్కడిది నాన్నా?"

ముద్ద నోట్లో పెట్టుకోబోతున్న వాడల్లా వులిక్కిపడ్డాడు విశ్వం 'కుర్ర కుంక యెక్కడిదని అడుగుతాడేం?' బాబి గాడివైపు మింగేసేలా చూశాడు.

"మీ నాన్న యెప్పుడూ యింతేగా, పూరించి పూరించి మరీ తెస్తారన్నీ" వప్పడి మరి కాస్త వేసింది శకుంతల.

ఆ మాటల్లో యెంత అభిమానం! యెంత అనురాగం!

"నాన్నా, మరేం, యివాళ బాబిగాడిని టీచర్ కొట్టిందితెల్సా?" నానిగాడు ఫిర్యాదు.

"ఊహ్హూ, లేదు" కుర్రవెధవ అభి మాన పడ్డాడు.

"కాదూ, హోంవర్కు చెయ్యమంటే చెయ్యకుండా.... చేశానని అబద్ధమాడాడు. అందుకని" నానిగాడు చెప్పుకుపోతున్నాడు.

"ఈ వయసునుంచీ అబద్ధాలుకూడానా? యివాళ అబద్ధమాడితే రేపు దొంగతనం కూడా చేస్తాడు ... చేసయితే ...నీవు చీరి చీపురు ..." శకుతలకి పిల్లల్ని అతిగారాబం చెయ్యడం యిష్టంలేదు. పొద్దయితోతా


# క్లీర్‌టోన్ కెటిల్ కొనండి- కాలమును. డబ్బును మిగుల్చుకోండి.

పాట్‌ప్యాన్ కెటిల్ లోపలం తెండిపూత బయట క్రోమియమ్ పూతగలది
సామర్థ్యం 1½ లీటర్లు (10 నుంచి 12 కప్పులు) 230 వోల్టులు ఎ.సి/డి.సి 750 వాట్లు

**Kleertone**

క్లీర్‌టోన్ సాటిలేని విద్యుత్ ఉపకరణాలు

ది నేషనల్ రేడియో ఎండ్ ఎలెక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్,
(నేషనల్ రేడియో ఎండ్ అప్లయన్సెస్ డివిజన్)
శాఖలు కలకత్తా. ఢిల్లీ. మద్రాసు



ULKA-KL-2 Tel

రేమో అన్న భయం.

విశ్వం దిగాలుగా శకుంతల వైపు చూసాడు.

శకుంతల కొడుక్కు బుద్ధి చెబుతున్నది. "చూడు, నాన్నగారిని చూసి నేర్చుకో, యెప్పుడన్నా అబద్ధం చెబుతారా "

చురుక్కుమంది విశ్వం మనసు. శకుంతలకి నా మీద యెంత నమ్మకమో!

శకుంతలకు ద్రోహం చేస్తున్నట్లనిపించింది. 'నిజం తెలిస్తే తనెంత బాధ పడుతుంది? బాధ మాట అటుంచి, నా మీదెలాంటి భావన యేర్పడుతుందో? ధ నేరక పోయి చేసాను వెధవ పని.

అన్నం నయించలేదు. చెయ్యి కడుక్కుని లేచిపోయాడు.

ఈ బుద్ధి యింతకు ముందున్నా బాగుండిపోయేది.

"నువ్వు తప్పుచేసావు నువ్వు దొంగవి" విశ్వం అంతరాత్మ గోల పెట్టింది.

బాధగా తల పట్టుకుని మంచంమీద వాలిపోయాడు విశ్వం. కళ్లెదురుగా గోడకి వేలాడుతున్న గొడుగు విశ్వాన్ని వెక్కిరిస్తున్నట్టనిపించింది.

'హాయిగా వుండవల్సిన వాడిని! యెందుకిలా అయిపోయాను?" బాధపడ్డాడు విశ్వం.

అతనికాగొడుగుని చూస్తూంటే మునుపెన్నడూ లేని బాధ, జలదరింపు.... యెందుకో?

విశ్వం దొంగ కాదు కాబట్టి .. మనసులో మానవత్వం వుండ బట్టీను.

'శకుంతలా" అరిచాడు విశ్వం.

పక్కనే కూర్చుని తమలపాకులు చుడుతున్న శకుంతల ఉలిక్కిపడింది.

"ఆ గొడుగుని అక్కడినించి తీసెయ్, మరెక్కడన్నా పెట్టేసెయ్" మనసులో బాధను బయటికి చెప్పలేక పోతున్నాడు. భయంగా కళ్ళు మూసుకున్నాడు.

ఎందుకని అడగకుండా చెప్పినట్టు చేసింది శకుంతల. పక్కనే పడుకున్న భర్త వైపు ప్రేమగా చూసింది.

గాలికి కిటికీ రెక్కలు కొట్టుకుంటూనే వున్నాయి పక్కింటి రేడియో సన్నగా గొణిగింది. 'బంగళా ఖాతంలో వాయుగుండం..

విశ్వం కిటికీ మూసేశాడు.

నానిగాడు బాబిగాడూ హాయిగా నిద్రపోతున్నారు. శకుంతల తన మట్టూ చెయ్యి వేసుకు పడుకున్నా, విశ్వానికి ఆరాత్రంతా ఆదోలా వుంది.

శకుంతలని మరింత దగ్గరకు తీసుకు పడుకున్నాడు. నిద్రలో శకుంతల పెదవులు చిన్నగా నవ్వుకున్నాయి. విశ్వం కలత నిద్రకి కూడా అతీతుడయాడా రాత్రి.

నానిగాడు కిటికీలోంచి కాయితం పడవలు విసురుతున్నాడు. బాబిగాడికి పడవ

చెయ్యటం రాలేదు

తంటాలు పడుతున్నాడు. వర్షం చిరచిరగా కురుస్తూనే వుంది. వానా కాలం అంటే కుర్రాళ్ళకి సరదా.బడికెళ్ళక్కర్లేదు!

విశ్వానికి వర్షాన్ని చూస్తూంటే నోళ్ళు మండిపోతూంది.

ఒక్క పిసరు తెరిపిస్తే చక్కా పోదును కదు, లేపోతే యీ గొడుగొకటి దీన్ని తీసికెళ్లాల్సి వస్తుంది.

ఇప్పుడు గొడుగంటే నిండా భయం పట్టుకుంది విశ్వానికి. చేసేది లేయట్టేరాదు.

ఆఫీసు అట్టే దూరం లేకపోయినా వర్షంలో నడిచేకన్నా బస్సులో వెళ్ళిపోవడమే వుత్తమంగా తోచింది. ఆ రాస్త దూరం నడిచేలోగా అందరూ తనవైపే, చేతిలోని గొడుగువైపే చూస్తున్నట్లనిపించింది. ఎవరిపై కన్నెత్తి చూడ్డానికి ధైర్యం చాలేదు

• • •

"ఏరోయ్, కొత్త గొడుగు.... రమాపతి అరిచాడు—ఎప్పుడు కొన్నావేమిటి?'

"ఆఫీసులో అడుగు పెట్టగానే వాడి కంట పడ్డానేవిటా' విశ్వం మనసులోనే తిట్టుకున్నాడు. గొడుగు మూసి బల్ల పక్కనే వుంచాడు.

కుర్చీలో కూర్చుని కాలర్ సర్దుకున్నాడు.

"ఎప్పుడు కొన్నావేంటి?'' రమాపతి వుంకలా పట్టుకున్నాడు.

"యిప్పుడే .... అబ్బే .... నిన్నే.... నాన్నేసాడు విశ్వం.

"సుబ్బారావూ విశ్వం గొడుగు కొన్నాడు, చూశావా?''

"గొడుగు నెప్పుడూ చూడనట్టువుతా రేంటో'' విసుక్కున్నాడు విశ్వం.

"చాలా బావుందిరోయ్ ...యెక్కడ కొట్టేశావేంటి?''గతుక్కుమన్నాడువిశ్వం.

వీడుకానీ నిన్నటి సంఘటన చూశ్ళేదు కదా? తెలీసట్టు హాస్యం చేస్తున్నాడో యేం ఖర్మవో?

సుబ్బారావ్ గొడుగునిపక్కకి పెట్టేశాడు. 'నిన్నో పదిరూపాయలు అప్పు అడిగితే లేదంటివి ...యిదా కారణం ...చాలా బావుందిలే, జాగ్రత్తగా వాడుకో.''

'పదిహేను రూపాయలుండదూ యీ గొడుగు?'' ఏం చెబుతాడు సమాధానం?

సుబ్బారావే మళ్ళి బుర్రూపాడు. "వుంటుందిలే, యేం?'' మేనేజరు పిలుస్తున్నాడనగానే వెళ్ళిపోయాడు సుబ్బారావ్.

ఇటూ అటూ చూడ్డానికి భయం వేసి ఫైల్లో తల దూర్చేశాడు విశ్వం. "నిన్నటి బస్సులో సుబ్బారావుకాపీ వున్నాడేమిటి చెప్మా!''

అర్థంలేని అనుమానం ఏడిపిస్తూనే వుంది.

నాలుగ్గంటలకే బయట పడ్డాడు విశ్వం. వొంట్లో బాగాలేదంటూ.

నల్లటి మబ్బు దట్టంగా కమ్మటంవల్ల, రోజుకన్నా వెల్తురు తక్కువగానే వుంది. మేఘాలు ఒక్కచోట వుండకుండా యిటూ అటూ కదుల్తూనే వున్నాయి. సన్నగా జల్లు

పడుతున్నాది. బస్టాండు చేరాడు విశ్వం. దూరంగా వస్తూకనిపించింది బస్సు రాగానే దొరకడం అదృష్టమే

బస్సెక్కతూ వుంటే గుండె గుబేలు మంది విశ్వానికి.

అతని వెనకాల మెట్టు దగ్గర నిన్నటి మునలాయన! వాన తుంపర పడుతూం దని మదుటికి చెయ్యి అడ్డం పెట్టుకున్నాడు. ఒక్క వురుకులో దిగిపోవాలని పించింది విశ్వానికి. కానీ,దూకలేకపోయాడు. తలుపు పక్కనే వున్న కిటికీ దగ్గరి సీటులో కూర్చున్నాడు. గొడుగుని పక్కనున్న కడ్డీకి తగిలించాడు.

"కాస్త పక్కకి జరుగు బాబూ' మున లాయన మరెక్కడా చోటు లేనట్టు విశ్వం పక్కకే చేరాడు.

బస్సు కదిలింది.

విశ్వం కిటికీలోంచి బయటికి చూస్తు న్నాడు.

పక్కకి చూడాలంటే భయంగా వుంది.

అయన నన్ను పోల్చి వుంటాడు .. వలుగురిముందూ ...యిప్పుడెలాగా? 'అది నా గొడుగేనా?' అనడిగితే యేం చెప్పను, భయం భయంగా పక్కకి చూశాడు.

మునలాయన కడ్డీకి వేళ్ళాడుతున్న గొడుగునే చూస్తున్నాడు, మధ్య మధ్య ఏదో గొణుగుతూ.

ముచ్చెమటలు పోసాయి విశ్వానికి.

అతను అడగనే అడిగాడు "ఓసారిలా యిస్తావూ ' అని.

ఎందుకని అడగలేకపోయాడు విశ్వం. మునలాయన గొడుగుని తనివితీరా చూసే శాడు.

"యిందు ...తీసుకో,జాగ్రత్త" అంటూ యిచ్చేశాడు. దాన్ని మళ్ళీ కడ్డీకి తగిలిం చేసాడు విశ్వం.

"ఖరీదైన వస్తువు ...దాన్నలా తగలిం చెయ్యకు మర్చిపోతావు....చేత్తో పట్టుకో" మునలాయన హెచ్చరించాడు చొరవగా

విశ్వం అతని కళ్ళలోకి చూశాడు.

మునలాయన విశ్వాన్ని గుర్తు పట్ట లేదు. చిరునవ్వు నవ్వాడు.

"నిన్నే కొన్నాను కొత్త గొడుగు .. యిలాగే బస్సెక్కుతూంటే మాష్టారూ.... పట్టుకుంటా నన్నాడో కుర్రాడు....యేదీ ...నేనలా గుంపు మధ్యలో వుండగా దిగిపోయినట్టున్నాడు ... హ హ మునలా యననవ్వుతున్నాడు. 'చూడ్డానికి మంచివాళ్ళ లాగే వుంటారు యెవర్నీ నమ్మకూడదందే!"

ఆయన ప్రశ్నకి విశ్వం జవాబియ్య లేదు. యివ్వలేదు కూడా!

కిటికీ వూచకి తగిలించున్న గొడుగు వైపు చూశాడు విశ్వం.

"అది యీయనదే నన్ను గుర్తుపట్ట లేదు కాబట్టి సరిపోయింది. లేపోతేనా...."

"ఈ గొడుగు యీయనకే చేరాలి.... యెలా? తనకా నిజం చెప్పే ధైర్యం లేదాయె!

మెరుపులా తట్టింది ఆలోచన.

విశ్వం దిగాల్సిన చోటు యింకా చాలా

దూరంలో వుంది. బయట జల్లు పడుతున్నది. బస్సు యేదో స్టాపింగ్‌లో ఆగుతున్నది.

"గొడుగుని వుంచేసి దిగిపోతాను. అది చేరవలసిన వాళ్ళకే చేరుతుంది' యింతకన్నా ప్రస్తుతం చెయ్యగలిగింది లేదని పించింది విశ్వానికి.

ఎవరో యిద్దరు యెక్కారు. బస్సు కదిలే సమయంలో గబుక్కున దిగిపోయాడు విశ్వం. బస్సు కదిలింది వాన తుంపరలు జోరుగా పడుతున్నాయి. కొద్ది సేపట్లో బాగా వర్షం రావచ్చు

విశ్వం హాయిగా ఫీలయ్యాడు. ఆ గొడుగు చేరవలసిన వాళ్ళనే చేరింది. ఆనందంగా వూపిరి పీల్చుకున్నాడు. తడిసి పోతున్నా అతనికిప్పుడేం అనిపించటం లేదు. కానీ....ఆ ఆనందం యెక్కువసేపు పట్టలేదు. కదిలిపోతున్న బస్సులోంచి 'మాష్టారూ, గొడుగు! అనే కేక, టప్ మన్న చప్పుడూ వినిపించాయి. కదిలిపోతున్న బస్సులోంచి రయ్‌మని దూసుకు వచ్చింది కొత్త గొడుగు, విశ్వం కాళ్ళ ముందు పడింది. విశ్వం కళ్ళు చిట్లించి చూశాడు. సాగిపోతున్న బస్సు కిటికీ లోంచి, లీలగా కనిపించింది ముసలాయన ముఖం. వాన యెక్కువయింది. నేలమీద పడుంది కొత్త గొడుగు కళ్లార్పకుండా దాన్నే చూసాడు విశ్వం.

ముందుకి వంగాడు "ఊ ..యేం చేస్తాం, పద, నీతో పాటే నేనూ వస్తా!"

అతను అయిష్టంగా దాన్నందుకున్నాడు.


డా: పి. కుమారస్వామి దేవర

ట్రావెలర్సు బంగళా రోడ్డు తెనాలి, (ఎ. పి.)

దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము



హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట, సంభోగకాలమందు ఆగస్మాత్తుగా కృశించుట శుక్ల నష్టము, నపుంసకత్వము. (ఒక డోస్‌తో ఎన్నడు కనివిని ఎరుగనంత వీర్య స్తంభనకల్గి హాయినిచ్చును. ఆనందం తృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినవి. స్వప్నస్థలు) ఉబ్బసము. (దమ్ము) బోదకాళ్ళు, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు. కడుపులోనెప్పి. చెవుడు. పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును.

# కలల శిఖరాలు

(గత సంచిక తరువాయి)

"సరే! నేను వెళ్తున్నాను. నువ్వెళ్తున్న ఆ మార్గం ఎంతవరకూ సుగమంగా వుంటుందో నీ కొక్కర్తికే తెలిసివస్తుంది. నేను బయలుదేరే ముందు ఏమనుకున్నానో తెలుసా? ఈ రోజంతా నీతో పిల్లలతో సరదాగా గడిపి సాయంత్రం మీ అందరినీ ఎటయినా తీసుకువెళ్లాలని ఆశతో వచ్చాను. నువ్వు నన్ను బాగా సత్కరించావు. ఈ రోజు నా జన్మలో మర్చిపోలేను."

గోపాలం అప్పటికీ మాట్లాడలేదు.

నేను గుమ్మం వరకు పోయి వెనక్కు తిరిగాను.

"నువ్వింత పిరికివాడవని నేను కలలో కూడా అనుకోలేదు గోపాలం! కాంతకి భయపడి నా స్నేహాన్ని వదులుకుంటున్నావంటే నేను నమ్మలేకపోతున్నాను."

"అది పిరికితనం కాదు! నా స్వార్థం. నువ్వు అర్థం చేసుకుంటే నేను సంతోషిస్తాను."

"సరే. నేను నిన్ను అర్థం చేసుకోకపోయినా అపార్థం మాత్రం చేసుకోను. ఎందుకంటే నీవు నిజమైన స్నేహితుడివి! వస్తాను." బైటికి వచ్చేశాను.

నా మనసంతా ఒక్కసారి అయోమయంగా అయిపోయింది.

"నాది పిరికితనం కాదు, స్వార్థం! నువ్వు అర్థం చేసుకుంటే సంతోషిస్తాను" గోపాలం మాటలు నా వెన్నంట వచ్చినట్టు వినిపించసాగాయి. మెల్లగా వరండా మెట్లు దిగుతూంటే సీత కంఠం ఎడుపు స్వరంతో నిష్ఠూరంగా అనటం వినిపించింది.

"మీకు మరీ చెప్పేవాళ్లు లేకుండా పోతున్నారు. ఆయన ఈ రోజు మన యింట్లో భోజనానికి వస్తారని తెలిసి కూడా అలా మాట్లాడారు."

"నువ్వు నోరు మూసుకుని అవతలికి పో!" కసిరాడు గోపాలం.

నేను గబగబా మెట్లుదిగి వచ్చేశాను.

నిజంగా నా కళ్ళు నీళ్ళు కమ్మసాగినాయి. కాంత దగ్గర వాగ్వాదం కావాలని

కోరుకోవటంలో గోపాలం స్వార్థం వుందా? ఏమిటా స్వార్థం? నాకు రాకూడని అనుమానం విషసర్పంలా తలెత్తింది, మైగాడ్! గోపాలం! నేను నమ్మలేక పోయాను. కాదు. అతని ప్రవర్తన నాకు తెలిసినంతవరకూ మచ్చలేనిది! ఇక ముందు వస్తుందని కూడా అనుకోను. నే నింతవరకూ గోపాలం ధృఢమైన మనసు గలవాడనుకుంటున్నాను. అసలు మా మైత్రికి పునాదిరాయి యిదే కూడా!

* * *

తిరిగి తిరిగి అప్పుడే బైటనుండి వచ్చిన నేను బట్టలు కూడా మార్చుకోవ టానికి ఓపికలేనివాడిలా పైకి వచ్చి నా రూంలో మంచం మీద అడ్డంగా పడు కున్నాను.

క్రింద సర్వెంట్ క్వార్టర్స్ వుండటంతో సూర్యం తల్లీ, చెల్లెళ్ళతో వచ్చి అందులో వుంటున్నాడు. దాని మూలంగా నా కెప్పుడు ఏది కావాలన్నా యిబ్బంది లేకుండా వుంది. ఆఫీసు మూయటం, తెరవటం అన్నీ అతనే చూసుకుంటాడు.

బద్ధకంగా పడుకున్న నా దగ్గరకు సూర్యం వచ్చి, "సార్! మీ కోసం ఎవరో అమ్మాయి వచ్చింది" అన్నాడు.

"అమ్మాయా? ఎవరు?" అన్నాను. వచ్చింది సత్య అయితే సూర్యం డాక్ట రమ్మగారు అనేవాడు.

"ఆ రోజు పార్టీకి కూడా వచ్చింది" గుర్తుచేశాడు సూర్యం.

పార్టీకి చాలామంది ఆడవాళ్లు వచ్చారు. పేరు చెప్పందే ఎలా తెలుస్తుంది?

"పేరు అడగలేదా?" అన్నాను.

"అడిగాను. చెప్పలేదు. అసలు సరా సరి యిక్కడికే వస్తానంటే నేను ఆపి వచ్చాను."

ఎవరై వుంటారబ్బా అనుకుంటూ క్రిందకు వచ్చాను.

ఆఫీస్‌రూం ముందు కుసుమ తల వంచుకుని నిలబడి వుంది

'కుసుమా! నువ్వా? ఏమిటి?' ఆదు ర్దాగా అడుగుతూ, దగ్గరగా వెళ్లాను. కుసుమ తలెత్తింది. కళ్ళనిండా నీళ్ళు వున్నాయి.

"అంకుల్! మా నాన్న" అంది.

"మీ నాన్నకి ఏమైంది?" కంగారుగా అడిగాను. నా కళ్ళముందు ముసలాయన శవం కదిలింది.

"రాత్రి పక్షవాతం వచ్చింది" కుసుమ బావురుమంది.

"పక్షవాతమా' అయితే ఫర్వాలేదు. అది ప్రాణాపాయమేమీ కాదు. డాక్టర్‌కి చూపించావా?"

"లేదు. పిన్ని కూడా వూళ్ళో లేదు. పుట్టింటికి వెళ్ళింది. అంతా చిన్నపిల్లలు, నాకు చాలా భయం వేసింది. ఉదయం ఒకసారి వచ్చాను. మీరు లేరని చెప్పారు."

"నేను లేనిమాట నిజమే!"

"మీరు ఒక్కసారి మా ఇంటికి రండి అంకుల్. మీకు పుణ్యం వుంటుంది"

"పద పద. ముందు ఇప్పుడే వస్తాను" నేను గబగబా పైకొచ్చి నా పర్సు జేబులో పెట్టుకుని క్రిందకి వచ్చాను.

ముసలాయన చాలా దయనీయమైన స్థితిలో వున్నాడు.

నోట మాట రాలేదు. ఒక కన్ను వంకర తిరిగింది, పిచ్చిచూపులు పడ్డాయి నోటి వెంబడి నురగ వస్తూంది.

"నన్ను గుర్తు పట్టారా?" అని అడిగాను.

చాలా ప్రయత్నం మీద గుర్తుపట్టి సౌంజ్ఞలతో సమాధానం వచ్చింది.

నేను ఆగి 'ఏం?' అన్నట్టు వెనక్కు తిరిగాను.

కుసుమ నా దగ్గరకు వచ్చి చటుక్కున వంగి నా పాదాలు తాకి కళ్ళకి అద్దుకుంది.

"కుసుమా!" నేను చప్పున ఒక్క అడుగు వెనక్కు వేసేనరికే యిది జరిగి పోయింది.

"ఇదేం పని" అన్నాను చిరు కోపంగా.

"మీరు నాకు బ్రతుకుమీద యిచ్ఛ కల్పించారు! బ్రతకటానికి ఆసరా చూపించారు. ఈ ప్రపంచంలో మా కెవరూ

# యద్దనపూడి సులోచనారాణి

ఆ వీధి చివర వున్న డాక్టర్‌గారు పరిచితుడే. ఆతన్ని తీసుకువచ్చి చూపించాము. ఆయన ఏవో మందులు వ్రాసి యిచ్చాడు. అవన్నీ కొని తెప్పించి వాడమని చెప్పి కుసుమ చేతికి డబ్బు తీసి యిచ్చాను. వాళ్ళ పిన్నిని వెంటనే బయలుదేరి రమ్మనమని ఉత్తరం వ్రాయమన్నాను,

నేను బయలుదేరేముందు కుసుమతో ధైర్యంగా వుండమని ఏం ఫర్వాలేదని చెప్పాను. డబ్బు అవసరం అయితే సంకోచం లేకుండా నాకు కబురు చేయమని చెప్పాను.

నేను వచ్చేస్తుంటే కుసుమ 'అంకుల్' అని పిలిచింది.

లేరేమోనని భయపడుతున్న నాకు నేను ఉన్నాను అన్నట్టు అండగా నిలిచారు, ఆదుకుంటున్నారు."

దైవం చేసే పనులన్నీ మీరు చేశారు. మీరు నాకు దైవంతో సమానం. అందుకే నమస్కరించాను. నన్ను తప్పు పట్టకండి అంకుల్!" గబ గబా వూపిరి పీల్చుకోకుండా అనేసింది.

నేను నిశ్చేష్టుడైనట్టు నిలబడ్డాను.

కుసుమ అనే ఆ మాటతీరు చూస్తే అవి మనసులోనుంచి అప్రయత్నంగా వచ్చినట్టుగాక, ముందుగా చాలాసార్లు పఠనం చేసుకుని సమయం చూసి చెప్పినట్టుగా వుంది.

వెంటనే ఏం చెప్పాలో తెలియక పోయినా, చివరికి ఇలా అన్నాను,

"కుసుమా! సాటి మనిషిగా నేను చేయాల్సినది చేశాను. ఈ మాత్రం ఎవరైనా చేస్తారు."

కుసుమ తల అడ్డంగా తిప్పింది.

"ఊహూ! ఎవరైనా కాదు. ఎవ్వరూ చేయరు. అలా అయితే మా ఈ చుట్టు పక్కల వున్న వాళ్ళంతా సాటిమనుష్యులు కారా! మీ కంటె ఎక్కువకాలం నుంచి పరిచయం వున్నవాళ్ళే! మరి వాళ్లు ఏ సాయం చేయలేదేం?"

"బాగుంది. అందరూ ఒకే రకంగా వుండరుగా. కొంతమంది మనకెందుకు లెద్దు అని బద్ధకిస్తారు. మరి కొంతమంది చేయాలని కోరిక వున్నా వీలుకాక చేయలేరు. మామూలుగా మానవత్వం వున్న ఏ మనిషయినా తప్పక చేస్తాడు."

'మానవత్వం వున్న మనుష్యులు చాలా అరుదు అందుకే అలాటి అరుదైన వ్యక్తి మీరు అందుకే మీరంటే నాకింత గౌరవం!"

నేను రెప్పవాల్చకుండా కుసుమని చూడసాగాను.

ఆడపిల్లలు, చిత్రంగా-ఎంత త్వరగా ఎదిగిపోతారు!

కుసుమ పైకి కన్పిస్తున్నంత చిన్న పిల్లలా మాట్లాడటం లేదు. ఒకప్పుడు ఆ ముఖంలో కనిపించే పసితనానికి వశమైన నా మనసు కుసుమ పట్ల మా బావాయి కూతురు లక్ష్మి పట్ల చూపే చనువు చూపించటానికి సిద్ధమైంది. ఎప్పుడునేను శారీరకంగా ఎదిగిన ఆడపిల్లలకంటే, మానసికంగా ఎదిగిన ఆడపిల్లలముందు జాగ్రత్తగా వుండాలి. మనం అనే ఒక చిన్నమాటకి, చేసే ఒక చిన్న పనికివాళ్ళు వేయి అర్థాలు ఆశిస్తారు.

"యింకెప్పుడూ యిట్లా చేయకు. చేశావంటే నాకు కోపం వస్తుంది" అన్నాను.

"మీకు కోపం తెప్పించే పనులు నేనెప్పుడు చేయను" తగ్గు స్వరంలో అన్న ఆ మాటలు మామూలుగ అంటున్నట్టు నేను.నామనస్సు ఎరిగిచేస్తున్న వాగ్దానంలా వున్నాయి. నాకు యిదికూడా నచ్చలేదు. కుసుమ దగ్గరనుంచి నేనిలాటి వాగ్దానాలు ఆశించటంలేదు.

నేను ఇంటికి వచ్చేసరికి సూర్యం ఎదురు వచ్చి డాక్టరమ్మగారు మీకోసం వచ్చి వెళ్ళారని చెప్పాడు.

సత్యవస్తున్నానని ముందు ఫోన్ చేయలేదు. ఎందుకు వచ్చిందో నాకర్థం కాలేదు. సుభద్రమ్మగారికి ఫోన్ చేస్తే ఆవిడ "అసలు సత్య అక్కడకి రాలేదని, తనకు తెలియదని' అన్నారు.

సత్య వచ్చినప్పుడు యిక్కడ లేనందుకు నాకు నిరాశలాటిది కలిగింది.

నాకెందుకో గాని, నా విషయంలో సత్యకి ఏ మాత్రం, ఎప్పుడూ, ఆశాభంగం కలుగకూడదనిపిస్తుంది.

(సశేషం)



# ఆకలి

ఆచంట శారదాదేవి

ఎండ మాడుతోంది తారురోడ్డు మీద కాళ్ళు అంటుకు పోతున్నాయి రెండు రోజులుగా తిండిలేక రామారావుకు ప్రాణం తడబడుతోంది అడుగు ముందుకు వెయ్య లేకపోతున్నాడు అయినా ఆ ఎండలో ఆగనూలేక భారంగా ముందుకు సాగుతున్నాడు ఆకలి దహించి వేస్తుంది ఆ ఆకలికి ముందూ వెనక, మంచీ చెడూ ఏమీ తెలియటం లేదు ఆకూ అలము చెట్టూ, చేమా ఏదయినా సరే కబళించి వేద్దామన్నంత తపనగా వుంది. మెదడులో ఒక్కటే ఆలోచన మెదులుతోంది ఎవ

రయినా పిలిచి విస్తరివేసి వడ్డెడన్నం పెడతారా? దిక్కులు చూస్తూ ముందుకు సాగాడు. ఇంక నడవడానికి కళ్ళు తిరుగుతున్నాయి. ఇంక కాస్త సాగితే నీరసించి పడిపోవచ్చు. ఎక్కడయినా కాస్సేపు కూర్చుంటే? ఎదురుగా ఉన్న ఇంటి అరుగు ఆకర్షించింది. అరుగు ఎత్తుగా విశాలంగా ఉంది. లోపల ఉన్న బాదం చెట్టు నీడ ఓ మూల కొద్దిగా పడుతోంది విశ్రాంతిగా వెళ్ళి అక్కడ కూర్చున్నాడు. చొక్కాతో ముఖం తుడుచుకున్నాడు. కాస్త ప్రాణం కోలుకుంటూ న్నట్లని పించింది.

లోపల సందడిగా ఉంది ఏదో పండగ జరుగుతూన్నట్లుంది. గొడవగా గోలగా ఉంది. అందరూ ఏదో సందడిగా మాట్లాడు కుంటున్నారు. పిల్లలు అరుస్తూ ఆడుకుంటున్నారు. ఏదో విందు జరుగబోతూన్నట్లుంది. ఈ పూట ఇక్కడ భోజనం దొరుకుతుందా? ఎవరయినా తనని పిలిచి అన్నం పెడితే? ఆశతో లోపలికి తొంగి చూశాడు.


"ఎవరది?" ఎవరో గట్టిగా అరచారు. ఒక వ్యక్తి బయటికి వచ్చాడు. అతన్ని చూసి ఆశ్చర్యంగా గొంతు తగ్గించి "మవ్వ్రా" అన్నాడు. రామారావు తెల్లబోయి కాస్తతేరుకుని నిదానంగా చూశాడు. ఒకప్పుడు తన సహాధ్యాయి మధుసూదన రావు. ఇప్పుడీ స్థితిలో అతనికంట బడటం తనకెంతో అవమానంగా వుంది. దుమ్ము నిండిన బట్టలు, నీరసించిన శరీరం, నోరు తెరచి అన్నం అడుగవలసిన దైన్యం! కొయ్యబారి నోట మాటలేక వూరుకున్నాడు. అతను మళ్లా అడిగాడు. "ఎందుకురా ఇలా వచ్చావ్?"

కాస్త తేరుకుని రామారావు సమాధానం చెప్పాడు నీరసంగా "ఎండగా వుంది, కాస్సేపు కూర్చుంటాను."

మధు "సరె" అన్నాడు. నిర్లిప్తంగా లోపలికి వెళ్ళిపోతున్నాడు. "ఒరేయ్!" అన్నాడు రామారావు సగం చచ్చి, మధు వెనక్కి తిరిగి చూశాడు. "ఏంరా?" అన్నాడు.

రామారావు బిక్కమొహంతో అన్నాడు "ఈపూట ఇక్కడ భోజనం పెట్టిస్తావా?" ఆశతో అతని కళ్ళు ఒక్క క్షణం తళతళా మెరిశాయి. మధు ముఖం తెల తెలాబోయింది. సందేహంగా అన్నాడు, "ఏమోరా, ఇది మా యిల్లు కాదు. వీళ్ళు మాకు తెలిసినవాళ్ళు. నేనూ ఇక్కడికి అతిధిగా భోజనానికి వచ్చాను. ఈ ఇల్లు గలాయనకు కొత్తగా పాప పుట్టింది. ఇవ్వాళ బారసాల జరుగుతోంది. ఇంకా విందు భోజనాలవలేదు."

రామారావు ముఖం నిరాశతోనిండింది. మధు మళ్ళా అన్నాడు. "అయినా కాసేపు కూర్చో. వీలు చూసి మళ్లా చెబుతాను" అంటూ లోపలికి వెళ్ళిపోయాడు. రామారావులో మళ్ళా కాస్త ఆశ మొలకెత్తింది. అన్నం పెడతారేమోనన్న ఆశ కలగ్గానే




ఆకలి రెండింతలై భరించలేనంతయింది. తట్టుకోలేని తపన పడుతూ గోడకు జార్లబడి కూర్చున్నాడు.

ఏవో ఆలోచనలు సాగుతున్నాయి. తను పట్టభద్రుడై మూడేళ్ళయింది. మూడేళ్లుగా వుద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఎక్కడా దొరికే అవకాశం కనబడలేదు. తిరిగి తిరిగి ఉన్నది కాస్త ఖర్చు కావడం, మనస్సు శిధిలం కావడం మిగులుతోంది. ఇంట్లో ముసలి తల్లి తనూ తప్ప ఇంకెవరూ లేరు. తండ్రి చిన్నప్పుడే పోయాడు. ఉన్న రెండు ఎకరాలు అమ్మి తల్లి తనకు చదువు చెప్పించింది. అందరితో తన బాధ్యత తీరినట్లు, ఇక భారమంతా రామారావుదే అన్నట్లు, కాళ్ల చాపుకు కూర్చుంది. అవును అంతకన్నా ఆమె ఏం చేస్తుంది? ఇంక పోషణ భారమంతా తనదే. తనూ శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడు. ఎక్కడయినా జవాను పనైనా దొరికితే చేద్దామని. కాని ఏం లాభం? అవి కూడా యిప్పించే వాళ్లు లేరు. తనకు బంధువర్గంలో ఎవరూ వుద్యోగస్థులు లేరు. ఆదుకునేవాళ్ళులేరు. ఈలోగా ఇంట్లో ఒక్కొక్క వస్తువూ అమ్మకు తినటమవుతోంది గిన్నెలు గరిటలు కూడా కంటికి కనిపించకుండా పోతున్నాయి. మొన్న రెండు రోజులు బియ్యం లేక అమ్మ చిలకడ దుంపలు వుడకబెట్టి పెట్టింది. అవి ఒకరోజు తిన్నాడు. కడుపు నొప్పి వచ్చింది. మళ్ళా పయించలేదు. అప్పుడెప్పుడో కంద మూలాలు మాత్రం




లింటాస్-INC 15-500 TL

తిని మరి మహర్షులంతా ఎలా సంతోషంగా తృప్తిగా బ్రతికారో? తనకు ఆ దుంపలు సరిపడలేదు. ఇంట్లో వుండి వూరికే అమ్మపడే బాధ చూడలేక, ఏమీ చెయ్యలేక రెండు రోజులుగా ఇల్లు వదిలి పెట్టి తిరుగుతున్నాడు. తిండిలేక నిద్రలేక ప్రాణం కడబట్టింది.

ఎవరో వచ్చి వీధి తలుపు వేశారు. లోపల వడ్డన జరుగుతోంది. భోజనాలు చేస్తున్నట్టున్నారు. వంటల వాసన వాకిట్లోకి వస్తోంది. రామారావుకు ఆకలి ఎక్కువై తపన ఎక్కువయింది. అలా అందరూ ఆనందంగా లోపల భోంచేస్తూ వుంటే తాను ఒక్కడూ అలా ఎవరైనా తన్ను కూడా భోజనానికి పిలుస్తారేమోనని ఆశపడుతూ ఎదురు చూస్తూ కూర్చోటం ఏదో అవమానంగా, చిన్నతనంగా ఉంది. అతన్ని ఎవరూ పిలవలేదు. కాస్సేపటికి భోజనాలు పూర్తయాయి. కాస్త సద్దు మణిగింది. అందరూ తాంబూలాలు వేసిస్తూ కాస్త మౌనంగా భుక్తాయాసం తీర్చుకుంటున్నారు కాబోలు! ఎవరో వచ్చి ఎంగిలాకులు బైట పడవేసి వెళ్లారు. వాకిలి అంతా మురికిగా వుంది. ఇంక ఆ అరుగు మీద కూర్చోటానిని అసహ్యంగా వుంది. ఎంతకూ తన స్నేహితుడు మళ్లా బయటకు రాలేదు. చాలాసేపు ఎదురు చూసి ఆగలేక తానే లేచి నీరసంగా లోపలకు ఒక్క అడుగు వేశాడు. అడుగు పెట్టగానే ఎవరో కర్కశంగా ఒక్క అరుపు అరచారు. "ఎవరు నువ్వు?" అని. అతనికేం మాట్లాడాలో తెలియలేదు. తడబడుతూ అన్నాడు, "మధు భోజనం పెట్టిస్తానన్నాడు" అని. ఆ వ్యక్తి ఎవరో మళ్లా అరచాడు. 'ఇప్పుడేమి భోజనం! ఇక్కడ అందరి భోజనాలు అయినాయి. ఇప్పుడేం లేదు వెళ్లు" అని. రామారావుకు గొంతులో వుండ చుట్టినట్లయింది. మాటరాలేదు. మధు లోపల ఎక్కడ వున్నాడో? అతని కోసం ఎదురు చూడాలని కూడ తోచలేదు. నిస్పృహతో బయటకువచ్చి తోవ పట్టాడు.

---

"ఎక్కువ కాలం బ్రతకదలచుకుంటే ఆహారము విషయంలో విధిగా నియమాల్ని పాటించవలెను."

—ఫ్రాంక్లిన్.

---

నీరసంగా అడుగులు వేస్తూ ముందుకు సాగాడు. పరాయి ఇంటి ముందు పట్టెడన్నం కోసం ప్రాధేయపడి నిస్పృహ, అవమానము పొందిన తన పేదరికానికి మనసు కుమిలింది. కళ్ళల్లో నీరు తిరిగింది.


కాస్త దూరంలో ఒక మర్రిచెట్టు వుంది. క్రింద నీడ విశాలంగా, చల్లగా వుంది అక్కడకు వెళ్ళి చతికిల బడ్డాడు. ఆ చెట్టు కింద, ఆ ఎండలో ఓ ముసలిది కూర్చుని ఉంది. జుట్టంతా నెరసిపోయి చింపిరి చింపిరిగా వుంది ఒక పన్నైనా వుందో లేదో ఒట్టి బోసినోరు. ఒళ్ళంతా

చర్మం వడిలిపోయి ముడతలు పడి ఉంది. ముందర ఒక గోనె సంచి మీద అరటి పళ్ళు రెండేసి రెండేసి కుప్పలుగా పేర్చింది. అవి అమ్ముతుంది కాబోలు? ఆ పళ్ళు చల్లగా వాడిపోయి వున్నాయి. అయినా అవి కొనుక్కోవాలన్నా తన దగ్గర దమ్మిడీ లేదు. అతన్ని చూసి అవ్వ అడిగింది, "ఒళ్ళు బాగా లేదా?" అని. అతనన్నాడు: "అది కాదు ఆకలి వేస్తూంది" అని. ఆమె రెండు పళ్ళు తీసి చెయ్యి ముందుకు చాపింది. "ఇదిగో ఇవి తిను" అన్నది ఆప్యాయంగా. అతను పళ్ళందుకున్నాడు ఆప్యాయంగా. సందేహిస్తూ అన్నాడు "నా దగ్గర డబ్బు లేదు." ఆమె లక్ష్యపెట్టలేదు. నిర్లక్ష్యంగా అన్నది. "పోనీవ్, మళ్ళా ఇద్దువులే" అతను ఆ పళ్ళు తిన్నాడు. కాస్త ప్రాణం కుదుటపడింది. అవ్వ తన పక్కనున్న చెంబుతో నీళ్ళు యిచ్చింది. అతను తాగాడు గడగడా ఎన్నడూ నీళ్ళ రుచి ఎరగనట్లు! అతను అన్నాడు. "మళ్ళా వస్తాను. నీ డబ్బులు తెస్తాను" అని. ఆమె ఆప్యాయంగా నవ్వింది. అతనికి అప్పుడప్పుడు తన తల్లి తనకేసి అప్యాయంగా ప్రేమగా చూడటం గుర్తు వచ్చింది. మెల్లగా లేచి వెళ్ళిపోయాడు, మనస్సులోనే అవ్వకి నమస్కరించుకుంటూ!

* * *

అది జరిగి ఏడాదయింది. ఆ తరువాత అతనికి వుద్యోగం దొరికింది. వంద రూపాయలు జీతం. ఇప్పుడు ఉపవాసాలు చెయ్యనక్కరలేదు. ఆకలితో అలమటించనక్కర లేదు. వచ్చే జీతం ఒక్కపూట భోజనానికి సరిపోతుంది. పోషించవలసిన వాళ్లూ లేరు. తల్లి పోయింది. తాను ఒక్కడూ! ఏదో పగలంతా పనితో సరిపోతుంది. రాత్రి ఒంటరితనంతో ఆలోచనలతో గడుస్తుంది. శరీరానికి ఆకలి బాధ పోయింది. అది ఇంక బాధ పెట్టటంలేదు. కాని మనస్సుకు విపరీతమైన ఆకలి పెరిగింది. అది క్షణం ఊరట నివ్వటం లేదు. ఈ జీవితంలో ఎన్నో రకాల ఆకళ్ళు! అన్నం కోసం ఆకలి, స్నేహం కోసం ఆకలి ఒంటరితనం భరించలేక మరొక ప్రాణి కోసం ఆకలి, ఆవేదనలతో శిధిలమయ్యే మనస్సుకు ఆప్యాయత కోసం ఆకలి, ఎన్ని ఉన్నా ఏదో రకమైన ఆకలి బాధిస్తూనే వుంటుంది. శాంతి లేదు. అమ్మపోయినప్పటి నుంచి అతనిని ఒంటరితనం బాధిస్తోంది. తినడానికి తిండి ఉన్నా, మనస్సుకు వుల్లాసం లేదు. అప్పుడప్పుడు ఆ అరటి పళ్ళిచ్చిన అవ్వ గుర్తుకు వస్తుంది. ఆమె కళ్ళల్లో కనిపించిన ఆప్యాయత ఏదో మనస్సుకు చల్లగా ఊరటగా ఉంటుంది.

ఒకరోజు ఆ చెట్టు దగ్గరకు వెళ్లాడు. ఆమెకు ఆ పళ్ళ ఖరీదు రెండణాలు ఇవ్వాలని ఎన్నాళ్ళగానో అనుకుంటున్నాడు. కాని పడలేదు. ఆవేళ ఆ చెట్టు దగ్గర అవ్వలేదు. ఎవరో చిన్న కుర్రవాడు




వున్నాడు. నల్లగా బక్క చిక్కి వున్నాడు. మాసిన చొక్కా, పొట్టిగా పొట్టనాకా వుంది. క్రింది భాగమంతా నగ్నమే! ఒక్కడూ మట్టిలో ఆడుకుంటున్నాడు. రామారావు దగ్గరగా వెళ్ళి అడిగాడు: "ఇక్కడ అరటిపళ్ళు అమ్ముతూ ఓ అవ్వ వుండేది. ఏదీ?" అని. ఆ కుర్రాడు తెల్లబోయినట్లు చూశాడు.

"ఏమో తెలవదు" అన్నాడు నిర్లిప్తంగా. రామారావుకు నిరాశ కలిగింది. ఇంత ఊళ్లో ఇప్పుడా అవ్వను ఎక్కడని వెతికి పట్టుకోవటం? అసలు బ్రతికి వుందో లేదో? శాశ్వతంగా ఆ అవ్వకు రెండణాలు బాకీ వుంటాడు కాబోలు! నిస్పృహతో వెనక్కు మళ్లాడు. ఆ కుర్రాడు దీనంగా పిలిచాడు, "బాబూ." రామారావు ఒక్క క్షణం ఆగి కుర్రాడికేసి చూశాడు.

"బాబూ, ఒక్క అణా ఇయ్యి."

"ఎందుకూ" అన్నాడు అతను.

"ఆకలి__"

అతను సంతోషంగా చేతిలో వున్న రెండణాలూ ఆ కుర్రాడి చేతిలో పెట్టాడు. ఆ పిల్లవాడి ముఖం వెన్నెల కాంతితో వెలిగింది. వాడి ఆనందానికి అంతులేదు. ఆ క్షణం రామారావుకు అవ్వ బోసి నోటితో ఆప్యాయంగా నవ్వుతున్నట్లనిపించింది. అతని మనస్సు తేలిక పడింది. ●

# మాయ వేడి

"హలో హలో! .... చీఫ్ కెమిస్టుగారు న్నారా?"

"ఎవరండీ? .... వున్నారు ....ఎవరూ మాట్లాడుతూంట?"

"సరోజినిని....నిర్మలా నర్సింగ్ హోమ్....డాక్టరుని"

"డాక్టరుగారా?!...నమస్కారఁవమ్మా. ఏవిఁటమ్మా....అంత అర్జెంటా?....ఫోం చేస్తున్నారు...."

"హాఁ .... అబ్బబ్బ! .... ఎవరండీ మీరూ?....అర్జంటే....కెమిస్టుగార్ని పిల వండి ముందూ....సిటీ జ్యూయలర్సులో."

"ఆఁ....ఏఁవంటారూ...."

"సిటీ జ్యూయలర్స్ .... బంగారం షాపులో....వాళ్ళావిడ ఫెయింటయి పోయేరు .... ముందాయన్ని పిలవండి ప్లీజ్...."

"ఏవిఁటీ!....వాళ్లావిడా! .... ఫెయిం టయిపోయేరా!....బలేబలే బాగుందమ్మా బాగుంది."

"ఏవిఁటండీ మీ ధీమా మీరూనూ?... యింతకీ మీరెవరూ?"

"కెమిస్టుగారు మా వారే .... ముద్ద కుడుంలా నిక్షేపంలా వున్నామ....ఎవర్ని చూసి ఎవరనుకున్నారో ఏఁవో" అని పక్కున నవ్వుతుఁటూ ఫోన్ చేతిలో వుంచుకునే "ఇదిగో .... ఏవండోయ్.... మిమ్మల్నే .... బంగారం షాపులో మీ భార్యామణిగారు మూర్ఛపోయేరట విన్నారూ?" నవ్వాపుకోలేక తుళ్ళిపోతోం దాయిల్లాలు.

ఫోనులో ఆ నవ్వు వినబడి 'హాఁ!" అని నిర్ఘాంతపోయింది సరోజిని.

పెళ్ళి కాకుండా వుండిపోయి సంపా దిస్తున్న ఆడదంటే అందరికీ పెరట్లో కట్టేసుకున్న కామధేనువు. ముంగిట్లో ముచ్చటగా, పచ్చ పచ్చగా చిగురించి కోరి కలు గుమ్మరించే కల్ప వృక్షం. చెబు తున్నకొద్దీ చుక్క చుక్కా పీల్చి పిప్పి చేస్తారు. తెగ బోలెడు గడిస్తున్నా చేతికి వాచీ, మెడకి స్టైకన్కాపే ఆభరణాలు సరోజినికి. పండగలంటే, పబ్బాలంటే ఆ యింట్లో అందరి మురిపాలూ సరోజినే చెల్లించాలి మరి.

"పాపమెడ బోసిగా వుండిపోయింటే అక్కా....వెర్రి ముండ....చేతి గాజులు మరీ బొత్తిగా అరిగి బద్దలైపోయేయి.... బారసాలకి కూడా చిన్నఁఎత్తు బంగారానికి నోచుకోలేదు. అమ్మగారింటి ఆశ అంతలా వుంది మరి. మా ఆడ బొడచులు కాకుల్లా పొడి చేస్తున్నారే" నిష్ఠూరంగా ఉత్తరం రాసింది చెల్లెలు.

తన కళ్ళముందే పెరిగి పెద్దైంది గుంటపాప!.... పెళ్ళవగానే, కడుపు పండ



గానే ఎంత గడుస్తనం పెరిగిందీ'.... ఎంత ఆరిందా అయిపోయిందీ!....బెల్లం వుంటే చీమలు తియ్య తియ్యగా చేరి ముద్దాడతాయి....లేకపోతే కుడతాయి.... పెడితే మేత....లేదంటే కూత....హుం! మమతలూ .... మమకారాలూ! — నవ్వు కుంది సరోజిని.

ఎప్పుడూ రోగాలూ, మందులూ, ఆస్పత్రీ....మరో లోకంలేదు. పిచ్చెత్తి పోతోంది. ఆలా ఓ మారు బజారుకి వెళ్తే కొంత మార్పైనా వుంటుందని పించింది. పండక్కి వస్తూనే పాపని చేతిలో పెడు తుంది చెల్లెలు. పోనీ పాత చంద్రహారం చెరిపించి పాపకి చిన్న గొలుసు, రెండు జతల గాజులూ బెత్తాయిద్దామని పిటీ

ఎం. రామకోటి

జ్యూయలర్స్‌కి బయల్దేరింది సరోజిని. గీటు చూసి, ఉల్లాకు వేయించి కరిగించడానికి పంపేడు షాపువాడు. అదో పెద్దతతంగం. అన్నీ అయి మచ్చు ముక్క చేతికొచ్చే సరికి అరగంట దాటుతుంది.

గాజు షో కేసుల్లో నీలం మక్మల్ డిళ్ల మీద రవ్వలనెక్ లెసులూ, రాళ్ళదుద్దులూ, నవరత్నాల ఉంగరాలూ, రకరకాల గొలుసులూ, నీలాకాశంలో చుక్కల గుత్తుల్లాగ అవి చెదిరి చేరిన మల్లెల మాలల్లాగ ధగ ధగా మెరిసిపోతున్నాయి. అవి చూస్తూ తన మెడకూడా బోసిగా వుండిపోయిం దనుకుంది సరోజిని. మొగుడూ, పిల్లలూ యిల్లూ, సంసారం తన బతుక్కిలేవుకదా! ఒక్కమారు మనస్సు కలుక్కుమంది. మరుక్షణం పిచ్చి పిచ్చి ఆలోచనలనుకుని తోసి పారేసి నవ్వుకుంది. పుస్తెలనానులూ, వల్లె పూసల హారాలూ. బొట్లగొలుసులూ, మలక తాళ్లూ పచ్చగా కన్నుల పంటలా గాజు పంజరాల్లో ఉయ్యాలలూగుతూ పొగసులొలకబోస్తున్నాయి. ఒకటీ ఒకటీ తీరికగా పట్టి పట్టి చూస్తోంది సరోజిని.

"సార్ సార్!....అమ్మగారు కారు దిగుతోంది....సూడండి సార్" ఒగర్చుకుంటూ షాపు కుర్రాడు కౌంటరు దగ్గర కొచ్చి షాపువాడి చెవిలో ఏదో గొణిగేడు.

"ఎవరూ!? .... మీనాక్షమ్మే!....రానీ రానీ" అని ఏదో నిశ్చయానికొచ్చినట్టు తీక్షణంగా వీధి గుమ్మంలోకి తొంగిచూసి "ఒరే దాసూ!....యివాళ పిట్ట పడిందిలే వల్లో....ఎందుకేనా మంచిది....ఓకన్నేసుంచు....జాగ్రత్త సుమా .... కళ్ళల్లో దుమ్ముకొట్టి, తుర్రుమంటుంది." అని రామదాసుని హెచ్చరించి....

"ఇప్పుడే వస్తాను....మీరు చూస్తుండండమ్మా" అని సరోజినితో చెప్పి వీధి గుమ్మందాకా ఎదురు వెళ్ళేడు షాపువాడు.

డ్రైవరుకి డబ్బిచ్చి ఏదో పురమాయించి కారుని పంపేసి పైట ముందుకి లాక్కుంటూ షాపు మెట్లెక్కుతోంది మీనాక్షమ్మగారు.

"నమస్కారందమ్మా....బాగున్నారా?. బొత్తిగా మా మీద సీత కన్నేసేరు.... రండి రండి....బాబుగారు ఒక్కమారు దయ చేయించేరుకారు షాపుకి" అని నవ్వుతూ పలకరించి....

"ఆఁ...చెప్పండి....కాఫీవా....టీవా... బోర్నవీటావా .... కూల్‌డ్రింకా .... ఏం తీసుకుంటారో సెలవియ్యండి .... ఒరే దాసూ!....అమ్మగారికేంకావాలో చూడూ" అని గావుకేకలేసేడు షాపువాడు.

హనుమంతుడిలా కుప్పి గెంతులేసుకుంటూ వచ్చి చేతులుకట్టుకుని మరీ నించున్నాడు రామదాసు.

"ఆఁ....ఏవిటో...యీ షాపింగులకి ఆయనకి తీరుబడేదండీ?....యింటికొచ్చే సరికే రాత్రి తొమ్మిదీ పదీ అయిపోతుంటేనూ....అన్నీ నేను చూసుకోవలసిందే. ఏ డ్రింకులూ వద్దు కాని....చూడండి.... యింకా చాలా పన్లుండిపోయాయి....మా

యింజనీరుగారి పిల్ల పెద్దమనిషైందట.... ఏదో ఫంక్షనూ....చదివింపులూ....యిస్తినమ్మా వాయినం, పుచ్చుకొంటి వాయినం అన్నట్టు, వీటికి అంతూ పొంతూ లేదు. ఏవీ గొలుసులు చూపించండి....నులక తాళ్లు చాల్లేదురూ". అని జోళ్ళు టకటక లాడించుకుంటూ పైటకొంగు గుప్పిట్లో ముడుచుకుని స్వంత షాపులాగ చనువుగా ముందుకి వెళ్ళిపోతోంది మీనాక్షమ్మగారు.

చెవులమీంచి ఒక పాయ, రవ్వల దుద్దుల తళతళలు కనబడీ కనబడనట్టు మరో పాయ తీసి వెనక బన్ పెట్టి గోపురంలా ముడి చుట్టింది. పాపిటమధ్య ఎర్ర జీర, మధ్య కాణీ అంత కుంకం ముద్ద అద్దింది. మెడలో పుస్తెలనానూ, రవ్వల నెక్లెసూ, చేతులకి పచ్చలుతాపిన గాజులూ అన్నీ కలిపి ఛాయపసుపులాంటి ఒంటి మీద జిగ జిగ లాడుతున్నాయి. చేతిలో ఊరగాయల సంచిలాగ నల్ల రెక్సిన్ హేన్డ్‌బేగ్ యాదాలాపంగా వూపుకుంటూ జరితారు బుటాల బనారసు పట్టుచీర గర గరలో, ఎండుటాకులమీద చెంగుమని దూకే బంగారు మాయలేడిలా గొలుసుల బీరువా దగ్గరకి వెళ్ళిపోయింది మీనాక్షమ్మ గారు. అందరూ ఒదిగి తప్పుకున్నారు.

ఇదేదో పెద్ద బేరంలా వుందని కొంచెం పక్కకి తప్పుకుంది సరోజిని.

స్వయంగా బీరువా తలుపు తీసుకుని గొలుసులు చూస్తోంది మీనాక్షమ్మగారు. వెయ్యికళ్ళు పెట్టుకుని చూస్తున్నాడు షాపు వాడు. పదివేల కళ్లు పెట్టుకుని పరకాయిస్తున్నాడు రామదాసు. గూడుకోసం సమయం దొరికినప్పుడు చక భకా పుల్లా పుడకా ఏరి ముక్కున కరచుకునే పిచ్చుకలాగ, ఒడుపుగా గొలుసులు ఏరి, ఎంచి పక్కన పెట్టి మార్చి చూసి మూడు ముక్కలాటలో పేక ముక్కల్లాగ వేళ్ళ మీద తిప్పేస్తోంది మీనాక్షమ్మ. గొలుసు తియ్యడం. వేళ్ళమధ్య తిప్పి జార్చడం కనికట్టులా లిప్త పాటులో జరిగిపోతుంటే అంత చలాకీగా పరుగులెత్తలేక షాపు వాడుకళ్ళు గిజగిజ గింజాకుంటున్నాయి. కొంచెం వదులుగా జారిన పైట మరుగున కౌంటరు బల్లమీద స్వాతి వానకోసం ఎదురు చూసే ముత్యపు చిప్పలాగ హేన్డ్ బేగ్ నోరు తెరచుకుని ఆవలిస్తోంది. మీనా

---

రామాయణంలో మాయలేడి బంగారు వన్నెతో సీత కంటపడింది.

కలియుగంలో లేళ్ళ రూపంలో మాయలేళ్లు లేకున్నా, మోజు మాత్రం బంగారం వైపే మొగ్గుతూంది. నాటికీ నేటికీ రావణాసురుడి లాటి పాత్రల్లో మార్పేమిటీ ?

---

# ఇదిగో ఒక నిరపాయమైన తలనొప్పి బిళ్ల!







తలనొప్పి బిళ్లను వేసుకొనుటకు భయపడి మీరు ఎన్ని సార్లు తలనొప్పిని ఎక్కువ సేపు అనుభవించేరు?

అవేదన్ మీ తలనొప్పికి నిరపాయమైనది. ఎందుకంటె. దానిలో ఆశ్చర్యకరమైన ఎపెప్ ఉంది. అవేదన్‌తో చికాకైన చెడు ఫలితములు కలుగవు. దానితో ఉపశమనము కలుగుతుంది—త్వరగా మరియు నిశ్చయముగా.

కనుక తలనొప్పిని పోగొట్టుకోండి—నిరపాయముగా. జలుబు, ఫ్లూ, యితర నొప్పులు కూడ దీనితో పోతాయి. ఎపెప్‌గల అవేదన్‌ను వాడండి.




ఆశ్చర్యకరమైన ఎపెప్‌గల అవేదన్ తలనొప్పి, జలుబు ఫ్లూలకు నిరపాయమైన, నిశ్చయమైన ఉపశమనమును కలిగిస్తుంది.

SQUIBB® SARABHAI CHEMICALS

® ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్‌వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు చిహ్నము. దీని లైసెన్సుడు ఉపయోగదారులు కరంచంద్ ప్రేంచంద్ ప్రైవేట్ లిమిటెడ్

Shilpi HPMA 87A/70 TEL

క్షమ్మగారి గుప్పట వదులుతోంది. పైట కొంగు బిగువు వదులు వదులుగా తగ్గుతోంది. గుప్పిట మళ్ళీ బిగుస్తోంది. మెరుగు బాగుందో లేదో చూస్తున్నట్టుగా, గొలుసు పైట గుప్పిటదాకా ఎత్తి వెలుగులో ఆడించి చూసి పట్టుకి ఏమాత్రం వుంటుందా అన్నట్టు, గుప్పిట మూసింది. కను రెప్ప పాటులో రెండు గుప్పిళ్ళూ ఒక్కమారు పట్టు వదిలి మళ్ళీ బిగుసుకున్నాయి. పైట వెనక ఏదో గిల్లు గిల్లుమంది. పైట బిగియగానే చెంగు మాటున హేన్డ్ బేగ్ చినుకుపడ్డ మత్స్యపు చిప్పలా టప్‌మని గుప్‌చిప్‌గా నోరు మూసేసుకుంది. గుప్పిట విడి మామూలుగా వేళ్ళమీద మళ్ళీ గొలుసు వేలాడుతోంది. తళుక్కుమని మెరుపు మెరిసినట్టు కళ్ల చీకట్లు కమ్మేయి షాపు వాడికి. ఏం జరిగిందో పసిగట్టలేక తెల్ల మొహం వేసేడు.

"అబ్బే.... బొత్తిగా నాసిగా వున్నాయండీ యివ్వడానికి బాగుండవు బోపీ అర్థం చేస్తే ఎప్పటికివ్వగలరూ?" అని గొలుసు బల్లమీద పడేసి పైట సర్దుకుంటూ బేగ్ కోసం కౌంటరు మీద చూసి కనబడక "అరెరె....నా హేన్డ్‌బేగేదీ?" అని కంగారుపడిపోయి అటూ యిటూ బెదురు చూపులు చూస్తూ చిందులు తొక్కుతోంది మీనాక్షమ్మగారు.

"ఇదిగోనండమ్మగారూ ... ఎందుకలా గంగిర్కెత్తిపోతున్నరూ నా దగ్గరుంది" అని హేన్డ్‌బేగ్ వూపుతూ ముందుకొచ్చేడు రామదాసు.

"నా బేగ్ నువ్వెందుకు తీసేవ్?.... యిలా తే."

"కేటుగాల్లుంటారమ్మా. కేడీ నా కొడుకులు కంట్లో కనుమాయం వేసేస్తుంటరు. ఎందికేనా మంచిదనీ ఒకన్నేసి కాపలాకాసినాను."

"ఆఁ...ఆఁ....అలాగా?" గట్టివాడివే సిసింద్రీలాగున్నావే. చాల్చాలు యిచ్చేయి" అని రామదాసు చేతిలో బేగ్ లాక్కుపోయింది మీనాక్షమ్మగారు.

---

"తినటం విషయంలో కూడ సభ్యతా సంస్కారములు యెక్కువగా రాణిస్తాయి."

—ఓవిడ్.

---

"అంతకంగారెందుకమ్మా" అని మీనాక్షమ్మ చేతిని తప్పించుకుని వెనక్కి తగ్గి "నాకెందుకమ్మా మీ సంచీ. యిదిగో ఒక్కనిమేటమ్మగారూ." అని బేగ్ నోరు సాగదీసి బంగారం మలకతాడు పైకి తీసి "ఇది మాదమ్మా తవఁరిదీ" అని షాపు వాడికేసి చూసి నానుస్తూ 'మా సావుకారుగారు సోగ్గా బీరువాలో తగిలించుకుని గట్టిగా తాలం ఏసుకున్నారు. అర్నడిగి తీసుకోండి." అని హేన్డ్‌బేగ్ మీనాక్షమ్మకి అందించేడు రామదాసు.

షాపువాడు కంగారుపడిపోయి బీరువా

తలుపు తెరిచి వేళాడుతున్న గిల్టు గొలుసు చూసి తెల్లబోయేడు.

"వాట్! ఓరి గుంట వెధవా! పెద్దా చిన్నా లేకుండా నోటికే దొస్తే అదికు స్తావా? వేలేడు లేవు. వాకు దొంగతనం కదతావా? నేనెవరనుకున్నారా స్కౌం డ్రల్?" అసలు నా బేగెందుకు ముట్టుకు న్నావు? నువ్వెవడవురా నా బేగ్ తడంవ డానికి? బేగ్‌లో గొలుసునాది గుంట వెధవా! నిన్నేం చేస్తానో చూడు ఏదీ ఫోనూ? పోలీసుల్ని పిలవండి యిలాంటి దొంగ వెధవలంంటే" రెచ్చిపోయి పిచ్చి కేకలేస్తూ అమ్మవారు పూనినట్టు శివాంలా డుతూ ఫోను అందుకోబోయింది మీనా క్షమ్మ "తమకెందుకమ్మా ఆ శ్రమ? నేనే పిలుస్తానుండండి. పెద్దమనిషికదా అని మర్యాదిస్తుంటే యిదేంపనమ్మా ఎంత మందిని ఎన్నాళ్ళిలా మోసంచేస్తారమ్మా?" అని పోలీసుస్టేషనుకి డయిల్ చేస్తున్నాడు షావుకారు.

"ఓ లమ్మో లమ్మో! పట్టపగలే ఎంతి ద్దూరం ఆడకూతురే ఏటీ! ఎంతకి బరి తెగిపోనాది" అని ముంజేతి మీద వీశెడు వెండి కడియం పైకి ఎగ దోసుకుంటూ గంప నంక నెత్తుకుని మెడలో పట్టెడా, అడ్డిగలూ, నాను పేటా వున్నాయా లేవా అని అనుమానంగా తడిమి చూసుకుంటూ "హవ్వ.... అవ్వ!.... ఆ పరుకూ సీరా సూసినా?..,పెద్దమారాపి గోరను కున్నను ఏం బడాయిలో లమ్మా.... పెద్దోలంట పెద్దలు జాతికే నేటి? మరి పీతికో?.... సెప్పే ఎదవ బతుకు. మాంవెరగంమ్మా యీ పోకులూ దొంగ బతుకులూ" అని అసహ్యించు కుంటూ మెడలో బంగారం, పెరిగి పోయిన శరీరం కుంగ దీసేస్తుంటే లేవలేక దవడలు నొక్కు కుంటూ అవస్త పడుతోంది అనకా పల్లి గైరమ్మ.


సిగ్గు పడిపోయి కుంచుకు పోతోంది మీ నాక్షమ్మ. మొహం జుమ్మనిపోతోంది.

"ఓసి దీనిసిగ్గు బొగ్గులవ్వా! ఆ వేషం ఆ బుద్ధులూ! ఛీ ఛీ తలెత్తుకో కుండా అందరి పరువూ తీసింది" వస్తువులు కొను క్కోడాని కొచ్చిన నలుగురు ఆడవాళ్ళూ నా నామాటలూ అనేస్తున్నారు గైరమ్మ మాటలకి వుడుక్కుని.

పోలీసు స్టేషను ఫోను మోగుతోంది. తల కొట్టేసినట్టయిపోయింది మీనాక్షమ్మకి గుండెలు దడదడ లాడేయి. బండారం బట్టబయలై పోయింది. కళ్ళు తిరుగుతు న్నాయి.

"హలో హలో....ఎస్ సార్! వన్ టవునా?" ఫోనులో పోలీసు వాళ్ళని పలక రిస్తున్నాడు షావుకారు.

పిడుగుపాటుకి ఫెళ్ళున విరిగిపడి పోయిన మర్రిచెట్టులా కుప్పలా కూలి పోయి స్పృహ తప్పి పడిపోయింది మీనా క్షమ్మ. నేలమీద గడ్డిపరకలా పొర్లాడు తోంది మేరు శిఖరం మీంచికాలుజారిఒక్క మారు పెంట కుప్పలో కూరుకుపోయింది. మనిషంత మనిషి హఠాత్తుగా తెలివి




తప్పిపడిపోతే చూసి పక్కనున్న డాక్టరు సరోజిని గతుక్కుపడింది.

నీళ్ళు తెప్పించి మొహం మీద జల్లి పైట చెరగుతో విసురుతూ.

“పాపం....ఎవరండీ?.... మీకు తెలుసమకుంటామా!” అని జాలి పడుతూ షాపు వాడి చేతిలోంచి ఫోను అందుకుని దించేసింది.

“సిరామిక్స్ కంపెనీ .... సిరామిక్స్ కంపెనీ చీఫ్ కెమిస్ట్ గారి తాలుకా అని చెబుతుందేదమ్మా....అంతకన్న మాకూ తెలీదూ” అన్నాడు షాపువాడు సమయానికి డైరెక్టరీ పక్కనున్నందుకు నిబ్బర పడుతూ.

“డైరక్టరీ తీసి ఫోను నెంబరు చూడండి. .... లంచి టైము కదా.... యింట్లోనే దొరకొచ్చు....చూడండి”.

“అఁ....అఁ....” అని గబ గబా డైరక్టరీ పుస్తకం తిప్పిచూసి “దొరికిందమ్మగారూ....త్రీ....ఫోర్...నాట్ నైన్” అన్నాడు షాపువాడు పుస్తకం మూసేస్తూ.

ఫోన్ చేసింది సరోజని. నిర్ఘాంత పోయి గుడ్లు మిటకరించి షాపు వాడి మొహంలోకి చూస్తోంది.

“ఏంటమ్మా ఫోను దించేసేరూ?.,అలా చూస్తున్నారేంటీ?!” అన్నాడు షాపు వాడు తలా తోకా అందక


“అబ్బే... ఏం లేదండీ....కెమిస్టు గారి

భార్యే అందుకున్నారు పోను" అంది సరోజిని తెప్పరిల్లి.

"కెమిస్టు గారి భార్యా!....అమ్మో!.... అయితే అరి తాలూకన్నమాట అబద్ధం లే!?.. యిదెవర్తో జగజ్జెంత్రీ లాగుందే!" గుండెలు బాదుకున్నాడు షాపు వాడు.

"ఎన్నాళ్ళ నుంచెరుగుదు రావిడనీ?"

"ఆరేడు నెల్లవు తుందమ్మా .... కెమిస్టు గారి తాలూకంటే అవును కాబో సనుకున్నాం...వారం రోజుల కింద జవాన్ మల్ గారి షాపు కెళ్ళి గొలుసు చూపి ఎళ్ళిపోయిందంట...తరవాత చూసుకుంటే బంగారం నులక తాడు బదులు గిల్టు గొలు సుందంట.... మా అందరికీ జవాన్ మల్




పోను చేసేరు.... ఎప్పుడొచ్చినా నులక తాడులూ, పుస్త్రైలనావనే చూస్తుంది.... అవే కదమ్మా డిజైన్లుండవూ? ....అన్నీ ఒక్క లాగే వుంటాయి మరి .... మార కానికి సులువు....యి వాల మొత్తానికి మారావం దాసుగాడు పట్టేసేడు" అని తన గొలుసు దక్కినందుకు మురిసి పోతూ చేతులు నలుపు కున్నాడు షాపు వాడు.

'మరైతేయింకేం? .... ఎలాగా పిలి చేరుగదా....పోలీసు వారికి అప్ప జెప్పే య్యండి....అన్నీ వాళ్ళే చూసుకుంటారు" అంది సరోజిని ఏ వంటాడా అని షాపు వాడి మొహంలోకి చూస్తూ.

"కోపంలో ముందల అలాగే అను కున్నానమ్మా.... మంచి పని చేసేరు.... పోను జంచేసేరు....అల్లకి గాలి తగిత్తే సాలు .... ఏకౌంట్లనీ, ఎరిఫికేసన్లనీ.... దొంగ బంగారం, బిస్కత్తుల బంగారం వనీ ఎక్సయిజోల్లూ....కస్టము సోల్లూ.... పోలీసోల్లూ అంతా గూడు పుటానీ అయి పోయి మా ప్రాణాలు జుర్రేస్తారు.... కొట్టు కొట్టంతా దోచేసుకుని వంచేసు కుంటారు. యిది కూడా దక్కదు..మాలో సుగులు మాయి....అన్నీ సరిగ్గా చేస్తే... టేక్సులూ మామూళ్ళు పోను మా కేటి మిగులుద్దీ?....నోటమ్మటే....ఏలు చూపిస్తే చాలు వంద మింగేస్తారు..రా బందులు!" తేలు కుట్టిన. దొంగ లాగ కక్కా లేక మింగాలేక ఏం చెయ్యాడమా అని పీళ్ళ నవ్వుతున్నాడు షాపువాడు.

"సరే లెండి .... " అని వచ్చేసి "ఎవరేనా వస్తే మానర్సింగ్ హోమ్‌లో వుందని చెప్పండి" అని గాజులూ, గొలుసూ బెత్తాయించి ముచ్చు ముక్క, చీటీ తీసుకుని షాపు వాళ్ళ సాయంతో మీనాక్షమ్మని తన కారులో పడుకొ బెట్టి, డ్రైవు చేసుకుని నర్సింగు హోమ్‌కి వెళ్లి పోయింది సరోజిని

"నర్స్!"

"ఎస్ మేడమ్"

"కొత్త పేషెంటెలా వుందీ?....

"యింజక్షనిచ్చేవా?"

"యిచ్చేను మేడమ్.... మగతగా వుంది....షాక్‌లోంచి పూర్తిగా తేరుకో లేదు ..ఏదో మూలుగుతోంది.

"పల్సూ బీపీ .. టెంపరేచరూ చూసేవా?... ఓకే?

"ఎస్ మేడమ్ .. ఎవ్విరితింగ్ నార్మల్"

"కీప్ ఏనై ఆన్ హెర్ ...బీకేర్ ఫుల్ పెక్యూలియర్ కేసు ...ఎవరేనా వస్తే మాత్రం నా దగ్గిరకి పంపు" అని యీవి వింగు రౌండ్సు పూర్తి చేసుకుని, ఓవ రాలూ, స్టెత్తూ బల్ల మీద పడేసి లోషను బేసినులో సబ్బు రుద్దుకుని చేతులు కడు క్కుని టర్కీ టవలుతో తుడుచు కుంటూ నర్సుకి చెయ్యవలసిన వన్నీ పురమాయిం చింది సరోజిని.

"హమ్మయ్య!" అని ఊపిరి పీల్చుకుని బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంది నర్సు వెళి పోయింతరవాత.

వరండాలోకి రాకింగ్ చైర్ యీడ్చు కుని పొగలు కక్కుతున్న కాఫీ ఫ్లాస్కు లోంచి పోసుకుని కొంచెం కొంచెం చప్పరిస్తోంది.

పొద్దుకూకుతోంది. బరువుగా కొమ్మ మీద వాలిన ముద్ద బంతి పూవులా దుమ్ము రేగి ఎర్రబారిన సూర్య బింబం కొండ మీద కుంగి పోతుంది. కొండా కోనా, ఊరూ ఉప్పుటేరూ అన్నీ గుప్పు మంటు న్నాయి. పారాణి వరదొచ్చి ముంచు కొస్తువట్టు, గాలి దుమ్ముకి చెల రేగిన పండు నారింజ రంగు రంగుల తుంపర లలో జలకాలాడి తళ తళ లాడి మురిస్తా బవు తూంది వరండా. తోడు లేని సంజ కాంతలా దిగులుగా ఆకాశంలోకి వెలితి చూపులు చూస్తోంది సరోజిని. మంద మరుపుగా ఏదో ఆలోచిస్తోంది.

"పొదుపుని ప్రేమించటము కూడ ఒక గొప్ప సుగుణమే"

—బెర్నార్డ్‌షా

"అన్నీ వున్న వాళ్ళకి యిదేం పోయే కాలం!? వస్తువులూ వాహనాలూ చూస్తే పెద్దింటి దానిలా వుంది. .... యిదేం రోగం!? .... క్లెప్టొమేనియా కాదు కదా" కొంత మంది వున్న వాళ్ళకి అదోమున్నట ....జమీందార్లకి.... మహారాణులకి....

మంత్రుల పెళ్ళాలకి ఆ జబ్బు ప్రకోపం మరీ ఎక్కువట ...చూస్తుంట గానే ఎదటి వాళ్ళకి ఎలా మస్కా కొట్టేస్తున్నావో చూడు అని వాళ్ళ తెలివి తేట్లకి వాళ్లే మురిసి పోవడం....ఏమిటో అసరదా? . మనిషికో పిచ్చిరా బాబూ. వున్న వాళ్ళేం చేసినా ఫరవాలేదు....లేక చేస్తారా?.... ఎంత మాట! ..అదో విలాసం . .హుం!. దొరికిందాకా వృత్తి. దొరికి పోతే ఆట. అదే కడుపు కక్కుర్తి కోసం పాపం ఎప్పుడేనా ఏదేనా చేస్తే అది క్రీడాకాదు విలాసమూకాదు. పెద్దనేరం. ఆకలి నేరం కాదూ మరి? అయినా నా పిచ్చి కానీ ... లేని వాళ్ళకి క్రీడలేమిటి విలాసాలేమిటి? నా మొహం!".. వెక్కిరింతగా వంక నవ్వు నవ్వుకుంది సరోజిని.

మీనాక్షమ్మ జ్ఞాపకాని కొచ్చి ఎలా వుందో చూదామని పించి గదిలోకి వెళ్ళి చూసింది ఆకు పచ్చ రగ్గులో మెత్తగా ముడుచుకు పోయి డన్ లప్ పరుపు మీద మత్తుగా హాయిగా నిద్రపోతోంది మీనాక్షమ్మ. పసరు పచ్చిక పట్టు పొత్తిళ్ళలో మైమరచి బొమ్మ పిలిపోయింది రంగారు బంగారు మాయలేడి. సంజ రంగుల జడి వాన వెలిసింది. చీకట్లు ముసురు కొస్తున్నాయి. దీపాలు వెలుగుతున్నాయి. టేబిల్ మీద ఫ్యాను జుంయి జుంయిమని తిరుగుతోంది. పక్కనే వున్న 'లైఫ్' పత్రిక రెప రెప లాడింది. ప్రతిక అందు కుని కుర్చీ ముందుకి లాక్కుని రంగుల బొమ్మల్ని చూస్తోంది సరోజిని.

చలి కుంపటి వెచ్చదనంలో నిండుగా గుబురుగున్న మావిడిలా అటూ యిటూ పెళ్ళాం పిల్లల్ని పెట్టుకుని యిల్లూయిల్లాలూ అన్న తృప్తి మొహం అంతా నిండి పోయి సోఫాలో కునుకుతూ ఎదురుగా టెలివిజన్‌లో సినిమా చూస్తున్నాడో సంసారి. మొక్కజొన్న పీచులాగ రేగి పోయి కళ్ళలో పడుతున్న జుత్తు ఎగదోసుకుంటూ, మిగల ముగ్గిన ఏపిలు పళ్ళ లాంటి బుగ్గలు తల్లి బుగ్గల మీద మోపి మెడ మీద బుల్లి చేతులు చుట్టేసు కుంటు న్నారు పిల్లలు కొంచెం ఎదిగిన కుర్రాళ్ళ ఎర్రగళ్ల చొక్కాలు తొడుక్కుని, స్పోర్ట్సు నిక్కర్లు వేసుకుని ఆట విడుపు దొరుకుతుందా భూమిని ఫుట్ బాల్ చేసి ఆడుకుందామా అన్నట్టు, ముందుకి దూక పోతున్నారు, పిల్లల కోడిలా మొగుడి పక్కన ముడుచుకు పోయి ముడుకుల మీద గౌను కిందకి సాగదీసుకుంటూ చంటి వాడి తల నిమురుతోంది యిల్లాలు. ముచ్చటగా మొగుడూ పెళ్ళాం, దానిమ్మ గింజల్లాంటి పిల్లలూ వెచ్చటి యిల్లూ, పచ్చని సంసారం-ఆబొమ్మ మనస్సుకి కిత కితలు పెట్టింది. కళ్లు చెమ్మగిల్లేయి సరోజినికి

కెమిస్టు గారి కుటుంబం గుర్తు కొచ్చింది.

ఇప్పుడు వాళ్ళెలావున్నారో? ఏమను కుంటున్నారో!

అంతా కళ్ళ ముందాడింది.

"ఇదిగో....ఏఁవండోయ్... మిమ్మల్నే బంగారం షాపులో మీ భార్యా మణి గారు మూర్ఛ పోయేరట!"

గల గల మని ఫోనులో విన బడ్డ ఆ నవ్వు మళ్ళీ చెవిలో గింగురుమంది. నోట్లో కొంగు అడ్డు పెట్టుకుని నవ్వాపుకో లేక పగల బడే ఆ యిల్లాలు రూపం దిద్దుకుని ప్రాణం పోసుకుని సరోజిని కళ్ళ ముందు కదలాడింది.

ఇంకా నవ్వుతోందా?! అనుమానం తొంగి చూడ లేదా! .. ఎంత సేపు నవ్వెయ్యగలదు? చిరుకోపం ఎర్రజీర చూపుల్లో జారబడుతోంది కంటి కొసని కన్నీటి ముత్యం వ్రేలుతోంది

చీఫ్ కెమిస్టు గారేం చేస్తున్నారో? పాపం వెర్రిముండా కొడుకు గానుగలో పడ్డ చెరుకు ముక్కలాగ కిర కిరలాడి పోయుంటాడు. ఇంటావిడి ఓ ఆట ఆడించేసుంటుంది.

వస్తున్న నవ్వాపుకోలేక పోయింది సరోజిని. బుర్రలో దొంగలు కక్కుతూ పరుగులెత్తే ఆలోచనల గుర్రాలకి పగ్గాలు వేయలేక పోయింది.

"ఇదిగో ....మిమ్మల్నే.... ఏవిఁటా పరాకు? ...ఎవరండీ ఆ భామామణి!"

"యక్షిణి . గంధర్వకన్య . ..నన్ను చూసి వుండ బట్టలేక దేవలోకంలోంచి జారి పడింది"

"ఆహాఁ అలాగేం ..పాపం మిమ్మల్ని వలలో వేసుకోడానికి దేవలోకంలోంచే దిగి రావాలన్న మాట' భూమ్మీదున్న వాళ్ళు చాలరా' బొల్లి బొల్లి కబుర్లు చెప్పి నవ్వులాటలో దించేసి కప్పదాట్లెయ్యకండి! యింతకీ ఎవరండీ ఆవిడగారూ? అబ్బ చెబుదురూ మీ హాస్యానికేంగాని.'

"ఎవర్తో నాకేం తెలుసూ? దాటినపోయే

## ఇండెఫినిట్రిక్

'నువ్వెప్పుడైనా ఎక్కడైనా ఇంవరలో పనిచేసేవా?' అంటూ ముద్దాయి ప్రశ్నించేరు జడ్జిగారు.

'అఁ .. అప్పుడప్పుడు సేసేవాణ్నండి' ముద్దాయి జవాబు

'ఏం చేసేవాడివి.'

'అవీ యివీ సేస్తానండి'

'ఎక్కడ?'

'అక్కడా ఇక్కడా సేసేవాణ్నండి.'

'సరే—ఇకన్ని కొట్లో పెట్టండి!' అన్నారు జడ్జిగారు.

'మళ్లీ యిడుదలెప్పుడు బాబూ?'

'ఎప్పుడో ఒకప్పుడు చేస్తాంలే!'

ఏదో పేలిందని నా ప్రాణాలు తోడేస్తున్నావేవిటి మధ్యన?"

"ఎవర్తోనా?....దారిన పోయేదా? ఊళ్ళో ఎంతమంది లేరూ? తమర్నే వలచింలేం? ఇంతమందుండగా తమ పేరే చెప్పుకోవాలా? పాపం ''

''ఆఁ ఆఁ . నవమన్మధుణ్ణని ''

''అబ్బో అబ్బో!''

''నా ఖర్మ.''!

''కాదండీ నా ఖర్మ పురుళ్లూ, పుణ్యాలూ, చాకిరీలూ సంసారం మమ్మల్ని పీల్చి పిప్పి చేసేస్తుంటే లక్క బొమ్మల్లా పైపై మెరుగుల్తో టింగురంగాయని వేళాపాళా లేకుండా బజార్లు పట్టి మేమెలా తిరగ్గలం? మమ్మల్ని చూస్తే మోహం మొత్తుతుంది. మొత్తదూ మరి? యీ బతుక్కి యిదొక్కటే తక్కువ ''

''ఏవిఁటే నీ కాకిగోలా మతీ సుతీ వుందా లేదా? ఆడదీ అనుమానం అన్నారందుకే, తిన్నదరగక వూరికే కల్పించుకొని ఎందుకలా పురెట్టుకుంటావూ? ఛీ ఛీ, అనుమానాలూ అసూయలూ అబ్బబ్బ! యిల్లు నరకం చేసి పారేస్తారు.''

''అవున్లెండి ఆడదంటేనే అలుసూ ఆడదానికి అనుమానంవా? అసూయా? బయటకెళితే ప్రియురాలుండాలి. మిమ్మల్ని నమ్మమనండా?''

''ఛీ! నోర్ముయ్!''

''ఆ మాటే నేననేస్తే? మీ గుణం నే నెరగనా?''

''అనవే అనూ.. అబ్బబ్బ!''

పచ్చని సంసారంలో ఎంత చిచ్చు పెట్టింది మీనాక్షి? ఎన్ని కొంపల కిలా అగ్గిపెడుతోందో?

పెళ్ళాన్ని సముదాయించేసరికి ముప్పు తిప్పలు పడి మూడు చెరువుల నీళ్ళు తాగుంటారు కెమిస్టుగారు. షాపు వాళ్ళని మభ్యపెట్టడానికి కెమిస్టుగారి భార్యనని కల్పించి నాటకం ఆడుంటుంది మీనాక్షి. అమాయకంగా గిసి పారేసిన అగ్గిపుల్ల కొంపకి నిప్పెట్టింది. మంచి జోకే-నవ్వొకుంది సరోజని.

ఫోను రింగవుతోంది ఆ గింగురులో సరోజిని ఆలోచనలు చెల్లా చెదురై పోతున్నాయి

జలతారు మచ్చలూ నిలువెల్లా పచ్చలూ, పసిడి మెరుగులూ, అన్నీ ఎండమావులేనా? ఎందర్ని బుట్టలో వేసింది మాయలేడీ! విగ్గూ శరం లేక కెమిస్టుగారి పెళ్లాన్నని మరీ చెప్పుకు తిరుగుతోంది ఛీ ఛీ! ఏం ఆడదిరా బాబూ!— అనుకుంటూ.

''ఎస్ సరోజినీ స్పీకింగ్ '' అని ఫోనందుకుంది.


''ఓ మీరేనా డాక్టర్?''

''ఆఁ నేనే మీ రెవరూ? ఏం కావాలి?''

''మీనాక్షెలావుంది డాక్టర్?''

''మీనాక్షా!.... మీరెవరూ?''

''నేనా.... నేమా.... నేమా.... వీరా




మిక్స్ చీప్‌కెమిస్టుని''

"వాట్ . మీరా! .. మీరేనా!''

కలకరిగిపోయింది ఊహలు చెదిరిపో యేయి.

ఒక్కక్షణం తబ్బిబ్బైనాన్ని

'ఓ మీరేనా ఎవరో అనుకున్నా నండీ . మీనాక్షి? ఓ షియీజ్.... ఆల్‌రైట్ డోన్ట్‌వర్రీ' అనివెంటనే సద్దుకుని చనువులోకి దిగిపోయింది సరోజిని

"తేంక్యూ డక్టర్ తేంక్యూ "

"మీనాక్షి మీకేఁవవుతారు కెమిస్టు గారూ? .. మీ ఆఁ?'' అర్థాంతరంగా ఆగిపోయింది సరోజిని.

"ఆఁ ... ఆవిడా . నాకూ . చాలా కావలసిన.... ఆఁ . . నా '' మధ్యలో నీళ్ళునమిలి'' హాస్పటల్ రికార్డులో నాపేరు రానీకండేం అనవసరం .. ప్లీజ్ . బిల్లుమాత్రం నాఆఫీసు ఎడ్రసుకి పంపండీ ఎంతైనాఫరవాలేదు కొంచెం ప్రేష లుగా చూడండీ'' జాలిగా ప్రాధేయపడు తున్నాడు కెమిస్టుగారు

"దానికేముందండీ? . మీరింతగా చెప్పాలా?. అవునూ . మీనాక్షమ్మ గారూ.... మీ కదా? .. అవిడికేం లేదా పోదా?... ఎందుకిలాంటి పన్లే సేరూ?'' అంది సరోజని మామూలు కబు ర్లలోకి దింపుతూ, ప్రక్కనే బెడ్‌మీద పడుకున్న మీనాక్షి మాటమరిచిపోయా.

"అదా . . ఎంతమొత్తుకున్నా అదివిని పించుకోదు డాక్టర్ ఎన్నిసార్లోచెప్పేను దానికదోసరదా అదేదో జబ్బువుంద


ప్రతివారికీ
రక్షణ కావాలి
CINTHOL
DEODORANT
LUXURY
TOILET POWDER
BY
ఈ రక్షణ బాక్టీరియానుండి
చెమటవాసన నుండి—
మీరు ఇతరులు సంకోచ
పడే అవస్థనుండి—
జి 11 (హెక్సాక్లోరోఫెన్)
తో కూడిన
సింథాల్ టాయిలెట్ పౌడరు
మీకీ రక్షణలన్నీ ఇస్తుంది
ఇవేకాదు సువాసన
సముగంధము
సింథాల్—
దర ధములను కి
సంపూర్ణ రక్షణనిచ్చు
టాయిలెట్ పౌడరు
I t p b/GP/5 Tel

టగా?"

"క్లెప్టొనియా ."

"ఆఁ ఆఁ అదే అదే"

"అయివుంటుంది లెండి . లేకపోతే ఆవిడకేం ఖర్మంవండీ నిక్షేపంలా మీరుండగా . నాకుతెలీకడుగుతానూ ఆరోగంవున్నవాళ్ళు చిన్న చిన్న పిన్నులూ, చెంచాలూ పెన్నులూ వాచీలు కొట్టేస్తారని విన్నాను కానీ గొలుసులు మారకంకూడా చేస్తారన్నమాట"

"దానికాపిచ్చి . నాఖర్మాను జబ్బు లక్షణాలు మనిషి తత్వాన్ని బట్టి మారుతుంటా యనుకుంటాను"

"అవున్లెండి హోదాలతోబాటు జబ్బుల అంతస్తులుకూడా పెరిగిపోతుంటాయి పోనీలెండి దానికేంగానీ . మీ మీనాక్షిని చూడ్డానికిరారూ? '

"వస్తాను డాక్టర్ . ఏం యింక యివాళరాలేను రేపు బాగా పొద్దుపోయింతరవాతకాని రాలేను ఏం అలారావచ్చా?"

"అవును పాపం చీకటి పడితేగాని రాలేరు . మీకు తీరుబడేదీ? . ఓ అలాగే రండి" అని ఫోనుదించేసి.

"రాస్కెల్స్! ముసుగేసుకుని గాని పైకిరాలేరు .. చీకటిలోగాని నిర్భయంగా వీధిలోకిరాలేరు." అనిపొరవిడిచిన పాము లాగ బుసలుకొడుతూ

"చాటుమాటు సంసారులూ.... మేలి ముసుగుల్లో దొంగలాటలూ!.... ఛీఛీ! అబద్ధపుబతుకులూ! .. భర్తాపిల్లలూ యిల్లూవాకిలీ మాయదారి సంసారాలూ అని వెర్రిబాగుల ఆడది కల్పించుకుని మురిసిపోయే ఎండ మావులు. అన్నీ దొంగ నాటకాలు కాకిబంగారం మెరమెరలు పబ్బుబుడగలో రంగులు ఎవర్ని నమ్మాలి? మైగాడ్! ఏం పెళ్ళిళ్ళో .. ఏంబతుకులో! హయ్యో ఆడది!. వెర్రిబాగుల్ది" అని ఆవేశంలో ఎగవూపిరి తీసుకుని అలిసిపోయి తలపట్టుకుని అనుకోకుండా బెడ్ వేపు తిరిగి చూసింది సరోజిని.

---

"విద్య వలన ప్రజను తేలికగా నడుపబడతారు కాని తోలబడరు. అలాగే విద్యావంతులయిన ప్రజలు పరిపాలించబడతారు గాని బానిసలుగా చేయబడలేరు"

—బ్రోగామ్.

---

వసరు పచ్చికలాంటి రగ్గు పొత్తిళ్ళ చప్పబడిపోయి మాయలేడి మటుమాయమైపోయింది

"నర్స్! మీనాక్షి! మీనాక్షి కనబడదేం? ఏదీ ఎక్కడికెళ్ళింది? అయినే! గోనర్స్! రనప్ .పైండవుట్ ఓ బ్లెగర్డ్స్!' అని తెల్లబోయి వరండా పిట్టగోడ దగ్గరకి పరిగెత్తి చూసింది సరోజిని కంగారు పడి.

తలెత్తుకోలేక సిగ్గుపడుతూ, మొహం దించేసుకుని పైట చెంగుతో కళ్లొత్తుకుంటూ అప్పుడే గేటుదాటి వెళ్ళిపోతోంది మీనాక్షి. గుండెలు కొట్టుకుంటూ నర్సు వెనక పరిగెడుతోంది. ●

# నా ఇల్లు తూరుపు

—కె. శివారెడ్డి

తిండిపుష్టి
కండపుష్టికి దారి
కండపుష్టి
శ్రమ జీవితానికి నాంది.
జేబులు నింపుకునే వ్యవస్థలో
చమురు కాళ్ళ వాళ్ళే
సుప్రసిద్ధ సిద్ధాంత వేత్తలు
కిరాయి భావాలవాళ్ళు
కత్తికి కంకణం కట్టి
పెళ్ళిళ్ళు చేసే రకం.
చేతులు కాలాక
ఆకులు పట్టుకునే ఫిలాసఫర్లు
భావ దారిద్ర్య వ్యవస్థలో
చావుతో సంప్రదింపులు చేసే లోఫర్లు-
'కేరిగ్రఫే జీవితాన్ని లాగే పేరెంట్సు
సంతానాన్ని
రోగు పుల్లలుగానో
చొప్పదంటుగానో
తయారుచేస్తారే తప్ప
బాధ్యతాయుత విద్యుద్దీపాలుగా
వెలిగించలేరు.
చైతన్యం చీము కుట్టనివాళ్ళు
వచ్చిన చేపలుగానే మిగిలి
సమాజ వాతావరణాన్ని కలుషితంచేస్తారు.

ప్రతి వాడికి
నడి మంచంమీద కూర్చుని
భోంచేయాలని గడించాలనే తప్ప
శరీరాన్ని చెమట పట్టటం ఒల్లదు.
ఇదుగో ఇలాంటి మనః స్తత్వం
దుర్గంధంలా వ్యాపిస్తుందే కాబట్టి
దొంగలు ద్రోహులు, లోఫర్లు
ధనికులు, దరిద్రులు, తినేవాళ్ళు
తినబడేవాళ్లు బడావాళ్ళు
ప్రతిష్టింపబడుతున్నారు-
తిన్న దరక్క దొర్లేవాళ్ళకు
సమాజం స్వర్గధామంగానే కనిపిస్తుంది.
అణువుల్ని పగల గొట్టి
కష్టించే వారి పొట్టలు
రోజూ కొకసారైనా నిండనప్పుడు
అగ్నిని వర్షించక
ఆనందాన్ని చిమ్ముతామా—
చెవిటి రాజుకి
అవిటి ప్రధాని అన్నట్లుగానే
మిగిలిన సోకాల్డు ప్రజా స్వామ్యం
పోతంత్ర్యం కిందవర్షించేటప్పుడు
ఎందుకొమ్మలు రాసుకుని
కార్చిచ్చు ప్రభవిస్తుంది.

# థాంక్స్ టు ది రైన్

వర్షం రాజకీయ నాయకుడి మనస్సు అది దెయ్యం.వర్షాన్ని, రాజకీయం మనస్సునూ బేలన్స్‌లో చెరోపళ్లెంలో ఉంచితే —సమానత్వాన్ని చూపటం ఖాయం,

—లాడ్జి గదిలో కూర్చొని కిటికీ లోంచి రోడ్డును చూస్తున్నాను రోడ్డు మట్టి గుర్తులతో దర్జాగా ఉంది వర్షం నీళ్ళు సిమెంట్ రోడ్డు గుంటలలో నిలిచి, చిన్నపాటి ఓయసీస్సుల్లా ఉన్నాయ్,

చక్కటి ఆదివారపు నిముషాల్ని వర్షం తినేస్తోంది. వేసుకున్న ప్రోగ్రాం రెక్కలు కట్టుకుని విరిగిపోయి, నాకు అందనంత ఎత్తులో తిరుగుతోంది. ప్రొద్దుట నుండీ ఇప్పటికి పదకొండు సార్లు వర్షాన్ని చేతుల్లోనికి తీసుకొని, మాట్లాడించే ట్రిక్ ఉంటే —

'నిమిష నిమిషానికి మనస్సుల్ని మార్చేసుకొని, తమ ఇష్టంలో ప్రవర్తించే యీ దేశ నాయకుల కంటే బెటర్ నేను. వాళ్ళ మనస్సుల పద్ధతులను కాపీ కొడుతున్నా నేను. వాళ్ళ మనస్సుల్ని మరమత్తు చేసే దమ్ములు లేవు గానీ మీకు-నన్ను తిట్టుకుంటారేం దద్దమ్మల్లాగా," అంటూంది

అప్పుడు ఏం చెప్పాలి దానికి?

తల వొంచాల్సిందేగా?

అందుకనే—

'ఓ వర్షం — ఆగాగి కురుస్తూన్న నువ్వంటే భయం పోటీపడుతున్నావా మా గూర్చి? కానీ, మేం కేర్ చెయ్యం!" అని చెప్పేసి చేతకానితనాన్ని కప్పిపుచ్చుకుంటూ, సంతృప్తి పడాల్సిందేగా?

వర్షం చుక్కల మోత ఆగిపోయింది. రోడ్డు సందడిగా వుంది! గుంటల్లోని నీళ్ళు అపుడపుడూ షాంపెన్ నీళ్ళలా పైకి లేస్తూ, రోడ్డు ఖరీదుని తెల్పుతూ ఉంటే నవ్వుగా వుంది.

డ్రస్ చేసుకొని-రోడ్డు మీదకు అడుగు పెట్టటానికి తయారయ్యాను. మళ్ళీ వర్షం. సన్నగా, ధారగా కురుస్తూంది.

'ఛీ, వెదవ వర్షం"

సిగరెట్ వెలిగించాను. జేబులోంచి పర్సు బైటకు తీసి, సురేఖ ఫొటో చూశాను. నవ్వుతూ చూస్తోంది సురేఖ. ఆ చూపులు నా హృదయాన్ని వెచ్చ చేస్తుంటే, సురేఖ లేని ఒంటరి జీవితం నాకు శాపంలా తోస్తోంది,

రమణ్రావ్ చెప్పిన మాట విన్నాను కాదు

వి. ఆర్. శశిధరుడు

వర్షం . చలి
చలితోబాటు వెచ్చని సౌఖ్యాలను నిర్మించే వాతావరణం ఒంటరిగా వున్న ఆడదాన్ని చూస్తే మగవాడిలోని రాక్షసుడు పరుగులెత్తే సమయం కానీ, సమయం అమూల్యమైంది కాదా?

---

'రామం! నువ్వు పెళ్ళి కోసం ఇంటికి వెళుతున్నందుకు సంతోషంగానే ఉంది. కానీ-డిజప్పాయింట్ చేస్తున్నానని అనుకోకు. యిల్లు చూసుకొని-పెళ్ళి చేసుకో. ముందే పెళ్ళి చేసుకుంటే, పెళ్ళాన్ని తెచ్చుకుందామనే నీ ఊహ, తర్వాత చావు దెబ్బ తినాల్సి ఉంటుంది '

'పిల్లిగా మాట్లాడకు నువ్వు' అన్నాను.

'నా ఖర్మను చూస్తున్నావుగదా ఇప్పటి తర్వాత నీ ఖర్మ నాకు తోడు '

'ఇంత పెద్ద పూనా నగరంలో యిల్లు దొరక్కపోవటం నీ బద్ధకం నేనువీకంటే ముందే, పెళ్ళాన్ని తెచ్చుకొంటేగానీ, నీ బద్ధకానికి సిగ్గుపడవ్.'

'బెస్టాఫ్‌లక్' అన్నాడు లక్ మాత్రం చాలా దూరంలో నుంచి వెక్కిరిస్తోంది.

పెళ్ళయిన ఆర్నెల్లకు రమణ్రావ్ చిన్న ప్లాట్ కష్టం మీద సంపాదించాడు. మూడ్రోజుల క్రితం పెళ్లాన్ని తెచ్చుకోవటం కోసం ఇంటికి వెళుతుంటే స్టేషన్‌కి వెళ్ళాను. ట్రైన్ కదులుతూ వుంటే, బెస్టాఫ్ లక్' అన్నాడు-నా పెళ్ళయినెలలు దాటిందని గుర్తుకు తెస్తూ.

నవ్వేను చిన్నగా

కనుమరుగవుతూన్న ట్రైన్ ఆఖరి పెట్టెను చూస్తూ దూరంగా వినపడుతూన్న చక్రాల చప్పుడు విన్నాను. ట్రైన్‌కు గుడ్‌బై చెప్పేసి, స్టేషన్ నుండి బైట కొచ్చాను వర్షం!

సిగరెట్ నిప్పు చూపుడు వేళ్ళ గట్టిగా ముద్దెట్టుకొంది. సిగరెట్‌ను నేలమీదకు వదిలేసి, బూటుతో నలిపేసి కోపాన్ని తీర్చుకున్నాను.

నలిగిపోయి బైటకు వచ్చేసిన పొగాకు ముక్కలు చెదరిపోయిన ఆలోచనలులా ఉన్నాయ్.

రమణ్రావ్ పెళ్లాంతో కబుర్లతో వుండి వుంటాడు. లక్కీఫెలో!

సురేఖ అడుగుతున్నట్లుగా ఉంది—

ఎప్పుడు తీసుకొని వెళ్తారు నన్ను?'

వచ్చే జీతం రాళ్ళలో. మాటయిరవై పేజీద్దామన్నా గదుల దొరకవు!

సారీ సురే! క్షమించు!'

పర్సును జేబులోకి జారవిడిచాను. వర్షం ఆగిపోయి కొన్ని సెకన్లు అయి వట్టు ఉంది టైం అయిదూ యిరవై! రోడ్డు మీద అడుగు పెట్టాను ఇరవై గజాల దూరంలో వున్న స్టేజ్ చేరుకుని నుంచున్నాను. బస్సు వచ్చే సందడి లేదు.

లెవెన్ నెంబర్ని అందుకొని దక్కన్ చేరేటప్పటికి, ఆరూపది ఎర్ర్రవే బస్సు వెళ్ళిపోయి అయిదు నిముషాలయింది.



మళ్ళీ గంటకుగాని లేదు నిముషాల్ని ఎలా చంపాలో తెలీకుండా వుంది

సురేఖ గుర్తుకొస్తోంది.

బందర్లో వున్న మూడు రోజుల్లోనూ, సురేఖ మంచితనం తెల్సుకున్నాను. 'మీరు మంచివారు, మిమ్మల్ని భర్తగా పొందటం నా అదృష్టం' అం సర్టిఫికెట్టు మూడో రోజు రాత్రి తీసుకొని భద్రంగా గుండెల్లో దాచుకున్నాను.

'నువ్వూ మంచిదానివే, సురే!'

రాహూవ్‌లో 'క్రిస్టఫర్ ఎడల్ట్స్' వున్నట్లుగా గుర్తుకొచ్చింది. రెండుగజాలు నడిచాను. వర్షం! తడిసిపోతున్నాను. చిరాగ్గా ఉంది. వస్తూన్న ఆటోను ఆపి, "రాహూవ్' అన్నాను.

వర్షం పెద్దదవుతూ వుంది.

వర్షం జల్లులో ఎలక్ట్రిక్ దీపాలు డిమ్‌గా ఉన్నాయ్. వెనక్కు వెళ్ళిపోతూన్న దీపం స్తంభాలు చెట్లను గుర్తుకు తెస్తు న్నాయ్.

మీటర్ చార్జి పే చేసి, టికెట్ కౌంటర్ దగ్గరకు వెళ్ళి షాక్ తిన్నాను.

లతను చూశాను. నవ్వుతూ మాట్లాడు తూంది. అతనూ లత కళ్ళను ప్రేమతో చూస్తూ వింటున్నాడు.

టిక్కట్ కాగితాన్ని తీసుకొని వెనక్కు తిరిగాను. లత చూసింది నన్ను. నన్నగా నవ్వాను. తనూ నవ్వింది,

'ఏం మహానుభావా! యిక్కడ ఊడి పడ్డావ్?'

అబ్జర్ వేటర్‌లో పని చేస్తున్నానని చెప్పాను

తనూ చెప్పింది-ఫిలిప్స్‌లో పని చేస్తు న్నట్టు.

ఇంగ్లీషులో పరిచయం చేసింది.

'ఇతను మా బాస్. పేరు రామ్మోహన్, రామ్.''

విష్‌చేసి రిప్లయిని అందుకున్నాను.

నాగూర్చి చెప్తూంది——

"యూనివర్సిటీలో ప్రొఫెసర్లంతా పడి చచ్చేవాళ్లు రామం అంటే. పస్టుక్లాస్‌తో బైటపడ్డాడు.'

నవ్వాను. గర్వం నవ్వులో వుందని తెల్సు నాకు థియేటర్‌లోనికి వెళ్లాం. లతకు రెండు ప్రక్కలా కూర్చున్నాము.

సిన్మాను చూస్తున్నా అందులో లీనం అవటం కష్టంగా వుంది. నా ఆలోచనలు లత చుట్టూ తిరుగుతూ యూనివర్శిటీ జీవి తాన్ని గుర్తుకు తెస్తున్నాయ్.

* * *

లత బంగారు బొమ్మలా ఉండేది. స్టూడెంటు కుర్రాళ్ళు లత మాట కోసం కాచుకూర్చునేవాళ్ళు ఆ రెండేళ్ళూ లత అప్సరస యూనివర్శిటీకి. లత క్లాస్‌కి రాని నాడు హుషారు చచ్చిపోయినట్లుండేది. ప్రొఫెసర్ల మొహాల్లోనూ, డిజప్పాయింట్ కనపడేది ఇంట్రస్టుగా లెసన్ సాగేదికాదు.

నాకూ లతతో స్నేహం పెంచుకోవా లని ఉన్నా రిజర్వ్‌డ్‌గా వుండేవాడిని, అందమైన అమ్మాయిలతో మాట్లాడితే ప్రొఫెసర్లు భరించలేరు, ప్రాక్టికల్ మార్క్స్ తీసేస్తారు.అందుకనే రెండేళ్లూ నటించాను. నటనలో గొప్పవాడిననే విషయాన్ని నా మనస్సు గుర్తుకు తెస్తూ ఉండేది అప్పు డప్పుడూ

అమ్మాయిల గూర్చి కబుర్లకూ, కల్చె లర్ ప్రోగ్రామ్స్ వేషాలకూ సాయంకాలం ఆటలూ దూరంగా ఉండేవాడిని. ప్రొఫె సర్ల లిస్టులో మంచివాడిగానూ, పైకి వచ్చే జాతకుడిగానూ పేరు పడ్డాను. క్లాస్ వస్తూందని ముందే ఊహించాను.

జాలరిపేటలోని ఇంపోర్టెడ్ అమృతం



గూర్చి నాకు తెల్సనీ, సెక్స్ విషయం - జాలరిపేట స్వర్గం అనే అభిప్రాయం అనుభవం ద్వారా నాకు ఉందనీ తెలిస్తే, ప్రొఫెసర్లు థర్డ్ క్లాసిచ్చి బైటకు గెంటేసే వాళ్ళు.

రూమ్మేటుకు కూడా తెలీకుండా జాగ్రత్త పడేవాడిని. జాలరిపేటలో దిగిం జేసి, హాస్టలుకు వచ్చేసి, దుప్పటి ముసుగు పెట్టి, 'జ్వరం' అనేవాడిని.

పదిరోజుల కోమారు జ్వరం వచ్చి మార్నింగ్‌కల్లా తగ్గిపోవటం ఆశ్చర్యం రూమ్మేటుకు. బ్రతకటం తెలీని వెధవ అంతా తెలివుండే థర్డ్‌క్లాస్‌తో బైట కొచ్చేసి రోడ్డు మధ్యలో మందుని దిక్కులు చూస్తున్నాడు ఇప్పటికీ.

లత అనేది—

'జీవితం అంటే, పుస్తకాల్ని వీపుకు కట్టుకొని తిరగటం కాదు చాలా గమ్మత్తు ఉంది. బ్రతకటం నీకు తెలీదు.'


నవ్వి, అనుకునేవాడిని—

'జీవితం గూర్చి నాకు తెల్సినంతగా నీకు తెలీదు లతా! లైఫ్‌లో మంచి సెటిల్‌మెంట్‌కుగానీ, లేకపోతే బోడి పుస్తకాల్ని చూస్తానా నేను? నా మనస్సు లోని కోరిక నీకు రాక్షసత్వం లతా. నీచి పొద్దున నీ నడుం చుట్టూ చెయ్యేసి, గుండెలకు నిన్ను అదుముకొంటూ-గాలికి లేచే నీ ముంగురుల్ని చూడాలని వుంది నాకు, ఈ మాట నా మనస్సులోనే ఉన్నంత కాలం బుద్ధిమంతుడ్ని, నీకు

షంతుడ్ని నేను! పైకనేస్తే రోగ్‌నూ, శీలం లేని వాడ్ని.

మీ అందర్నీ నా కాళ్ళ క్రిందత్రొక్కే యటం నాకు తెల్సు. ప్రొపెసర్లను బుట్ట లలో కప్పేయటం తెలుసు! జీవితంలో నవ్వటం మాత్రం యిష్టం నాకు అందు కనే నటిస్తున్నాను.

—నాకంటే తెలివయిన చాలా మంది విక్క మొహాల్తో రిజల్ట్సు పేపర్లో చూస్తూ ఉంటే, మెరిసే కళ్ళ నవ్వుతో యూని




వర్సిటీ నుండి బైట కొచ్చేశాను,

• • •

లత భుజం నా భుజానికి తగుల్తూ వెచ్చ చేస్తోంది నన్ను, లతను ఓరగా చూశాను. సిన్మాలో లీనమై ఉంది. శరీరం లోని ఒంపులు కొట్టొచ్చినట్లూ కనపడుతూ లత అందాన్ని చాలా పెంచాయ్, బొమ్మలా నిండుగా వెలిగిపోతూంది లత

ఇంటర్వెల్ అయింది. బయటకొచ్చి కోలాలు త్రాగాం. సిగరెట్ కోసం రోడ్డు మీదకు వెళ్ళిరావటానికి అయిదు నిము షాలు పట్టింది. ఆ నిముషాలలో, లత కోసం ఆరాటం రాక్షసుడిలా నాలో పెరిగి పోతూంది.

లతతో వున్న ఆఫీసరంటే జెలసీగా ఉంది అతని మాటల్ని మించేసే పదును మాటలు మాట్లాడి లతను నా వైపు త్రిప్పుకోవాలి.

లత బాస్ ఇంగ్లీషులో మాట్లాడాడు-

'సారీ సర్, నాకు అర్జెంటు పనుంది. వెళుతున్నందుకు ఏమీ అనుకోకండి. లతకు కంపెనీకు మీరున్నారుగా, వెళుతు న్నాను'

లత తలూపింది ఇది నాకు మంచి అవకాశం. నేనూ తలూపాను.

మళ్ళీ కలుస్తానని చెప్పి, వెళ్ళిపో యాడు అతను.

లతా నేనూ లోనికి వెళ్ళి కూచున్నాం. లత చెయ్యి మీద చెయ్యి వేశాను. వెనక్కి-

తీసుకోకుండా అలానే చూస్తోంది. నాలో కరెంటు పుట్టుకొస్తూంది సెక్స్ కోసం శరీరం కలవరపడుతూంది సెక్స్ గుర్తుకు రాగానే, నేను మర్చిపోలేని చిన్నప్పటి విషయం గుర్తుకొస్తూ ఉంటుంది.

నేను సెవెన్త్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా తెలుగు మాష్టారంటే పిరికితనం మాకు రాక్షసుడిలా చూసేవాడు. దెయ్యములా నవ్వేవాడు ఆయన క్లాసు నలభై అయిదు నిముషాలూ భయం మాకు. కాంపోజిషన్ పుస్తకం యివ్వటం కోసం ఆయన ఇంటికి వెళ్ళాను. తలుపు దగ్గరకు వేసి ఉంది. బార్లా తెర్చేసి లోనికి అడుగు పెట్టి ఆశ్చర్యపడ్డాను.

—మాష్టారుగార్ని ఆయన పెళ్లాం కొడుతూంది నన్ను చూసి ఇద్దరూ సిగ్గుపడ్డారు వారి పెళ్లాం లోనికి వెళ్ళిపోయింది. నాకు మాష్టారు భయపడుతున్నారు వారి పెళ్లాంగారు నా మనస్సులో మాష్టారుగారిగూర్చిన పిరికితనాన్నే బైటకు లాగేసి, రోడ్డుమీదకు విసిరేసింది. మాష్టారు కంగారుపడ్తున్నారు.

తర్వాత అన్నారు—

'ఒరేయ్! నా పెళ్లానికి నేనంటే యిష్టంరా భయం కూడానూ! నేను దాన్ని కొట్టటం కోసం వచ్చి అది నన్ను కొట్టటం సెక్స్. పెళ్లాంతో దెబ్బలు తినేసి వాటేసుకుని పడుకుంటే ఉందే థ్రిల్ లాక్స్ కరేస్సెతో సమానం,'

నవ్వేను!

'నువ్వు కుర్రవాడివి. యీ విషయమెందుకుగానీ ఎవరితోనూ చెప్పకేం?'

మాష్టారి జుత్తు నా చేతుల్లో వుంది. పిల్లిలా చూస్తున్నాడు రహస్యాన్ని భద్రంగా నా హృదయంలోనే ఉంచుకొన్నందుకు ప్రతిఫలంగా రెండేళ్లు తెలుగులో ఫస్టు నేను.

—లత చేతిమీద నా చెయ్యి అలాగే ఉంది లత కళ్ళల్లో మెరుపు కనబడుతూంది. నేనంటే యిష్టంగా ఉంది ఉంటుంది. లతను గెల్చేయాలి!

రోడ్డు మీద కొచ్చి మంచున్నాం

లతను అడిగాను—

'మోతీలో మీల్స్ తీసుకుందామా?'

---

మంత్రిగారి దర్శనార్థం ఒక గుంపు వొచ్చింది సెక్రటరీ వొచ్చి "మిమ్మల్ని చూసేందుకు ఒక తండా రాజకీయ బాధితులు వొచ్చారు సార్!" అన్నాడు.

మంత్రిగారు కిటికీలోంచి చూసి "రాజకీయ బాధితులా! ఇంతమందా! వీళ్ళ పేర్లుకూడా మనం విని ఉండలేదే!" అన్నారు.

"వీళ్ళంతా కొత్త రాజకీయ బాధితులు సార్! తమ రాజకీయాలు వీళ్ళను తెగ బాధిస్తున్నాయట!" అన్నాడు సెక్రటరీ!

'నీ యిష్టం!'

నడుస్తున్నాం. ఆకాశంవంక చూశాను. నక్షత్రాలు మెరుస్తున్నాయి మేఘాల జాడ తెలీకుండా ఉంది.

లత నా ప్రక్కన ఉంది. ఇపుడు వర్షం పడితే బాగుండును. వర్షం, పిల్లా, పలీ-వంటరి ఆడదాన్ని గెలవటానికి మొగాడికి పనికివచ్చే ఆ యుధాలు 'వెధవ వర్షం! కురవడం లేదేం!

ఫోంచేస్తూ ఉండగా అడిగింది.

'పెళ్ళయిందా మీకు?

నా ప్లాన్ సక్సస్ చెయ్యాలి.

'ఇంకా కాలేదు. మీలాంటి అందమైన అమ్మాయి దొరకాలి కదా నాకు?'

నవ్వింది. సొట్ట బుగ్గలు!

'మరి మీ విషయం?'

నా కళ్ళల్లోకి చూసి తలొంచుకుంది

'చెప్పాల్సింది చాలా ఉంది. మా ప్లాట్‌కు వెళ్ళిం తర్వాత, తీరుబడిగా చెప్తాను.'

నా అదృష్టం ఇపుడు నా మాటల్లో ఉంది. జాగ్రత్తగా మాట్లాడి-ట్రాప్‌లో పడేయాలి

బైఠకొొచ్చి నంచున్న తర్వాత అన్నాను—

'టాక్సీలో వెళదామా?'

'చాలా దగ్గరే-నడిచి వెళదాం.'

ఆకాశం వంక ఆశగా చూశాను.

వర్షానికి బుద్ధిలేదు. ఖరీదు నిముషాల్ని తన అమృతం జల్లుతో తడిపేసి లతలో ఎక్సైట్‌మెంట్‌ను తెస్తే ఎంత బాగుండును?

—లతతో నడుస్తూంటే వర్షంలోని సురేఖ బరువుగా వుంది. తప్పుగా ప్రవర్తిస్తూ నా వైవాహిక జీవితాన్ని ఖూనీ చేస్తున్నాను కానీ నాలోని రాక్షసుడికి శాంతి జరగాలి. వాడు నన్ను ఆట పట్టిస్తున్నాడు.

'ఏమిటీ ఆలోచిస్తున్నావ్?'

'ఏం లేదు' నా మాటల్లో తొణుకుదల బైటపడుతుందని భయం అందుకనే పొడి మాటలు.

త్రీస్టెయిర్స్ బిల్డింగ్ ముందు ఆగి, 'ఇందులోనే ప్లాట్' అంది. నవ్వాను.

గది తలుపు తెరిచి స్విచ్ నొక్కింది. మెర్క్యురీ బల్బు వెన్నెల కాంతి నిస్తూంది. గది బాగుంది.

డబుల్ కాట్ మంచం గదికి మూలగా ఉంది. అది నాకు అర్ధం కాని ప్రశ్న! ఖరీదుగల వస్తువులు చాలా ఉన్నాయ్. లత బ్రతుకు కొంచెంగా అర్థం అవుతూంది. నాకు చాలా సుఖవు ఏర్పడింది.

సోఫాలో కూర్చున్నాను. లత రెండో గదిలోనికి వెళ్ళింది. లేచి మంచొని కిటికీ తెరిచాను. ఆకాశం వంక తలెత్తిచూశాను. వర్షం జాడ తెలీకుండా వుంది. టైం గడుస్తూంది. సెకన్ల ముల్లు నిముషాల ముల్లులా తిరుగుతున్నట్లుగా ఉంది.

లత రెండు చేతుల్లోనూ రెండు కప్పులతో వచ్చింది. కూర్చున్నాను. తనూ

వచ్చి నా ప్రక్కగా కూర్చుంది ఓ కప్పు అందుకుంటూ లత చేతి వ్రేళ్ళను తాకాను నవ్వింది. లత ఉల్లిపొరలాంటి దుస్తులలో ఉంది. లత అందం పూర్తిగా పిచ్చిగా ఉంది నాకు. లత మొహంమీదకు వంగాను ప్రక్కకు తప్పుకూంది. నవ్వుతూ 'కాఫీ తాగు, అల్లరి చెయ్యకుండా.' అంది.

నవ్వుతూంది యింకా. నేనూ నవ్వి కాఫీని సిప్ చేస్తూ, కళ్లార్పకుండా చూస్తున్నాను లత వంక

లత మాట్లాడింది—

'నాలో చదువు నాలో విజ్ఞానంతోబాటూ అహంభావాన్ని పెంచేసింది నాలో. నా అందం నాలో గర్వాన్ని పెంచి నాశనం చేసింది నన్ను.'

వింటున్నాను.

'నాకు జరిగిన పెళ్ళి కలలా అన్పిస్తూంది ఇప్పటికీ. భర్తగార్ని తిట్టకూడదు గానీ-అంతకంటే కసి నాలో దెయ్యంలా పెరిగిపోయింది. నాకూ కోరికలుంటాయనీ, నా వ్యక్తిత్వం అంటే నాకు చాలా యిష్టమనీ తెల్సికూడా నన్ను యంత్రంలా చూసేవాడు నా అందం భయం ఆయనకు కొంతకాలం నిరీక్షణ, నాలో జుగుప్సనీ క్రోధాన్నీ పెంచిందిగానీ-ఆయన వద్ద తులకు యిమిడి పోలేదు నేను. చివరికి ఓర్పు నశించి తన్ని తగలేశాను అంటే - మీకూ నాకూ చాలా దూరం మన జీవితాలు రెండు దార్లవి' అని చెప్పేసి వచ్చేశాను.

లత మొగుడ్ని వదిలేసి వచ్చేసిన ఆడది నాలోని రాక్షసుడికి చెప్పాను. 'గెలుపు నీదే డియర్'

'నేను చేసింది తప్పుడు పని అనిపిస్తూంది ఇపుడు నేనే చేతుల్తో నన్ను బైటకు గెంటేసుకున్నాను బాధపడి లాభం ఏమిటీ యిప్పుడు?'

లతకు దగ్గరగా జరిగాను భుజం మీద చెయ్యి వేశాను తలొంచుకుంది. లతను దగ్గరకు తీసుకుంటున్నాను. తలెత్తి నా వంక చూసింది

"ఒకరికి అమృతప్రాయమైనది యింకొకరికి విషతుల్యము కావచ్చును."

—లూక్రిషియస్.

'పెళ్ళి చేసుకుంటావా నన్ను?'

లత మాట్లాడిన మాట వణుకుగా వుంది నాకు. నా చెయ్యి లత భుజం మీద వణుకుతూంది. దూరంగా జరిగిన లత కళ్ళ వంక బెదురుగా చూశాను. లత కళ్ళల్లోని తీక్షణత, నన్ను మాడ్చివెయ్యదు కదా అన్పిస్తూంది. దోషిలా తలొంచుకున్నాను.

'నీకు నేనూ యీ రాత్రికి కావాలంటే, నా పాతి వ్రత్యంతో పని లేదు గానీ నీకు, జీవితాంతం నీ పెళ్ళాంగా నన్ను ఊహించుకొమ్మంటే, పాతి వ్రత్యం అడ్డొచ్చి భయపెడ్తూంది కదూ నిన్ను?'

'నీ కేం, బరితెగించిన దానివి.'

లత నన్నే వింటూంటే, పిచ్చెక్క-లేదు గదా అన్పించింది.

'నీ చదువూ, సంస్కారం, ఖరీదు బట్టల వెనక మోసం ఉంది నీ మనస్సు నీ వయస్సంత ఎదిగి, పరిపూర్ణత చెందా లంటే, నీ జీవితం చాలదు. ఒంటరిగా కనపడ్డ ఆడదాన్ని పువ్వులా నలిపేసి, కోరికను తీర్చేసుకొని, రోడ్డు మీదకు అడుగు పెట్టాలనే నీ ఆలోచనను అరణ్యా ల్లోనికి గెంటేస్తే గానీ-నువ్వు మనిషివి కాలేవు!''

నాలో ఉద్రేకం, కోపం, సెక్స్ కోసం మాటలు పడాలంటే తల వొంపుగా ఉంది. చెడిన ఆడదీ నా వ్యక్తిత్వాన్ని వెక్కిరిస్తూ వుంటే, కోపంగా ఉంది!

'షటప్.'

'ఏం మహానుభావా! కోపం కూడా తెల్సా నీకు? నిన్ను బైటకు గెంటేసి తలు పేసుకో గలను కానీ, నువ్వు తెల్సుకో వాల్సిన నిజం-నా అభిప్రాయాన్ని చంపే నిజ నిజం వొకటుంది,?''

లత మాట అర్థం కాకుండా ఉంది.

టేబిల్ సొరుగు తీసి, ఇన్లండ్ ఉత్త రాన్ని నా చేతుల్లో పెట్టి, నవ్వుతూ చూస్తోంది.

ఉత్తరం నా మీద పోటీ పడ్తూంది.శరీ రం వణుకుగా ఉంది ఖర్చీఫ్‌తో మొహాన్ని అద్దుకొని, మళ్ళీ చదివాను-

లతా-

నా పెళ్ళికి కూడా వచ్చే తీరిక లేదు కదూ నీకు? నిజంగా నా మొగుడ్ని చూస్తే యీర్ష్య పడతావే నువ్వు. అంత మంచి హృదయం కలవాడినీ, సంస్కార వంతుడ్ని,నా భర్తగా పొందటంనాఅదృష్టం. నా మొగుడ్ని గూర్చి గొప్పలు చెప్పకో వటం కాదు గానీ-ఆయన హృదయం నిండా నేనే ఉన్నానే.నేను దేవతను వారికి. అంత కంటే స్త్రీకి కావాల్సిన సుఖం, గౌరవం ఏమున్నాయంటావ్? నాకు దేవుడు నా భర్త. అన్నట్లు.


తొందర్లోయిల్లు దొరగ్గానే- వారు వచ్చి తీసుకు వచ్చేస్తారు. నిన్ను కల్సినపుడు నా మాటల్లో వారిని గూర్చి చెప్పాల్సింది చాలా ఉంది.

తొందర్లో కలుద్దాం! అన్నయ్యగార్కి-నమస్కృతులు!

సురేఖ

నా ఆలోచనలు గజిబిజిగా ఉన్నాయ్. లతను చూడాలంటే సిగ్గుగా ఉంది. తన స్నేహితురాలు యీ నగరంలోనే ఉన్నట్లూ, పేరు లత అనీ-సురేఖ మాట మాత్రంగా నాతో అని వుంటే, ఇంతటి క్లిష్ట మైన పరిస్థితులలో ఇరుక్కు-నే వాడిని కాదు. డ్రాప్ వన్నేసి, నా అసలు రంగును కని పెట్టేసింది లత. తన తెలివితో- వెధవను చేసేసింది నన్ను!

'నువ్వూ, అర్ధిపరీ మొగాడివేననీ దేవు డివి కాదనీ, నీలోనూ బలహీనతలు ఉన్నాయనీ, నీ పెళ్ళాం గారికి ఉత్తరం వ్రాస్తావా మరి?'




మాటలతో హింసిస్తోంది. నా ఆత్మను తన చేతుల్లో ఇరికించుకొని ఆడిస్తోంది. నేను చేసిన పొరపాటు పనికి మానసికంగా చావాల్సిందే. సురేఖ మొహాన్ని ఎలా చూడగలను నేను? నా బుర్రలోని ప్రశ్నలు నాకు పిచ్చి పట్టించినా బాగుండును!

క్షమించమని లతను ప్రాధేయపడితే?

నాలో చైతన్యం లేదు. నా గుండెలలో మరో గర్వం లేదు. నా మొహంలో విజయాతీ చూపులు లేవు.

లత చెప్తోంది.

"సురేఖా నేనూ చిన్నప్పటి నుండి మంచి స్నేహితులం. నాలో తెలివుంటే. అమాయకత్వం మనసు దానికుంది జీవితంలో, రోజుల్ని ఎలా గడిపేస్తుందన్న ప్రశ్నే బాధించేది నన్ను. నువ్వు మొగుడిగా రంగం మీదకు ప్రవేశించావని తెల్సి ఎంతగా ఆనందించానో తెల్సా? నువు, యూనివర్సిటీ జీవితం రెండేళ్ళూ ఒక తప్పు కూడా చేయకుండా, నీ వ్యక్తిత్వానికి పసను పెట్టేసి.మా అందరి దగ్గరా మంచి పేరును సంపాదించుకున్న నువ్వు, సురేఖ భర్తవి. సురేఖ అదృష్టవంతురాలు'

నా మనస్సు సిగ్గు పడుతూంది.

'సురేఖ ఉత్తరం చూసి ఈర్ష్య పడలేదు గానీ, దాని జీవితం రంగుల కలలా

ఉన్నందుకు సంతోషించాను. కాఫీ, దుర్మార్గుడివి. నా చక్కటి సంతోషాన్ని చంపేసావ్!

లేచి నుంచున్నాను. నా చేతులు పట్టుకొని ప్రాధేయ పడ్తూంది-

'మా సురేఖ అమాయ కత్వాన్ని అలుసుగా తీసుకొని అన్యాయం చెయ్యకేం దాన్ని?'

లత మంచి తనం నా బలహీతల్ని నాలోంచి పెళ్లగించి లాగేస్తోంది

లత అంది-

'రామం! మీ గూర్చి మా వారికి చాలా గొప్పలు చెప్పేదాన్ని. నువ్వు పై మెట్టులో ఉన్నట్లూ, వీళ్ళంతా క్రింద మెట్టులో ఉన్నట్లూ మాట్లాడేసి నవ్వేసే దాన్ని. ఆయన ఒప్పుకునే వారు కాదు. తను మొగవారు కాబట్టి, మొగవాడిలో ఉండే బలహీనతలు తనకు తెల్సనీ, నా అభిప్రాయం మార్చేసుకోమని, చెప్తువుండే వాళ్ళు. నేను నవ్వేసే దాన్ని ఆయనకు కంపరంగా ఉండేది.'

లత పన్నిన ట్రాప్‌ను వింటున్నాను

'యీ రోజు నువ్వు కనపడగానే, నిన్ను చూపించి చెప్పాను. వెంటనే ప్లాన్ వేశారు. తన మాటను నిరూపిస్తానన్నారు. వొప్పు కున్నాను'

'ఎలా నటించాను రామం, నేను?

నటించటంలో గొప్పవాడి ననే నా ఆలోచనకు లత నటన తినేసింది. లతకు సారీ చెప్దామని ఉంది. కానీ, నా కంఠం నా మాటల్ని నొక్కేస్తోంది.

'కూర్చో రామం, కాఫీ త్రాగి వెళుదువు గాని!'

లతను అనుమానించాను. తప్పుడుగా ఊహించానని ఆయినా, తన దయను నా మీద చూపిస్తోంది. లత అతిధ్యానికి నేను ఎలా తగుదునని నా మనస్సుకు చెప్పుకోను?

నా కళ్ళలో నీళ్ళు గిర్రున తిరుగుతున్నాయ్‌నాలో దుఃఖం. అతికష్టం మీద మాట్లాడాను-

'యీ రోజు నా జీవితంలో మలుపు. నాలోని రాక్షసుడిని చంపేసినందుకు నీకు ఋణపడి ఉంటున్నాను. నీకు క్షమాపణ ఎలా చెప్పాలో అర్ధంకాకుండా ఉంది'

నవ్వుతూ చూసింది లత. ఆ చూపులో ఆప్యాయత ఉంది. క్షమించానన్న మాట ఉంది. నా మీద జాలీ ఉంది!

వెళుతున్నానని చెప్పి, గది బైట కొచ్చాను. లత కూడా వచ్చి తలుపు దగ్గర నుంచొని చూస్తూంది నన్ను. మెట్లు దిగి క్రింద కొచ్చాను.

వర్షం!

వర్షంలో రోడ్డు పిరికి వాడి మనస్సులా చీకటిగా ఉంది. నడుస్తున్నాను. వర్షంలో తడిసి పోతున్నాను. వర్షం నీళ్లు చల్లగా తగులుతూ ఉంటే, చలిలో వొణికి పోతున్నాను. అంత చలిలోనూ, నాలో దుఃఖం నా కళ్ళవెంట కారే నీటిని చేతి వ్రేలితో తుడిచేసి, 'క్షమించు సురేఖ' అను

కున్నాను!

-యీ రోజు కుర్సిన వర్షం, నా రంగును బైట పెట్టేసి, నాలోని రాక్షసుడిని బైటకు గెంటేసి, మనిషిని ఆస్థానంలో ప్రతిష్టించింది. నా నటనా, నా గర్వం నన్ను అధం పాతాళానికి త్రొక్కేస్తూ నన్ను చెడగొట్టేస్తూంటే, వర్షం నన్ను పాతాళంలో స్థిరపడకుండా కాపాడింది

యివ్వాళ వర్షం లేకుండా ఉంటే-

పింప్రేలో, విరల్ గడలో, వాడి మిలటరీ రమ్మును తాగుతూ, ప్లాష్ ఆడేస్తూ, నా నటనకూ, గర్వానికి పదును పెట్టేసుకుంటూ రోజుల్ని నెట్టేస్తూ నరకం బ్రతుకును రుచి చూస్తూనే ఉండే వాడిని.

-వర్షంలో తడిసిపోతూనకుస్తున్నాను. మంచి మిత్రుని స్నేహం మాటల్లా-వర్షం చినుకులు నన్ను తడిపేస్తూ, నా మనస్సును తేలిక పరుస్తూంది.

తలెత్తి ఆకాశం వంక చూశాను. వర్షం నీళ్ళు నా కంటి రెప్పల మీద పడుతూంటే కళ్ళు మూసుకొని నిండు మనస్సుతో, ఆనందంతో అనుకొన్నాను-

'థాంక్స్ టుసిరైన్ ఫర్ సేవింగ్ మి ఫ్రందిడూమ్!' ✱

---

## యుద్ధమూ—శాంతీ

ఇద్దరు సోల్జర్లు ముసుగులు తన్ని ఆకాశంలోని నక్షత్రాలకేసి చూస్తూ పడుకున్నారు

'ఈ యెకవ సైన్యంలోకి నువ్వెలా జొరబడ్డావు గురూ?' అన్నాడొకడు పక్కవాడితో

'ఏముందీ, నాకా పెళ్ళికాలేదు బావర బందీరేవు యుద్ధమంటే సర్దాపుట్టింది. అంతే చేరిపోయేను మరి నువ్వో సుబ్బారావూ' సుబ్బారావు ఒకసారి దీర్ఘంగా నిట్టూర్చి ఇలా అన్నాడు నాకు పెళ్ళి అయింది. భార్యా రత్నం వుంది శాంతి అంటే వాకభిమానం. అందుకే సైన్యంలో చేరిపోయేను.'

సౌందర్యము మరియు తాజాదనపు భావన సింథాల్ సబ్బుతో






రెండ విధములుగా ఎనిచేసే సి థాల్ ఎబ్బుతో
సి థాల్ లో ప్రప చములో
కెల్ల ఎంతో బాగుగా పనిచేసే క్రిమినాశిని జి 11
(హెక్సాక్లోరోఫెన్) ఉంది
జి 11 గల సి థాల్ మాత్రమే
మిమ్మల్ని అందముగా
తాజాగా ఉంచగలదు

**సింథాల్ నిజంగా దుర్గంధ నివారిణి సబ్బు**

Interpub/ GS/20A TL

# చిన్న కథ

ఇది బొత్తిగా చిన్న కథేం కాదు

ఆ కప్టేసిన కుళాయి దగ్గర కూర్చుని ధారాపాతంగా ఏడుస్తూన్న పధ్నాలుగేళ్ళ కుర్రాడ్ని ఇంట్లోకి పిలిచి - వాడి కథ అడిగినప్పుడు వాడు చెప్పిందొక చిన్న కథ వాడిపేరు చిన్న కనక వాడి కథంతా ఒక చిన్న కథ.

• • •

వాడి పేరు చిన్న పాతిక మైళ్ళ దూరంలో ఏదో పల్లెటూరు నుండి పట్నం వాడొచ్చారు. తల్లి లేదు. సవతి తల్లి పెంపకం. తండ్రి వృత్తి దారి దోపిడి. చిన్నని వృత్తిలో తర్ఫీదు చెయ్యడానికి పదేళ్ళప్పటి నుండి తనతో సాయం తీసి కేళ్ళేవాడట. కానీ చిన్న దారేపోయేవాళ్ళకే సాయం అయ్యాడు కానీ, దారి దోపిడికి సాయం కాలేకపోయాడు ఈ సంగతి సవతి తల్లికి తెలిసి ఆ యిల్లాలు చాలా బాధించింది పిల్లని. చావగొట్టేసిందట.

"ఊళ్ళో బిచ్చం అడుక్కో. అడివిలో కర్రపుల్లలు, కాయగూరలు పట్టుకురా. అదయినా చేసి ఏదో తెచ్చుకో ఏం తెచ్చు కుంటే అదే తింటావు ఏం లేకపోతే పస్తులుంటావు" అని బోధపడే భాషలో కొడుక్కి నచ్చచెప్పిందిట.

పారేనని తలూపాడు చిన్న.

చిన్నకి దారి దోపిడీకలంటే అడుక్కో వడమే సుళువనిపించింది. ఎందుకంటే, వాడి గుండెలో చిన్న కోరిక వుండి పోయిందిట. చదువుకోవడం! చదువుకుని గొప్పవాడు కావడం. గొప్పవాడై తన వూళ్ళో చదువు చెప్పే బడి పంతులంత గొప్పవాడు కావడం!

బిచ్చం నెపంతో ఈ కోరిక తీర్చుకునే అవకాశం కలిగింది చిన్నకు. పగలంతా దొంగ చాటుగా బడికి పోయేవాడు. పక్క వాడి పలక, బలపాలు వాడుకునేవాడు. కాకపోతే ఇసకలో అక్షరాలు దిద్దుకునే వాడు.

అయ్యవారు వీడి అవస్థ చూసి జాలి పడేవాకా అలా సాగించిన తరవాత అయ్య వారు వీడి అవస్థ చూసి జాలిపడి, వాడి కొక పాత పుస్తకం, పలక, బలపం యిప్పించారు హాయిగా చదువుకుని బడి విడిచిం తరువాత బిచ్చానికి బయలుదేరి చీకటి పడేవేళకి చేతులూపుకుని ఇంటికి పోయేవాడు.

"ఏం తేలేదేం!" అని అడిగితే "ఎవరూ వెయ్యలే" దని సగం నిజం చెప్పేవాడు "అయితే అలా పడివావు" అని కసురుకుంటే అలాగే సుఖంగా పడి అభోజనం నిద్రపోయేవాడు.

గణేశశాస్త్రి

మర్నాడు పొద్దున్న జోలి పట్టుకుని బడికి తయారు.

అలా కొన్ని నెలలు మాత్రం గడి పారట.

కానీ ఒక దుర్ముహూర్తాన తండ్రికి పట్టుబడిపోయాడు బడిలో అంతే! అత గాడు బడినుండి గుడిసె దాకా పందిని ఈడిచినట్టు వీధిలో బర బరా ఈడుచు కెళ్ళాడు చిన్నన, గుడిసెకి తీసుకెళ్ళి ఒళ్ళంతా కట్లుదేరిపోయినట్లు బాదాడు. భార్య కూడా ఏదో కాస్త మొగుడికి చెయ్యి సాయం చేసింది పాపం ఇంకా వాడి వీపు మీద తొడమీద తట్లు కనిపిస్తున్నాయి. నాకు చూపించి మళ్లా ఏడిచాడు.

అలా వాడ్ని చావగొట్టి తిండి తిప్పలు లేకుండా కాళ్ళు చేతులు కట్టేసి నాలుగు రోజులు పడేసి "మరి చదవను" అని మరిడమ్మ మీద ప్రమాణం చేసిందాకా గంజి పోసారు కారట.

పోసింతరవాత తాగేసి తిన్నగా అయ్య్యవారి ఇంటికెళ్ళి జరిగిన సంగతంతా చెప్పుకుని ఏడిచాడు చిన్న అప్పుడు అయ్యవారు చిన్నకొక చిన్న వుపాయం చెప్పారు

పట్నంలో బీద పిల్లకి ఊరికే చదువు చెప్పే బళ్ళు వున్నాయని, అతను అక్కడ చదవుకుని ఇంతవాడయాడనీ ఏదయినా పని చేసుకోవాలన్నా చేతుల నిండా పట్నంలో పని దొరుకుతుందనీ-వయసుకి తగ్గ పనే దొరుకుతుందనీ అందువల్ల వెంటనే పట్నం పారిపొమ్మనీ సలహా యిచ్చాడతను,

అది బావుందనిపించింది చిన్నకి. ఇక్కడ తల్లిదండ్రుల బాధ తప్పుతుంది. హాయిగా చదువుకోవటం కూడా జరుగుతుందని సంబరపడ్డాడు.

ఒక లక్ష్మీవారం వేకువజామున-అడవి కర్రలు పట్నంలో అమ్మడానికి ఆ వూరి నుండి బయలుదేరిన మురాతో జారుకుని చేరుకున్నాడిక్కడికి

* * *

'మరి ఏడుపెందుకు?' అడిగాన్నేను.

"పని దొరకలేదు. చదువూ దొరక లేదు" అన్నాడు.

"అయితే మీ వూరు పోతావా?"

"ఆఁ. ఇదుగో ఈ ఎదురు మర్రిచెట్టు దగ్గరే మా వూరి జనంతో విడిపోయాను. ఎంత చూసినా ఒక్కడూ కనిపించలేదు' అన్నాడు ఏడుపు మొహం పెట్టి.

"మా యింట్లో వుండిపోతావా?" అనడిగాను.

అది విని వాడి ముఖం అన్నంతలో మహా వికసించిపోయింది.

* * *

అలా వుండిపోయాడు మా యింట్లో చిన్న.

ప్రతి క్షణం, ప్రతిక్షణం చదువు! అంత చిన్న వయసులో, అంత ప్రతికూలమైన వాతావరణంలో చిన్నకి చదువుమీద ఎందుకు యిలా యింత శ్రద్ధ పట్టిందో నాకు బోధపడలేదు. అక్షరం ముక్క కని



ంచటం తిడవు ఆవురావురుమని మీద
దేవాడు అన్ని బాషలకీ ఎగబడేవాడు
అనుక్షణం అదే ధ్యాసలో వుండేవాడు.

పోతే యింట్లో చెప్పిన పని నిమషాల
మద చేసుకుపోయేవాడు కూడా! చాలా
త్రంగా చేసేవాడు వాడి చదువు మీద
ఆసక్తిని చూసి ఎక్కువ పనులేవీ పురమా
యించేది కాదు అమ్మ రోజుకొకమారు
జారుకు మాత్రం వెళ్ళి కూరగాయలు
తెచ్చేవాడు పల్లెటూరివాడేమో, కూర
గాయల ఎంపిక మహా ఘనంగా చేస్తాడని
మా అమ్మ ప్రత్యేకించి వాడ్ని బజారుకి
పంపించేది మిగతా సమయమంతా చదువు,
చదువు! చదువు! వాడ్ని చూసి మాతమ్ముల
సిగ్గు తెచ్చుకున్నారు

మా అమ్మకి వాడు లేనిదే క్షణం
తోచదు.

నాన్నగారు ఇంటి కొచ్చిన ప్రతివాళ్ళ
తోనూ చిన్న' గూర్చి చెప్పి ముచ్చటపడి
పోతూంటే, విన్నవాళ్ళు కూడా విస్తుపోయే

వారు.

మాతోనే భోజనం చేసేవాడు. ఎప్పు డైనా సినిమాకి బయల్దేరితే మాతో వచ్చే వాడు. బడికి మాతోనే మా కార్లోనే వెళ్ళి వచ్చేవాడు. గాని మాకంటే ఆలస్యంగా నిద్రపోయేవాడు చదువుకుని మాకంటే ముందుగా నిద్రలేచేవాడు చదువుకని!- అందువల్ల వాడికోసం వేరుగా గదికూడా కొన్నాళ్ళకి ఏర్పాటు చేశారు నాన్నగారు.

పాంటీచి ఇసక దిమ్మలమీద కూర్చుని పసిపిల్లలు ఐస్క్రీమ్ తినేంత ప్రియంగా, ఆదరా బాదరాగా, అవిరామంగా చదువు కునేవాడు. మరో ఘడియకి ఐస్క్రీం కరిగి నీరై పోతుందేమో, తన భాగ్యం కొల్ల గొట్ట బడుతుందేమో అన్నంత ఆత్రుత కనపరిచేవాడు చిన్న.

* * *

స్టీల్ ప్లేంటు గొడవలు జరుగుతున్న రోజులు

దగ్గర్లో దుకాణాలన్నీ మూసేసినందు వల్ల పాపం పెద్దబజారుకెళ్ళాడేమో చాలా ఆలస్యంగా తిరిగొచ్చాడు చిన్న. పొద్దు పోయింది. దీపాలుకూడా పెట్టేశారు.ఎందు కింత ఆలస్యమైందా అని కంగారుపడు తూండగా తిరిగొచ్చాడు జుత్తు చెరి, బట్టలు నలిగి, ముఖం మ్లానంగా-అస్తవ్య స్తంగా వుంది వాలకం.

"ఏం అలా వున్నావు?" నేనడిగాను.

జవాబివ్వకుండా మౌనంగా తన గది లోకి పోయాడు. నేను అర్ధంకాక అమ్మ వైపు చూశాను. అమ్మ ఆలోచించి ఓరు నవ్వు నవ్వింది.

వాళ్ళ వూరివాళ్ళు కనిపించివుంటారు" అంది అమ్మ.

"అయితే?"

"చిన్న పిల్లాడు కదరా? తనవాళ్ళ మీదకి ధ్యాస మళ్ళిందేమో పోనీలే వాడ్ని మరేం ప్రశ్నలు వెయ్యక," అని. చిన్న తెచ్చిన కూరగాయల సంచితో లోప లికి పోయింది

"నాకు భయం వేసింది! వెళ్ళిపోవా లనుందా చిన్నకి?'

చిన్న పోతే ఇల్లంతా చిన్నబోతుంది!

ఆ రాత్రి భోజనం చెయ్యకుండానే నిద్రపోయాడు చిన్న! చదువుకున్నట్టు కూడా కనిపించలేదు.

మర్నాడు లాలనగా చేరబిలిచి "మీ వూరు పోతావా?' అని అమ్మ అడిగితే, తలమీద నిప్పులవానకురిసినంత భయంతో మంచుగడ్డ సగిలినంత ఉనికిపాటుతో అడ్డంగా వూపాడు తల!

"మరెందుకలా వున్నావు? మీ వూరి వాళ్ళు కనిపించారా?" అడిగాను.

"ఔను." అన్నట్టు తలూపాడు.

"పోనీ ఒకమారు వెళ్ళి తిరిగొస్తావా"" అమ్మ అడిగింది

మళ్లా ఇందాకట్లాగా తల వూపి, హిస్టె రిక్‌గా "నన్నెక్కడికి పంపేయ్యకండి. నేనెక్కడికిపోను. నేను పోను.' అంటూ భోరుమని ఏడిచేసాను చిన్న.

అప్పటి నుండీ బజారుకు పంపడం మానేసాము

* * *

మరో నాలుగైదు రోజుల్లో తిరిగేశాడు చిన్న. వాడి చదువు, వ్యవహారాలు ఎప్పట్లాగా సాగిపోతున్నాయి నా మనసులో వాన వెలిసినంతయింది.

* * *

మరోమారు పెన్ను కొనమని మళ్ళా పెద్దబజారుకే పంపవలసి వచ్చింది వాడ్ని. పది నిమషాల్లో రమ్మని రెట్టించి చెప్పి పంపాను ఎందుకో ముందు సంకోచించాడు వెళ్ళడానికి గానీ నా అవసరం చూసి తప్పనిసరిగా బయలుదేరాడు.

తిరిగి రాబోయే సరికి రాత్రి తొమ్మిది దాటి పోయింది,

నేను ముందు కంగారు పడ్డాను, ఏం జరిగిందోనని.

నాన్నగారు కూడా వూర్లో లేరు. కేంపు వెళ్ళారు. పొద్దుట వెళ్ళినవాడు రాత్రి దాకా రాకపోయే సరికి పోలీసు రిపోర్టు ఇవ్వాలనుకుని బయలు దేరుతుండగా తిరిగొచ్చాడు చిన్న.

ఈ రోజు కూడా వాడి వాలకం ఇంతకు ముందుకంటే భీభత్సంగా వుంది. బట్టలు చిరిగిపోయి, ఒళ్ళంతా మట్టి కొట్టుకు పోయింది. నోటిలోంచి రక్తం పెదాల మీద నుండి జీరకట్టి ఎండిపోయింది.

నాకు భయం వేసింది.

"ఏమైయిందిరా?" అన్నాను ఎదురు వెళ్ళి

చాలా హడావుడిగా, కంగారుగా, ఆతని చిరునవ్వుతో ఆందోళన దాచే ప్రయత్నం సహజత్వంకోసంచేసి, 'కారు కింద పడ్డాను బతికి బయట పడ్డాను' అని చెప్పాడు

పరధ్యానంగా ఎప్పుడూ రోడ్ల మీద నడవడు చిన్న, గాని ఆ రోజున ఏమయింది వాడికి?

"పెన్ను కోసం మీరిచ్చిన పదిరూపా

---

చక్కటి శీలము విలువ నెఱిగించుటయే విద్య యొక్క ప్రధానోద్దేశ్యము "

—స్పెన్సర్.

---

యల నోటు ఎటో తుల్లిపోయి పోయింది." అడక్కుండానే చెప్పాడు.

"సరిలే. ఫరవాలేదు. నువ్వు పోయి అన్నం తిను." అన్నాను.

ఆకలిగా లేదు. అంటూ తిన్నగా వాడి గదిలోకి పోయి తలుపు గెడపెట్టుకున్నాడు. వెళ్ళి తలుపు దగ్గర నిలబడ్డాను. వెక్కి వెక్కి ఏడవడం వినిపించింది బైటకి.

మళ్ళా ఎవరో తన వూరి వాళ్ళు బజార్లో కనిపించి వుంటారు వాడికి. ఆలోచనలు అటు పోయాయేమో! అందుకే పాపం కారు గుద్దేంది లేకపోతే అలా జరగదు. పాపం, ఏడుస్తున్నాడని జాలే

పెంది. మాకు చేతనైన ఊహాగానాలు మేము చేసి, ఇక వాడ్ని చచ్చినా ఎలాంటి పరిస్థితుల్లోనూ బైటకి పంపరాదని తీర్మా నించుకున్నాం.

*   *   *

ఆ రోజే రాత్రి పదకొండు కాబో తోంది.

అందరూ నిద్రపోతున్నారు,

తలుపుతీసిన అలికిడికి కిందికి చూశాను. నా గదిలో లైటు చూసి గభాల్న చిన్న లోపనికి తిరిగి పోబోయడు. గానీ, ఏమను కున్నాడో, తిన్నగా వరండాలో కూజా వంపుకని మంచినీళ్ళు తాగి—ఆక్కణ్ణించి మెట్లెక్కి మేడమీదికి రాసాగాడు.

వాడు చేరుకునే లోపున నా ఆలోచన మళ్ళా నన్ను కంగారు పెట్టాయి. వాడి గది తలుపు తెరిచి, లైటు చూడగానే తలుపు మూసేయడంలో ఏదో రహస్యం వుందని పించింది. మా మనసులు కష్ట పెట్టకుండా వుండేందుకు చెప్పా చెయ్యకుండా ఉడాయించే ప్రయ త్నంలో వున్నాడేమో అనిపించింది.గదిలో కొచ్చాడు చిన్న.

"ఇంకాచదువుకుంటున్నారన్నయ్యా?" ఏదో చెప్పబోయి, మరేదో అడిగినట్టు అప సవ్యంగా ధ్వనించింది వాడి కంఠం.


"ఔను నువ్వేం చేస్తున్నావు?" అన్నాను.

"నిద్రపోతున్నాను. దాహం వేస్తే లేచాను." అన్నాడు గానీ వాడి ముఖంలో నిద్రలక్షణాలే లేవు. నాకు నవ్వు వచ్చింది. దూరంగా ఉన్న బల్ల నా కుర్చీకి దగ్గరగా లాక్కుని కూచున్నాడు. ఒక ఘడియ అసందర్భంగా ఏవేవో మాటలు కల్పించు కుని మాట్లాడాడు. తర్వాత హఠాత్తుగా మౌనం వహించాడు. నేను చదువు తున్నట్టు నటించాను. వాడి ముఖంలోకి గమనిస్తూనే వున్నాను. చాలా నిర్వేదంతో అనేకమైన ఆలోచనల తాకిడికి తట్టుకో లేకపోతోంది ఆ లేత మొగం. గట్టిగా పెద్దోర్కలు తీసుకునే ధైర్యం చాలడం లేదు వాడి వయసుకి. చాలా మౌనమైన బాధతో సెలవుకోరే వేడికోలు స్పష్టంగా కనిపిస్తోంది. నా మనసెంతో ఆర్ద్రమైంది గానీ అప్పుడు వాడ్ని కదిపితే భోరుమని ఏడుస్తాడు. నాకు తెలుసు. అలా ఏడిస్తే నేను భరించలేను. ఏశ్వకుండా నన్ను దగా చేసి వెళ్ళిపోయినా భరిస్తానుగానీ ఏడిస్తే భరించడం కష్టం.

చిట్టచివరికి ఏం నిర్ణయించుకున్నాడో, తెచ్చికోలు అవులింతతో లేచి నిలబడి "ఇంకనేను నిద్రపోతాను, మీరు కూడా నిద్రపోరాదూ?" అన్నాడు.

"ఔను చిన్నా, నా క్కూడా నిద్ర వస్తోంది." అని అనగానే.

"ఐతే నిద్రపోండి. చదవకండి" అని రెట్టించాడు. నేను లేచి మంచం వద్దకు నడచాను. వాడు బయటికి వెళుతూ "తలుపు దగ్గరకు చేరవెయ్యనా?" అని అడిగాడు.




"అలాగే లైటు కూడా ఆర్పేయరా చిన్నా!" అని చెప్పాను.

లైటు ఆర్పాడు ఇప్పుడు వాడు నిల్చున్న చోటు, కింది గదిలోని లైటు పడుతోంది. వాడు కనిపిస్తున్నాడు.తలుపు వేస్తున్నట్టే వేస్తూ "వెళతాను, ఉదయమే లేవాలి" అని సందర్భంలేని గొణుగుడుతో అక్కడ టేబులు మీద వున్న తాళాల గుత్తి మీద చెయ్యివేసాడు. చీకటిలో నేను వాడికి కనిపించకపోయినా వాడిమీద వెలుతురు వున్న సంగతి కూడా గమనించలేనంత పసితనం!

తాళాలు దొరక పుచ్చుకున్నాడు.

ఖాయంగా వీడు వెళ్ళిపోతున్నాడు. మరి సందేహంలేదు.

తాళాలు తీసి పెరటి గుమ్మంగుండా - పారిపోయే ప్రయత్నం!

చివరంటా ఈ తంతు చూడాలనిపించింది నాకు

క్రిందికి వెళ్ళిపోయాడు చిన్న.

నాకు అనుమానం రాకుండా వుండేందుకు ముందువాడి గదిలోనికెళ్ళి తలుపులు వేసుకున్నాడు. ఒక గంట గడిచింది. నేను నిద్రపోకుండా చూస్తున్నాను. సరిగ్గా నేననుకున్నట్టే అతి నెమ్మదిగా తన గది లోపలి గడియతీసి, బైటకొచ్చాడు. చుట్టూ ఒక మారు చూసి పెరటివైపు నడవ సాగాడు.

మహాభి నిష్క్రమణం!

చిన్నగాడు మరి మా యింటికి రాడు!

ఆరునెలలు మా తలలో నాలికలా మెదిలినవాడు. మళ్ళా కనిపించకుండా

వెళ్ళిపోతున్నాడు. ఏ దారి దోపిడీగానో తయారౌతాడా? తీరని కోరికతో పిచ్చివాడే అయిపోతాడా?

వెళ్ళిపోతున్న చిన్నకి ఒక పార్టింగ్ లుక్‌తో వీడుకోలు చెప్పి, పెరటి తలుపు మళ్ళాగడియ వేసేయేడం కోసం లేచి కిందికి వెళ్లాను.

పెరట్లో దృశ్యం చూడగానే కళ్ళు తెల్లబోయిన కమ్మాయి

అప్పటికే చిన్న తలుపులు తీశాడు. పెరట్లోనుండి ఒక మోటు మనిషి దూకుడుగా లోపలి కొచ్చాడు. ఇద్దరూ ఏవో గుసగుసలాడుకున్నారు. నేను కలగంటున్నాననిపించింది. ఆశ్చర్యంతో ఒకక్షణం ఆశ్చర్యపడిపోయాను. ఈ లోపున వాళ్ళిద్దరూ హఠాత్తుగా వచ్చి, చీకట్లోవున్న నన్ను దాటుకుని నాన్నగారి గదిలోకి తోవ తీశారు,

ఎవడా మనిషి?

ఎవడా చిన్న!

నేనెవణ్ని?

అసలు నేను చూస్తున్నదేమిటి?

నిర్ధారించుకునే వ్యవధి లేకుండా నాన్నగారి గదిలోని ఐరన్ సేఫ్ కిర్రుమనడం చెవిని పడింది. నాకు అర్థమైపోయింది. మరో క్షణం వ్యర్థపుచ్చకుండా పరిగెడుతూ, బిగ్గరగా "దొంగ, దొంగ" అని అరుస్తూ గదివైపు పరిగెత్తాను. దొంగ నన్నుతోసుకుని మెరుపులాగా పారిపోయాడు. నేను పడ్డాను. అంతకంటే చురుగ్గా చిన్న అదే లాగే జారుకుని, వాడి గదిలోకిపోయి తలుపులు మూసేసు కున్నాడు.

ఇంట్లోని వాళ్ళంతా లేచిపోయారు నా అరుపులకి.

"ఏం జరిగిందని" అడిగింది అమ్మ.

నాకేం చెప్పాలో తోచలేదు. చిన్న ఇలాంటి వాడని చెప్తే నాకు పిచ్చెక్కిందనో, కలగన్నాననో అనుకుంటుంది అమ్మ. అనుకుని దొంగరావడం కూడా నమ్మదేమో! అందుకని చిన్నని మినహాయించి మిగతావైనం చెప్పాను. పెరటి తలుపు తాళాలు వెయ్యడం మరిచిపోయినందువల్ల ఈ అనర్ధం జరిగిందని అంతా అనుకున్నారు. అంతే అన్నాను నేను కూడా. సొమ్ము పోలేదు. అంతా భద్రంగానే వుంది. ఈమారు చాలా జాగ్రత్తగా అన్ని తలుపులూ తాళాలువేసి నిద్రపోయే సరికి మరో గంట పట్టింది. అందరూ ఎవరి పక్కలు వాళ్లు చేరుకున్నారు.

నాకు మాత్రం నిద్రపట్టలేదు.

చిన్న సంగతేదో చివరి దాకా చూడాలి.

వాణ్ని మరో అరక్షణమైనా ఇంట్లో ఉండనీయరాదని, చాలా దృఢంగా నిశ్చయించుకుని—వాడి గది సమీపించాను. అప్పటికంతా మిగతావారు నిద్రలో పడిపోయారు.

వాడి గది తలుపు తట్టాను. అలా తట్టిన చాలా సేపటికిగానీ తెరవ లేదు. తెరుస్తూ నిద్ర కళ్ళు నులుముతూ "ఎవరు?" అని నన్ను చూసి, "ఏం

అన్నయ్యా?'' అని చాలా సాదుగా అడి గిన చిన్నని చూసి, గుండెలు బాదేసు కున్నాను సగర్వంగా! హమ్మ! గుండెలు తీసిన బంటుకాదూ?

"ఒక్కసారి మేడమీదికి రా!" అని పిలిచాను.

"ఎందుకు?" అన్నాడు.

"చెప్తానుగాని, రా." కాస్త కటువు తనం అనుకోకుండా వచ్చింది నా కంఠంలో. అది గమనించాడేమో, మరో మాట లేకుండా నాతో మేడమీదికొచ్చాడు. భద్రంగా నా గదితలుపులు మూసేసి వాడ్ని కూర్చోబెట్టి అడిగాను, సంగతి చెప్పమని.

"ఏం సంగతి?" అన్నాడు అత్యమా యకంగా!

ఛెళ్ళుమని లెంపకాయ కొట్టాను.

"చెప్పు! ఇప్పుడు నీ నిద్రమత్తు వది లిందనుకుంటాను. జరిగిందంతా చూశాను. తాళాలు తీసుకెళ్ళి తలుపులు తీసి వాడి నెవడ్నో గదిలోకి తోరపెట్టేవరకూ చూశాను. ఇంక మరి నాటకాలాడితే చర్మం వలిచేస్తాను. చెప్పు. ఎవడువాడు? నువ్వెవడివి? ఎందుకింత నాటకం ఆడావు నువ్వు? వెళ్ళిపోయే ముందు నిజం చెప్పు. మేం నీకు చేసిన మేలుకి, ఆదరణకి ముందు కృతజ్ఞతగా ఈ ఒక్క నిజం చెప్పు." ఇంకా నా వాక్యం పూర్తి కాకుండానే చిన్న బావురుమని ఏడుపు లంకించుకున్నాడు.

"అన్నయ్యా!" అంటూ నా పాదాల మీద పడిపోయాడు డ్రమెటిక్‌గా.

"ఇంట్లోనుండి తరిమేయకండి!" అని గట్టిగా ఏడవసాగాడు. నాకు చిరాకేసింది.

"నోరుముయ్. అరవకు. అరిస్తే ఇంట్లోవాళ్ళు లేస్తారు. వాళ్ళకి ఈ సంగతి తెలిస్తే గుండె పగిలి చస్తారు. ముందు నువ్వు ఇన్నాళ్లూ ఆడిన నాటకానికి కీలకం చెప్పు," అన్నాను వాడి భుజాలు పట్టి కసిగా గుంజుతూ.

"నాటకమే!" ఒప్పుకున్నాడు. "గానీ అంతా కాదన్నయ్యా! అంతా నిజం! ఒక్కటే అబద్ధం! మా వూరు పైపూరు, పల్లెటూరు అన్నాను. గానీ కాదు. ఈ వూరే!"


నేను చెవులప్పగించి వినసాగాను.

"నాన్న దొంగ! అమ్మ సవతితల్లి, నాకు చదువిష్టం. నాన్న దొంగతనంలో దించబోయి, నేను పనికిరాకపోవడంతో

---

ఒకామె 3 రోజుల్లో కారు డ్రైవింగ్ నేర్చుకొనేందుకు వెళ్ళింది. మూడోరోజు "నాకంతా వొచ్చేసింది!" అని మొదలుపెట్టింది.

"అమ్మా మరో 3 గంటలు నేను చెప్పవలసి ఉన్నది. మీకు డ్రైవింగ్ వొచ్చేసిందంటున్నారు కనుక, యీ మూడు గంటల్లోనూ ఇన్సూరెన్సు క్లెయిమ్స్ ఫారాలు ఎలా? నింపాలో చెపుతాను!" అన్నాడు శిక్షకుడు!




హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

నాకు ఈ పద్ధతి చెప్పాడు. మీ యిల్లు చూపి, ఇక్కడ ఏదో ఒకలాగ ఆశ్రయం సంపాదించి మీ నమ్మకం పొంది మీ యింట్లో వుండిపోయినట్టే వుండిపోయి - బాగా అమిరిపోయిన తరువాత అవకాశం చూసి, తనకు తలుపులు తీసి పెట్ట మన్నాడు. తనొచ్చి తన పని చేసుకుపోతా నన్నాడు. ఇది ఎంత కత్తిమీది సాము లాంటిదైనా నేను ఒప్పుకున్నాను. అందుకు కారణం ఒకటే! నేను అప్పటికి మా అమ్మా నాన్నల పోరు తప్పించుకోగలను. తప్పించుకుని, మీదయ సంపాదించి చదువు కోగలను. తలుపులు తీసిపెట్టడమనే మాట, తరవాత విషయం! అందుకని సరేనని బయ ల్దేరాను. మీకు ఆ రోజు చెప్పిన పల్లెటూరి కథ అంతా మా నాన్నే నాకు నేర్పాడు. మీ రందరూ మంచివారని, జాలిగుండెవాళ్ళని తెలిసి; ఈ జాలికథ అల్లి నాచేత అప్ప జెప్పించాడు.

"గానీ తీరా మీ యింటికి వచ్చిన తరవాత నే నెందుకొచ్చానో, అంటే మా నాన్న ఎందుకు పంపాడో మరిచిపోయాను. హఠాత్తుగా ఒకరోజు బజార్లో నన్ను పట్టుకున్నాడు నాన్న. జ్ఞాపకం చేశాడు. ఆ రాత్రికి తలుపులు తియ్యమన్నాడు. నా వల్లకాదని ఎంత చెప్పినా వినిపించుకో లేదు. అప్పటికి సరే అనేసి తప్పించు కొచ్చేసి, మరి అటువైపే వెళ్ళడం మానే శాను....

"గానీ ఈ రోజు మళ్ళా వాడికి దొరికి పోయాను. రాత్రికి తలుపులు తియ్యక పోనే తనే రేపుదయం ఇక్కడికి వచ్చి మీతో చెప్పేస్తానని భయపెట్టాడు. నాకు నిజంగానే భయం వేసింది. మీ అందరి మనసుల్లో నాకున్న మంచిచోటు పోగొట్టు కున్నంత కష్టం అనిపించింది. అంతకంటే మీతోనే అసలు విషయం చెప్పేయడం నయమనిపించింది, జరిగిదంతా చెప్పి నన్ను క్షమించమని అడిగి, మా నాన్న విషయం కనిపెట్టి వుండమంటామను కున్నాను. గానీ ధైర్యం చాలలేదు.

---

"మానవునిలోనున్న నిగూఢమైన మంచి తనమును వెదికి దీయుటయే విద్య యొక్క ముఖ్యోద్దేశ్యము మానవత్వము కన్న గొప్పదైన పుస్తకము లేదు."

మహాత్మా గాంధీ.

---

ఇందాక మీ గదిలోకొచ్చి చాలాసేపు గుంజాటన పడ్డాను. గానీ నాకు నోరాడ లేదు. కిందికి వెళ్ళిపోయాను. మరి నాకు గడువులేదు. తలుపులు తియ్యకతప్పదు. లేకపోతే యముడిలాగా వచ్చి, నాకూ మీకూ నచ్చని నిజం చెప్పేస్తాడు మా నాన్న. తలుపులు తీస్తే మీ సంపదలో మా నాన్న పట్టుకుపోయేసి, సముద్రంలో పీటబొట్టు. గానీ తలుపులు తియ్యకపోతే నా సంపదనంతా కొల్లకొట్టుకుపోతాడు తెల్లవారేసరికి. అందుకని చివరికి తలుపులే

తీశాను. తప్పా? నన్ను క్షమించండి. అన్నయ్యా;....''

ఏడుస్తున్న చిన్న మాటలు నమ్మాలో మానాలో నాకు తోచలేదు. గానీ ఏమైనా సరే—మొదట్లో వస్తూ ఎంత కథ చెప్పాడు కాదూ? ఇది కూడా అలాంటిదే మరో కథ ఎందుకు కాకూడదు? నమ్మడం నాకే మాత్రమూ ఇష్టపడలేదు. అందువల్ల పిలుపడలేదు.

మరోమాట లేకుండా బైటికి వెళ్ళమన్నాను.

''వెళ్ళను. ఆ నరకంలోకి మళ్ళీ వెళ్ళను. నన్ను చంపేయండి. లేదా పోలీ పోలీసులకి చెప్పండి. జైలుకి పంపించి ఉరిశిక్ష వేయించండి. గానీ ఇక్కడనుండి తోలేకయకండి. మా కొంపకి పోయి చదువు, సంస్కారం లేక దొంగని, రౌడీవాడ్ని అయిపోవడంకన్నా ఇక్కడే మీ పాదాల దగ్గర చచ్చిపోతాను,'' అని వాడు ఏడుస్తూంటే నాకు జాలి వెయ్యలేదు. ఎంత గొప్ప నటుడు అనిపించింది. మనసులో జుగుప్స రేగింది కూడా!

అలాగే కుళ్ళిపోయి ఏడుస్తూన్నవాడ్ని బలవంతంగా రెక్కపట్టుకుని కిందికి తీసుకు వెళ్ళి తలుపులు తీసి బైటికి నెట్టాను. ఏడుస్తూనే వున్నాడు వాడు.

''మీ వూరు పారిపోయే ప్రయత్నంలో వున్నావని ఇంట్లో అందరూ అనుకుంటు న్నారు. అలాగే పారి పోయావనుకుంటారు. ఇంకెప్పుడు ఈ ఛాయలకి మరి రాకు. మాకు ఈ పాటి సాయం చెయ్యి. నిన్నటి దాకా మేము అభిమాని స్తున్న చిన్నని; నువ్వు రేపు తిరిగొచ్చి చంపేయకు. వాడ్ని కనీసం మా జ్ఞాపకాల్లో నైనా కలకాలం మంచి వాడిగా, అమాయకుడిగా, అభాగ్యుడిగా, ప్రయోజకుడిగా బ్రతకనీ!'' అని తలుపులు మూసేశాను...

మనసు తేలికగా లేదు.

నా గదిలోనికెళ్ళి మరొక్క మారు గదికిటికీలో నుండి రోడ్డుమీదికి చూశాను...

అక్కడే ఏడుస్తున్నాడు రోడ్డుమీద!...

దీప స్తంభం వెనక అంతవరకూ దాగి వున్న ఇందాకటి దొంగ, ఇప్పుడు రోడ్డు మీది కొచ్చి-విసురుగా చిన్నని సమీపించి, ''ఏరా పుండా కోరు నాయాలా! తలుపులు తీస్తానని రమ్మనమని చెప్పి, తీరా వస్తే ఇంట్లో వాళ్ళకి నా మీద ఉసి గొలుపుతావా? పీయమ్మ....'' అంటూ చేతిలోని కర్రతో బావబాద సాగాడు.

అరుద్దామనుకుంటుంటే నాకు నోరాడ లేదు, అరిపోయి!

'ఏయ్! ఒరేయ్!....ఎవడది?'' అరి చాను చివరికి! చాలా బిగ్గరగా అరిచినా వినిపించుకోకుండా వాడు అలాగే బాద సాగాడు. చిన్న చావు కేకలు పెడుతున్నాడు.

నేను హడావుడిగా పరుగెత్తు కెళ్ళి తలుపులు తీసి, రోడ్డు మీదికెళ్ళాను. దొంగ పారి పోయాడు!

చిన్న పోయాడు! చని పోయాడు!! ✱

మాదిరెడ్డి సులోచన



(గతసంచిక తరువాయి)

క్షణాలు కంటూ నిద్రకు దూరమై తెల్లవారుఝామున కునుకు తీసింది. సుశీల తెల్లవారిందేమోననిత్వరగా లేచి బయటికి వచ్చింది. సుధీర్ గదిలోనుండి కొత్త గొంతు వినిపిస్తుంది "....నీ శ్రేయోభిలాషిని సుధీర్! ఆ అమ్మాయిని యింటిలో పెట్టుకోవటంలో అర్థంలేదు. చుట్టమూ కాదు పక్కామూ కాదు. యెందుకు ఉంచుకున్నట్టు? దేశంలో ఆశ్రయం లేని వారు చాలా మంది ఉన్నారు. వారందరిని నెలల తరబడి పోషించగలవా?"

"బాస్! అనుభవజ్ఞులు పెద్దలు మీరే అపార్థం చేసుకుంటే యెలా? దేశంలో ఎంతోమంది విధి వంచితు లున్నారు. మీరు నన్నే ఆదరించారు యెందుకు?"

"సుధీర్ నీలో కొన్ని గుణాలు నన్ను ఆకర్షించాయి. మొదటి చూపులోనే పుత్ర వాత్సల్యము కలిగింది." అన్నాడు గంభీర్యముగా.

సీరియల్

"అమాయకంగా మృత్యువును కౌగ లించుకోబోయిన ఆమెను మొదటిసారి చూడగానే అనురాగం ఆత్మీయత నా అంత రంగమునలము కొన్నాయి. ఆ ఆకర్షణ నుండి తప్పుకోలేకపోయాను."

"ఆమెతో నీ భావాలు చెప్పావా?"

"లేదు. ఇప్పుడు చెప్పలేను కూడా. ఆమె అపార్థం చేసుకుంటుంది. దురుద్దేశం తోనే సహాయం చేశానను కుంటుంది. అది నేను భరించలేను."

"బావుంది నీ వాదన. ఆమె అన్యధా భావి స్తే భరించలేవు. ఆమెతో నిజం చెప్ప లేవు. ఆలోచించుకో. ఆమెకు నీ పైన యిష్టము లేదనుకుందాము. అప్పుడు నీ యింట యిన్ని రోజులు వంటరిగా ఉన్న స్త్రీని స్వీకరించే వారుండవద్దు? స్త్రీ ఉనికే ప్రమాద భరితమైనది. వస్తాను. నిన్ను హెచ్చరించటానికే వచ్చాను." అని అతడు చర చరా వెళ్ళిపోయాడు. సుశీల దూరం నుండే గదిలోకి తొంగి చూసింది.

అతను జుట్టులోకి వ్రేళ్ళు పోనిచ్చి, ఆ వేదనగా రాసుకుంటున్నాడు. మొదటి సారిగా అతన్ని చూడడానికి ఆమెకు సిగ్గు తెర అడ్డు వచ్చింది. అతను .వివాహం చేసుకోవాలనుకుంటే ఆలస్యం దేనికి? దిండులో తల దూర్చింది. ఇప్పుడు తనే ధైర్యం చెయ్యాలి. లేకుంటే .తను జీవి తాంతము పశ్చాత్తాప పడాలి. అతనంటే తనకు యెంత యిష్టమో యెలా చెప్ప గలదు? అతనే అతని చర్యలతో తనను దూరంగా ఉంచాడు. తనకు అందరాని వాడని చిగురించే ఆశలను అణచి వేసింది.

"వద్దు లేపకు. పాపం చదువు అంటూ లేచేది. యిప్పుడేం తొందర!" సుధీర్ గొంతు వినిపించింది. తలెత్తి కిటికీ వంక చూసింది బాల భాస్కరుడు తన హయా లకు కళ్లెం బిగిస్తున్నాడు. లేచి బయటికి వచ్చింది. సుధీర్ కాఫీ త్రాగుతున్నాడు.

"లేచావా? ఫరవాలేదు. నీ కంపెని కోసం మరోకప్పు తాగుతానులే." ప్రశాం తముగా ఉంది అతని ముఖం. కాలకృ త్యాలు తీర్చుకుని వచ్చేసరికి అతను పేపరు చదువుతున్నాడు. సుశీలతో పాటు కాఫీ కూడా వచ్చింది.

"రిజల్ట్స్ వచ్చాయిగా ఏం చేద్దామని ఉంది సుశీలా?",

"నాకేంతెలుసు? మీరేం చెయ్యమంటే అదే చేస్తాను." అతనిని సూటిగా చూడ లేక పోతుంది.

"ఏం మనిషి? తన కోసం యింత ప్రేమను దాచి ఒక్కసారీ వ్యక్తం చేయదేం? అనుకుంది.

"చాలా థాంక్స్. నా పై అంత నమ్మ కము గౌరవముంటే చాలు. విమేన్స్ కాలేజి హస్టల్లో చేరితే అక్కడ కుట్లూ అల్లి కలు నేర్పుతారు వర్కు పెంటరుంది. అవి నేర్చుకో. జూన్‌లో పి.యు.సి.లో చేరుదువుగాని, మంచి మార్కులు వస్తే




పై చదువు చదువుదువు'' మనః పూర్వకంగా చెప్పినట్టు లేవు.

''నాకు ఇక చదివే ఓపిక లేదు.'' అన్నది దృఢంగా.

''మరి! ఈ చదువుకు ఏం ఉద్యోగం వస్తుందీ?'' కొంచెము తీవ్రంగా ప్రశ్నించాడు.

''వంట పని యెవరయినా మీ లాంటి వారు యిస్తారు.'' అని లేచిపోయింది.

''సుశీలా! ' వినవట్టే కప్పుని బేసిన్‌లో ఉంచుతూ 'నా ఉనికి అంత భరించ రానిదయితే, అలాగే వెళ్ళి హాస్టల్లో ఉంటాను.' అన్నది

అతనికేం తోచలేదు. ఆమె అభిప్రాయము స్పష్టముగా బోధపడలేదు. రెండు రోజులు గడిచిపోయాయి. ''ఏదైనా గుడికి తీసుకెళ్ళండి నన్ను.'' మధ్యాహ్నము విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు అడిగింది.

''పానయితే వస్తానని మ్రొక్కుకున్నావా?'' అతను వెక్కిరింపుగా అడిగాడు.

''అలాంటిదేం లేదు. అప్పుడప్పుడు వెళ్ళాలని పిస్తుంది.' అన్నది.

''సాయంత్రము వెళదాము.'' ఆ సాయంత్రము ఆమె ముస్తాబును చూచి ఆశ్చర్యపోయాడు. కథాన్ గులాబి చీర కట్టింది, వల్ల జాకెట్టు వేసుకుంది, తల నిండా సన్నజాజులమాల పెట్టుకుంది. కండ్లలోని కాంతి వంటి తళుకులకు పోటీ పడుతుంది. సజ్జెలో కొబ్బెర కాయ, పూలు, చిన్న సీసాలో నూనే, అగరవత్తులు,

అరటి పండ్లు పెట్టుకున్నది. ఆమె వంకే చూస్తూ కారు స్టార్టు చేశాడు. ఆంజనేయ స్వామి ఆలయంలోకి వెళ్ళారు. పూజ ముగిసింది. ప్రసాదం తీసుకుని బయటికి వచ్చారు కారులో కూర్చుని నెమ్మదిగా అడిగాడు. "ఏమని మ్రొక్కినావు సుశీలా? పెద్ద ఆఫీసరువుకావాలనా, లేక సంతు లమ్మవు కావాలనా?"

"లేదు యెలాంటి పరిస్థితులలోనూ వాకు వ్యక్తిత్వము ప్రసాదించి, నన్ను మనిషిగా చూచి, జీవితం పై ఆశను కల్పిం చిన వారికి దూరం చేయొద్దని, వారింట పనిమనిషిగా నైనా ఉంటానని " చెప్పి ముఖం ప్రక్కకు త్రిప్పుకుంది. అతను ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

"నిజం! నిజమా! కాని సుశీలా! బాగా ఆలోచించావా?"

"ఏంఆలోచించాలో చెప్పండి ?" అన్నది కొబ్బెరను గోళ్ళతో బయటికి తీస్తూ

"నా విషయాలు నీకు తెలియవు నేను మవ్వుఊహించినంత మంచివాడిని కానేమో."

"మంచికి కొలమానమేమిటనీ?" తల వంచుకొనే జవాబుచెప్పింది. ఆమె అందిం చిన కొబ్బెర ముక్కలు నోట్లో వేసుకుని, కారు స్టార్టు చేశాడు.

రిజిష్టరు ఆఫీసులో సుసీల సుధీర్‌ల వివాహం క్లుప్తముగా జరిగింది. అతని స్నేహితులే వల్గురు వచ్చారు. కోమలను సుమన్‌లను పిలవాలని ఉన్నా ఆ గురు కులం నియమాలను గుర్తుకు తెచ్చుకుని ఊరుకుంది. వివాహానంతరము అందరూ హోటలు కెళ్ళి విందారగించారు. జాషు దంపతులకు అంగుళీయము తెచ్చి బహూక రించాడు. ఈ వివాహానికి అందరికంటే యెక్కువ సంతోషించినవాడు దాదా. పాలు తెచ్చే ముత్తైదువుచే దంపతులకు ముఖం తడిపించి, ఎట్టి పీళ్ళు త్రిప్పి పోయిం చాడు. ఆ రోజంతా హాయిగా గడిచిపో యింది. "సుశీ! నా జీవితంలో యింత మధురమైన ఘడియలుంటాయని అనుకో లేదు సుమా" నిశ్చింతగా నింగి వంక చూస్తూ పలికినాడు సుధీర్.

" నేను మాత్రం అనుకున్నానా? నాకో యిల్లూ, నన్ను మనిషిగా గుర్తించిన దేవు డిలాంటి భర్త "

" మనుష్యుల్ని మనుషులుగానే ఉందు. దేవుడు, దెయ్యమూ అంటే తరువాత బాధ పడవలసి వస్తుంది. ముఖ్యమైన విషయాలు మరిచి పోయాము నీకు పెళ్ళి అయినట్టు ఓ లైసెన్స్ బిల్లు కట్టవద్దూ? అమ్మగారూ! కావలసిన వస్తువుల లిస్టు తయారు చెయ్యి "

"ఛ! పవిత్రమైన మంగళసూత్రమును అలా అంటారేం?"

"ఆ పవిత్రమూ, ప్రాతివ్రత్యమూ అంటూ యింకా పాత పాట పాడతావేం? అక్షరజ్ఞానం లేని అజ్ఞానురాలు, డిగ్రీలు పుచ్చుకున్న విద్యావంతురాలు, భర్తలచే

చిరలుతికించుకునే కాలం! పెద్దలు చేయించిన మంగళసూత్రము ఫ్యాషనుగా లేదని మార్చుకునే ఈ కాలంలో పవిత్రమేమిటి?''

''యేవరినో కొందరిని చూచి మీరు అభిప్రాయాలు మార్చుకోవటం ఏం బాగో లేదు.''

''ఏం అమ్మాయి గారిని ఆహ్వానించటానికి లేచి రావలయునా? మాట్లాడ లేదు. తలుపులు వేసి, కిటికీ తెరలు లాగి వచ్చి అతని సరసనే కూర్చుంది.'' అంత మవునంగా ఉన్నావు, చలపతి తాతయ్యా, బాబాజి గుర్తు కొస్తున్నారేమిటి? వెక్కి-

## జరిగిన కధ

సుశీల చిన్నతనంలోనే తల్లి దండ్రులను పోగొట్టుకొని, మేనత్త కనక దుర్గమ్మ కట్టడిలో పెరిగి పెద్ద దౌతుంది ఉదయం నాలుగు నుండి రాత్రి పది గంటల వరకు విశ్రాంతి లేకుండా పని చేస్తుంది కాని మిగిలిన వారితో తిట్లు, దీవెనెలు తప్పవు. ఒకసారి ప్రసన్నను చూడటానికి వచ్చిన పెళ్ళి కొడుకు అందంగా ఉన్న సుశీలను చూచి, ఆమె అమాయకత్వాన్ని, నమ్రతగా ప్రవర్తించడం చూచి ముగ్ధుడౌతాడు. కట్నం లేకుండా సుశీలను పెళ్ళి చేసుకుంటామని పెళ్ళి వారి వద్ద నుంచి వచ్చిన ఉత్తరాన్ని చూచి కనక దుర్గమ్మ మండి పడుతుంది ఇలాగే అన్ని సంబంధాలకి అడ్డొస్తుందేమోనని భయపడి అరవయేళ్ళ ధనవంతుడైన చలపతికిఇచ్చి పెళ్ళి చేయటానికి ఏర్పాట్లు చేస్తుంది. గత్యంతరం లేక సుశీల నగలన్నీ తీసివేసి రాత్రికే ఇల్లు విడిచి పోతూ కారు ప్రమాదానికి గురౌతుంది అదే ముహూర్తానికి దుర్గమ్మ అప్పటికే అక్రమంగా గర్భిణీ ధరించిన తన రెండో కూతురు శశి నిచ్చి వివాహం చేస్తుంది. హాస్పటల నుండి తిరిగొచ్చిన సుశీలను దుర్గమ్మ నానా దుర్భాషలు మాట్లాడుతుంది. తను కారు క్రింద పడ్డ సుధీర్ అనే యువకుని వెంట అతనింటికే వెళుతుంది. అతని సహాయంతో గురుకులంలో చేరుతుంది కాని అచ్చటి పరిస్థితులు నచ్చక మరల తిరిగి సుధీర్ ఇంటికే వచ్చి ట్యుటోరియల్ కాలేజిలో చేరి మెట్రిక్ పాసౌతుంది.

''ఈ ఆనంద సమయంలో వాదనలు దేనికి సుశీ!'' ఆమె వంక మత్తుగా చూచాడు. ఆమె అతని వంక చూస్తూ గర్వపడింది. 'తను అత్తయ్యకు యితన్ని చూపాలి. నీ దీవెనలు ఫలించ లేదని చెప్పాలి.'

రించాడు. చెదరిన కుంకుమ సవరిస్తూ.

''పోండి.'' దిండులో తల దూర్చింది. అతను నవ్వుతూ జడలోని పూలు తీసి వాసన చూశాడు. సుశీల జీవితములో వసంతమరుదెంచింది. ప్రపంచమంతా పచ్చగానే కనిపించ సాగింది. ఇంట్లోకి

రక రకాల సామానులు కొన్నది. బిల్లు చూచి డబ్బు అందించటమే అతని పని. వాటిని యింటి నిండా అమర్చి తృప్తిగా నిట్టూర్చింది. కొందరు మిత్రులను భోజనానికి పిలిచారు. పెళ్ళి పార్టీ అయిందనిపించారు. సుధీర్ తన యిష్టముతో ఆమెకు రక రకాల దుస్తులు కొన్నాడు. నగలు కొన్నారు దినాలు క్షణాల్లా దొర్లి పోతున్నాయి. ఆరోజు అతను బయటికి వెళ్ళినాక, అతని పుస్తకాల అలమార తీసి సర్దటము మొదలు పెట్టింది అడుగున కొన్ని చిత్తుకాగితాలు. ముత్యాలవంటి అక్షరాలు, కుతూహలంగా తీసి చదివింది. చిన్న, చిన్న కథలు వ్యాసాలు. ఇంచు, మించు అందులోని సగం కథలు వేరు, వేరు వార పత్రికలలో పడినవే. అనుమానంగా, అతని బల్ల సొరుగులాగినది. సామాన్లు కొన్న రసీదులు. వాటి క్రింద పత్రికాధి పతులు వ్రాసిన లేఖలు, అవి కనిపించాయి. ఆ యింట్లో అతనికి వచ్చే ఉత్తరాలు చూడటం ఏనాడు తటస్థించ లేదు. ఉత్తరాలు వేసే డబ్బాకు తాళం ఉంటుంది. 'యెంత గుట్టు మనిషులు! కథలు మారు పేరుతో రాస్తానని ఒక్కసారి అయినా చెప్పలేదేం? తన సంతోషించేదిగా?" అతని మీద యెక్కడ లేని కోపం వచ్చింది. అతను వచ్చే సరికి మూతి ముడుచు కొని కూర్చున్నది.

"సుశీ' నువ్వు యిష్ట పడే సినిమా వచ్చింది దిల్షాన్‌లోకి. ఏమిటో చెప్పకో" కోటు సోఫా మీద పడేసి, అడిగాడు. రోజు అయితే కోటు అలా దాని మీద పడకుండానే అందుకుని హేంగరుకు వేసి వచ్చి, అతని టై ఊడదీసి, బూట్లు విప్పి, నవ్వుతూ, నవ్విస్తూ కాఫీయో, ఓవల్టీనో అందించేది. ఈ రోజు మూతి ముడిచి తన కోపమంతా స్వెట్టరు సూదుల పై చూపించ సాగింది

"ఏమిటమ్మా! అంత త్వరగా అల్లుతున్నావు? సూదులు వేళ్ళల్లోకి గ్రుచ్చుకుంటాయి సుమా."

"మరేం పరవా లేదు." తల యెత్తనే


మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు !



లేదు. యేదో అలకని గ్రహించాడు. నెమ్మదిగా లేచి ఆమె కుర్చీ వెనకకు వచ్చాడు. "ప్రణయవతీ నాపై కోపమా, పీదు . పీదు సహోదరునవమానించిన వాదునకాకినుకా? అదే తరువాత చరణం జ్ఞాపకం రావటం లేదు. మరో పారి పాడుతాను. అలుక యేందుకో చెప్పు,' ఆమెకు నవ్వాగ లేదు. పక పక నవ్వింది. "ఛ! అక్కడ దాదా ఉన్నాడు! ఏమనుకుంటాడు?"

"ఏమను కోడు. తన యవ్వనపు రోజులు గుర్తుకు తెచ్చుకుని నవ్వుకుంటాడు. ఇంతకీ అలక దేనికీ? వస్తానన్న సమయానికి అరగంట ముందే వచ్చాను." ఆమె ముఖం యిటు త్రిప్పుకుని అడిగాడు.

"నా అభిమాన రచయిత రజని మీరె నని యెందుకు చెప్పలేదు?"

"ఓస్! అంతే కదా? నేను హడలి పోయాను. అలనాటి సత్యభామ లా ఏ పారి జతం కోసమో అలిగితే యెలా? నందన వనమున్నదా? ఉన్నా స్వార్థం పెరిగిన ఈ రోజులలో మనుషులనే తోటి మనిషి అసహ్యించుకునే ఈ రోజులలో దేవతలు నన్ను అక్కడికి రానిస్తారా అని జడుసు కున్నాను సుమా." భయం నటించాడు.

"గొప్ప నటకులేలెండి ఇంత చిన్నవిష యం చెప్పని మనిషి దేవలోకంవెళ్ళి పారి జాతం తెస్తారుట. అన్నీ గొప్పలు.' అంది వచ్చే నవ్వునూ, సంతోషాన్ని మ్రింగుతూ.

"యేరష్యా వారో, అమెరికా వారో, ఆ దేవలోకాన్ని కనిపెట్టి ఓ రాకెట్టు పంపింతే, నీ కోర్కె తీర్చాలని, వారి రాకెట్టులో మొదటి వ్యక్తిగా వెళ్తాను. పారిజాతం వాడి పోకుండా ఉంచే తెస్తాను."

"చాల్లెండి. చమత్కారం. నాకు ముందే యెందుకు చెప్పలేదూ అంట?"

"ముందే చెప్పితే త్రిల్ ఏముంటుంది? తెలుగుమాష్టారు సత్యభామ రూపం వర్ణిస్తే ఏమిటో ఒక్కటీ బుర్రకెక్కలేదు. ఈ నాడు నిన్ను చూచానా, వచ్చే నవ్వును బిగించే మూతి, నన్ను చూడాలని ఉన్నా బలవంతముగా వాల్చుకుని, కొనల గుండా ప్రశ్నలు కురిపించే కనుదోయి, బలవంతంగా ముడి వేసిన బొమలు అచ్చు సత్యభామలా గే ఉందొచ్చు అని పించింది. అది పురాణ యుగం కాబట్టి కోప గృహాలుండేవి. సుశీ! నవీన యుగంలో భార్యలు సంతోషంగా ఉంటే పెద్ద సోఫాలో కూర్చుని ప్రక్కన భర్త లకు చోట వదులుతారు. కోపంగా ఉంటే చిన్న సోఫాలో కూర్చుంటారు అదే కోపాగ్రహం అనుకోవాల ఏమంటావు?"

"మాటలు నేర్చిన వారిని ఏమన్నా ఏమి లాభం? ప్చ్ " నిట్టూర్చింది.

'నాది తప్పే. ఒప్పుకున్నాను. పరి హారం చెల్లించ మంటావా? నీ కిష్టమైన ప్రదేశం చూద్దాం లేదా నీకు నచ్చిన నెక్లేసు.' అతను ఆమె యెదురుగా వచ్చి, అడిగాడు.

"నాకు నైక్లెసు వద్దు తాజ్‌మహల్ చూడాలని ఉందండీ అక్కడికి వెళ్దాము"

"తథాస్తు, దేవిగారు యింత తొందరగా ప్రసన్నం అవుతారని అనుకోలేదు వేడి కాఫి. అంతకంటే ముందు ఒకటీ" అతని మాట పూర్తికాక ముందే, లేచి వంటింట్లోకి పరుగెత్తింది

ప్రయాణానికి అన్నీ సర్దుకో సాగింది రెండు పెట్టెలలో యిద్దరి దుస్తులు సర్దినది బెడ్డింగ్ చుట్టింది. ఓ మరచెంబు, టిఫిన్ కారియరు ఓ బ్యాగులో దువ్వెనా, అద్దం, అన్నీ సర్ది తల విప్పుకుంది. "సుశీ! యివన్నీ ఏమిటి? చిన్న సంసారానికి సరిపడే సామాన్లు సర్దినావు?"

"మరి వద్దా? అన్నీ అవసరమైనవే " అందులో ఉంచేయవల్సిన సామాను ఏమిటో అర్థంకాలేదు."

"మనము వేళ్లేది విమానములో. మనిషికి కొంత సామానే అనుమతి ఉంది. తూస్తారు. యేక్కువయితే డబ్బు చెల్లించాలి." అన్నాడు.

"అట్లయితే, మనము ట్రైనులోనే వెళదాము. అనవసరముగా డబ్బు దండుగ"

"ట్రైనులో రెండు రోజులు విసుగొస్తుంది సుశీ! నా మాట విని ఆ బెడ్డింగు, మరచెంబు, టిఫిన్ అన్నీ తీసేయి. బట్టలు కూడా ఒక్క పెట్టెలో తెచ్చుకో, వచ్చేటప్పుడు యెలాగు రెండో పెట్టె అక్కడ కొన్న వస్తువులతో తయారవుతుంది."

"మరి అక్కడ దేని మీద పడుకుందాము?" అదుర్దాగా చూచింది.

"ఒట్టి అమాయకురాలివి సుశీ! మనము వెళ్ళి హోటల్లో గది తీసుకుని ఉంటాము. అక్కడ అన్ని సదుపాయాలు వాళ్లే కలుగజేస్తారు చూద్దువు గాని. నీకు యేవస్తువు లోటు రానివ్వను సరా!"

"ఛ . మీరు రానిస్తారని కాదు. నాకు తెలీక సిద్ధం చేశాను." చిన్నబుచ్చుకుంది.

"అంత చిన్నబుచ్చుకో వలసిన పని లేదు నువ్వెప్పుడూ యిల్లు కదలలేదు అందుకే తెలియదు." దాదాకు అన్ని జాగ్రత్తలు చెప్పి బయలు దేరినారు విమానాశ్రయములో శశిను చూచి పరుగెత్తుకు వెళ్లింది సుశీల పిచ్చిపిల్ల ప్రేమేతప్ప ద్వేషము, అసహ్యము తెలియదు." అనుకున్నాడు సుధీర్.

"బాగున్నావా శశీ!" అమాంతము కౌగలించుకున్నంత పని చేసింది శశి కూడా సుశీలను రెండు చేతులతో వాటేసుకుంది. "నీసంగతి చెప్పు సుశీ! అతనెవరు?" అని సుధీర్ వంక చూచింది. సుశీల కొంచెము సిగ్గుపడి "మావారు." అన్నది యిద్దరిని ఒకరికొకరితో పరిచయము చేసింది. నమస్కరించు కోవటాలు పరామర్శించుకోవడాలు అయ్యాక, "రండి. అక్కడ కుర్చీలు, సోఫాలున్నాయి కూర్చోండి. నేను సామాన్లకు చీట్లి వేయించి వస్తాను " ఇద్దరు అతను చూపిన పొడుగాటి హాల్లోకి వెళ్లారు రకరకాల జనం కూర్చుని ఉన్నారు. కొం

దరు కాఫీలు, మరికొందరు కోకాకోలాలు త్రాగుతున్నారు. ఇద్దరు పెళ్లి ఒక సోఫాలో కూర్చున్నారు. "నాకో పాప పుట్టింది తెలుసా?" శశి అన్నది.

"నిజం! నాకు తెలియదు. ఒక రోజు నువ్వు సినిమాలో యెవరితోనో కనిపించావు."

"వాడే నాజీవితానికి పట్టిన గ్రహణం సుశీ! మనిషి ఒక తప్పు చేశాక దానిని సమర్థించుకోవడానికి యెన్నో తప్పులు చెయ్యాల్సి వస్తుంది. నాపని అలాగే అయినది." నెమ్మదిగా తలవతితో తన పెళ్లి యేపరిస్థితులలో అయినదో చెప్పింది. "ఒక వైపు అనుక్షణం పాప వంకా, నావంకా అనుమానంగా చూసే భర్త, ఇంకోక వంక ఏడు నెలలకు పుట్టిన పాప యింత ఆరోగ్యంగా యెలా ఉంది? అని ఆరాలు తీసే బంధువులు, మూడో వంక నేను నిన్ను ప్రేమించాను చెప్పినట్లువినక పోతే నీ జీవితం బట్ట బయలు చేస్తానని బెదిరించే ప్రియుడు. రోజూ నరకం చూస్తున్నాను. కంట తడి పెట్టుకున్నది. శశి. "ఊరుకో! ఇక్కడికెలావచ్చావు?" తన రుమాలతో శశి కన్నీరు తుడిచినది. "మా అబ్బాయి బెంగుళూరు నుండి వస్తున్నాడు. అతన్ని రిసీవ్ చేసుకోవడానికి వచ్చాము. పూలమాలలు కట్టించుకు రావటం మరిచి పోయారుట. ఆయన మళ్లా సికింద్రాబాద్ వెళ్లారు. పాప మరీ చిన్నది. నలిగి పోతున్నదని పనిమనిషి వద్దనేవుంచేశాను.

"మామయ్య వాళ్లు బావున్నారా?" నీరసంగా నవ్వింది శశి. జీవంలేనినవ్వు. సుశీలచెయ్యి పట్టుకుని, "సుశీ! నిన్ను అన్యాయం చేసినదానికి ఫలితం అనుభవించవద్దూ! అమ్మనిన్ను తిట్టిన ప్రతిమాటా మాకే యెదురు కొట్టింది. రెండువేలు ఖర్చు చేసినా నాన్నగారి ఆరోగ్యం అంతంత మాత్రంగానే ఉంది. సమయము చూచి అంతా నష్టమే చూపి తలస వ్యాపారంలోని భాగస్తుడు తప్పుకున్నాడు. అమ్మయింటలేని సమయంచూచి నగలు విలువైన వెండి సామానులు పట్టుకుని, మద్రాసులో సినిమా తీస్తానంటూ వెళ్లాడు సంపత్. ఢిల్లీలోనే పక్కింటి అమ్మాయిని పెళ్లిచేసుకున్నాడట. మనముండే యిల్లు అద్దెకిచ్చి, హాలం దగ్గర షెడ్డులో ఉంటున్నారు. కారు కూడా అమ్మేద్దామని చూస్తున్నారు. నాన్నగారికోసమని ఉంచారు. అప్పుడప్పుడు డాక్టరు దగ్గరకువెళ్ళి రావాలి కదూ!"

"అయ్యో! యెంత కష్టమెచ్చింది శశీ! మేముఢిల్లీనుండి రాగానే మామయ్య దగ్గరకువెళ్తాను. నాపెళ్లప్పుడు చెప్పాంన్నాను. ఆయనను అత్తయ్య అవమానించింది. అది మనసులో పెట్టుకున్నారేమో.వద్దన్నారు." తను యిల్లు విడిచింది మొదలు, సుధీర్‌తో వివాహము వరకు అన్ని విషయాలు క్లుప్తంగా చెప్పింది. అంతా విని శశి దీర్ఘంగా నిట్టూర్చింది. (ఇంకా వుంది)

# వాస్తవ గాధలు - 1

కధారూపం: వ్యాస్‌చంద్.

(గత సంచిక తరువాయి)

డిటెక్టివ్ నవల కంటే మిక్కిలి ఆశ్చర్యకరంగా కనుపిస్తున్న ఈ కేసు ఇన్స్పెక్టర్‌లో ఆసక్తి, పట్టుదలలను ఎక్కువ చేసింది. కారణం యింత చిన్న పల్లెటూరిలో వున్న వ్యక్తుల మైండ్స్ క్రైమ్‌లో ఆరితేరిన ఇన్‌టర్ నేషన్‌ల్ క్రైం మైండ్స్‌లా తోచాయి.

అతను ఈ కేసును గురించి మరొక్కసారి తీవ్రంగా ఆలోచించాడు. ముఖ్యంగా సుబ్బయ్య కాఫీ ఎక్కడ త్రాగుంటాడు? రెండవది శవాన్ని ఒక్క వ్యక్తి మోసుకొచ్చి, రోడ్డు మీద పడెయ్యటం కష్టం! మామూలు మనిషి కంటే శవం ఎన్నోరెట్లు బరువు వుంటుంది. అదీగాక గంగమ్మ యింట్లో రక్తంమరకలు వున్నాయి. అంటే ఆ ప్రదేశంలో హత్య జరిగివుండడం నిజం! అది నగ్న సత్యం!! కానీ ఆ ప్రదేశం నుంచి శవాన్ని తరలించాలంటే మరో వ్యక్తి సాయం కావాలి. అంటే గంగమ్మకి ఈ విషయంలో మరో వ్యక్తి సాయం వుంది. సాయం వుందనేది నిజం! అలా యిన్స్పెక్టర్ పూర్తి నిర్ణయానికి రావటానికి కారణం-ఇంట్లోంచి రోడ్డు మీదకు శవాన్ని లాగిన గుర్తులు కానీ, రక్తం మరకలు గానీ మధ్యలో లేవు. అంటే మరో మనిషి సహాయంతో రక్తం చింద కుండా గుడ్డల్లో చుట్టి ఏ అర్థరాత్రో రోడ్డు మీద పడేసి చేతులు దులుపు కొని వుండాలి! ఈ కేసులో మరో వ్యక్తి అజ్ఞాతంగా వున్నాడు!

వీరయ్యను తొలిసారిగా అనుమానించాడు ఇన్స్పెక్టర్ అతను ఆ గ్రామంలో పలుకు బడి గల వ్యక్తి. అతను ఎలా చెబితే గ్రామస్థులంతా అలాగే తాళం వేస్తారు. నిజం వెలుపలికి రాదు. అతన్ని అనుమానించినట్లు ఊహిస్తే, తనకు అపాయం వుందని తెలిసి కూడా ఇన్స్పెక్టర్ సాహసించాడు.

"ఈ కేసు ఎంతవరకు వచ్చింది?" వీరయ్యను ప్రశ్నిద్దామని వెళ్ళిన ఇన్స్పెక్టర్‌ను వీరయ్యే ప్రశ్నించాడు.

వీరయ్య ముఖంలోకి నిశితంగా పరికించాడు ఇన్స్పెక్టర్.

నిర్లక్ష్యంగా చుట్ట నోట్లో పెట్టుకొని ముట్టించు కుంటున్నాడు వీరయ్య.

అనుమానం రాకుండా చిరు నవ్వు నవ్వాడు ఇన్స్పెక్టర్.

"ఊరికి పెద్దలు లాంటి వారు, ఇంటి ప్రక్కనున్న వారు, స్వయాన సుబ్బయ్యకు అన్న మీరే మాకు సహాకరించక పోతే, ఈ కేసు ఎలా తేలి బయట పడుతుంది!" కొంచం సూటిగానే అన్నాడు ఇన్స్పెక్టర్.

నోట్లో వున్న చుట్ట బయటకు తీసి, అదో మాదిరిగా చూశాడు వీరయ్య.

ఇన్స్పెక్టర్ మాట్లాడలేదు. ధైర్యంగానే వున్నాడు

ఆఖరుకు చిన్న నిట్టూర్పు విడిచాడు వీరయ్య. "మీరేదో నన్ను అనుమానిస్తున్నట్లున్నారు" ఆరిపోయిన చుట్టను తిరిగి ముట్టిస్తూ ధీమాగానే అన్నాడు.

"హత్య కేసుల్లో పోలీసులతో సహకరించనపుడు అందరినీ అనుమానిస్తునే వుంటాము"

ఈసారి దిగ్గున చూసిన వీరయ్య కళ్ళల్లో క్రోధం కొట్టొచ్చినట్లు కనుపిస్తూ వుంది. అయినా ఇన్స్పెక్టర్ తొణకలేదు.

"ఏం కావాలో అడగండి" చివరకు మెల్లగా అన్నాడు వీరయ్య.

అది మనసులో నుంచి వచ్చిన సమాధానం కాదని తెలుసు. కానీ, తన విధి నిర్వర్తించక తప్పదనుకున్నాడు ఇన్స్పెక్టర్.

"చూడండి వీరయ్య గారూ! మీ తమ్ముడు చనిపోయాడన్న బాధలేదా మీకు?" మెల్లిగా ప్రశ్నించాడు

"ఎందుకులేదు. వుండి ప్రయోజనం?" నిర్లక్ష్యంగా సమాధానం వచ్చింది వీరయ్య దగ్గర నుంచి

"కనీసం ఆ హత్య చేసిన వ్యక్తి మీద మీకు కక్షలేదా?"

"ఎందుకూ? వాడి కర్మకు వాడే బాధ్యుడయ్యాడు. చెడుగా తిరిగేవాడు చావు ఎప్పుడూ అట్లాగే వుంటుంది"

"ఈ హత్య మీ మరదలే చేసిందంటారా?

"నేనెలా చెప్పేది? ఆ యింట్లో రక్తం వున్నంత మాత్రాన ఆమె చేసిందని నమ్మకం ఏమిటీ' సవాల్ చేస్తున్నట్లుగా వుందా ప్రశ్న

'అయితే మీ వుద్దేశ్యం?"

"ఎవరో పగ వాళ్ళు యింట్లో ఎవరూ లేనప్పుడు రక్తం చల్లి అలికి వెళ్ళి వుండవచ్చుగా ?"

ఇన్స్పెక్టర్ అదిరిపడ్డాడు. ఎలిబీ తమాషాగా సృష్టిస్తున్నాడనుకున్నాడు.

"చూడండి ఇన్స్పెక్టర్ గారూ! మమ్మల్నందరినీ అనవసరంగా అనుమానించి మీరు ఏదీ సాధించలేరు. నాకు పనుంది" అంటూనే సంభాషణను పూర్తిగా ఖండించాడు వీరయ్య.

గంగమ్మను అరెస్టు చెయ్యాలంటే ఆ ఊరి మునసబ్ సహాయం కావాలి. వీరయ్య లాటి వాళ్ళు అడ్డుకగిలితే అంతా

తారుమారవుతుంది.

వీరయ్య లేని సమయంలో అతని భార్యను రహస్యంగా ప్రశ్నించాడు ఇన్స్పెక్టర్. ఆమెకూడా భర్తలానే సమాధానం యిచ్చింది.

"వీరయ్యగారు మీకు శారీరకంగానూ, మానసికంగాను అన్యాయం చేస్తున్న ఆయనంటే మీకు ఎంత అభిమానం?" అన్నాడు ఆఖరుకు ఆమె మనసు నొప్పించేందుకు ప్రయత్నిస్తూ

"మా మొగుడు పెళ్ళాల మధ్య ఎన్నో వుంటాయి. అయన్నీ మీకెందుకూ!" ఖచ్చితంగా చూసింది.

"అంటే మిమ్మల్ని ఆయన హత్య చేసి, పిల్లలకు అన్యాయం చేస్తే మీకు బాగుంటుందా?

దిమ్మెరపోయినట్లు చూసిందామె.

"ఇప్పుడు మీ తోడు కోడలు విషయం కూడా అంతే! ఆ పిల్లలంతా తండ్రి లేని పిల్లలయ్యారు." అని ఒక్క-క్షణం ఆగి, "చూడమ్మా! అలా ఆవిడ రాళ్ళతో కొట్టి చంపు తూంటే అతని అరుపులు వింటూ కూడా మీరు దగ్గరకు వెళ్ళలేదా? ఆయన కూడా మీ మరిదే కదా! మీ ముందు పెరిగి పెద్దవాడైన వాడే కదా? అతను ఎంత దుర్మార్గుడైనా చనిపోయినంత మాత్రాన మీకు కక్ష తీరిందా? బాధలేదా? "

హృదయానికి హత్తుకొనేలా, సూటిగా అన్నాడు ఇన్స్పెక్టర్.

ఆ మాటలు ఆవిడను బాగా కదిలించి వేశాయి. అదీగాక స్వతహాగా ఏదో పగ హృదయంలో అణిగివుంది.అదోమాదిరిగా భయపడుతున్న దానిలా పరిసరాలు పరికించి, "ఎందుకరుస్తాడు అనాసవితి మందు కల్పిపెంటిందిగా అరవకుండా." రహస్యంగా అంది

"మీ కెలా తెలుసు?"

"నిన్న మిట్ట మధ్యాన్నం బండ మీద నూరుతుండింది ఎంటో అనుకున్నాను. పిల్లల్ని అడిగితే చెప్పారు కానీ, మరి దబ్బాయి ఎప్పుడొచ్చాదో మాత్రం నాకు తెలియదు "

"ఏ బండ మీద నూరింది గంగమ్మ?" అడిగాడు

కిటికీ లోంచి చూపింది

"మరి తలమీద కొట్టిన రాళ్ల కనబడటం లేదు? తర్వాత ఎవ్వరి సహాయం లేందే శవం బయటకు ఎలా గొచ్చింది? మీ ఆయన ఏమైనా సాయం వెళ్ళాడా?" నెమ్మదిగా ప్రశ్నించాడు ఇన్స్పెక్టర్.

అతని మాటలలో తన భర్త మీదకు కేసు మోపబడుతుందేమో నన్న భయంతో 'అయనెందుకు వెళ్తాడు? వాళ్ళ పెద్దగాడే సాయం చేసి వుంటాడు.' అంది.

"వాడెక్కడుండేదీ?"

"పొలెంలో "

ఇన్స్పెక్టర్ తృప్తిగా నవ్వుకున్నాడు.

ఆవిడ చూపిన బండను పరిశీలించాడు. ఏదో నూరి నట్లుంది. కొంచెం పొడి తీసి కాగితంలో చుట్టాడు. గంగమ్మను ప్రశ్ని

చకుండా సానుభూతి వాక్యాలు పలికి, పాలెం వైపుకు నడిచాడు.

పాలేంలోకి ఇన్స్పెక్టర్ ప్రవేశించా డన్న వార్త తెలియగానే గంగమ్మ పాలేరు రత్తడు పరుగు లంఘించుకున్నాడు ఇన్స్పెక్టర్ మెళుకువగా వెంట పడ్డాడు బాగా అలసి పోయిన రత్తడు వెను తిరిగి, మొలలో వున్న కత్తితో ఇన్స్పెక్టర్ మీద పడబోయాడు. అలా జరుగుతుందని ముందే వుహించివున్నందున తన చేతిలో వున్న లాటితో బలంగా వాడి చేతి మీద కొట్టాడు కత్తి దూరంగా వెళ్ళిపడింది దయా దాక్షిణ్యాలు చూడకుండా లాటితో అతి బలంగా రత్తడు నెత్తిమీద సృహ తప్పేట్లు కొట్టాడు రత్తడు నీరసంగా కూలిపోయాడు.


* * *

రత్తడిని పదహారు కమ్ముల వెనుకు పెట్టి బాగా చితకబాదిం తరువాత నిజం చెప్పేశాడు.

రత్తడు పెళ్ళానికి సుబ్బయ్యకు అక్రమ సంబంధం వుంది. అదను కొరకు చూస్తున్న రత్తడికి ఆరోజు సుబ్బయ్య దొరికాడు. ఇంటి దగ్గర దొరుకుతాడని గంగమ్మ యింటికి వెళ్ళాడు అదే రోజు పిల్లల్ని చంపి, తానూ చనిపోదామనే వుద్దేశ్యంతో ఉమ్మెత్త గింజలు గంగమ్మ నూరటం రత్తడి కంట పడింది వినయంగా నటిస్తూ ఆమెను ఓదార్చి, సుబ్బయ్యను తప్పకుండా మారుస్తానని చెప్పి, ఆ పొడి తెచ్చాడు. సుబ్బయ్యతో కూడా ఎంతో మంచిగా వుండి వాడి యింట్లోనే కాఫీలో పొడికలిపి యిచ్చాడు. అప్పటికే సుబ్బయ్య తన యింటికి వెళ్ళి, డబ్బు కోసం గొడవ చేసి వచ్చాడు విష ప్రభావం వలన నాలుక గుంజుకు పోతున్న సుబ్బయను రాళ్ళతో కొట్టి చంపాడు. సుబ్బయ్య రక్తాన్ని గిన్నెలో పట్టు కెళ్ళి గంగమ్మ మీద చల్లబోయాడు. ఆమె ప్రక్కకు తప్పు కోవటంతో గోడ మీద నేల మీద పడింది. ఇది ఊరు మాటు మణిగిన తరువాత జరగటంతో ఎవరికీ తెలియదు అరిస్తే అందరినీ చంపుతా నన్నాడు పిల్లల కోసం జీవితం సాగిస్తున్న గంగమ్మ నోరు శాశ్వతంగా మూసుకు పోయింది. అంతే కాకుండా సుబ్బయ్య శవాన్ని తెచ్చి యింటి ముందు పడేసి వెళతానని మరీ చెప్పి వెళ్ళాడు. అలాగే చేశాడు దాంతో నేరం మొత్తం గంగమ్మ మీదకు రాబోయింది. రక్తం మరకలు కనుపించకుండా అప్పటి కప్పుడే అలకటంతో అనుమానం మరింత జాస్తి యింది ఊర్లో వాళ్ళకు, ఇన్స్పెక్టర్కు. రత్తడు రక్తం చల్లేందుకు వచ్చినపుడు గంగమ్మను బలాత్కరించ బోయాడు. శీలాన్ని కాపాడుకొనేందు రత్తడి నుండి తప్పించుకొనేందుకు గింజుకోవటం చూసిన గంగమ్మ ఆఖరి పిల్ల ఆ చీకట్లో రత్తడు తన తండ్రే అనుకుంది. తెల్లవారి చనిపోయిన తండ్రిని చూసి అమ్మ చంపిం దనుకుంది. (సమాప్తం)

# పదబంధ ప్రహేళిక

**-శ్రీశ్రీ**





### అడ్డము

1 గరువమారిన

2 నిలువు

3 గవర్నమెంటు
అతిథి గృహము

6 మ . మ .. మ మాట

7 పడిసెం పది రోగాలు

9 చక్రవర్తి ఆహుతి

10 ఆడ కాదు (మగ కూడా కాదిక్కడ)

11 వినరే యుడంలో
అంగీకార సూచన

13 ఈ వాడ ఓ వూరు

14 శాస్త్రీయ పరిభాషలో
వివాహిత (అవివాహితకూడా కావచ్చు)

15 సేన

17 నరవర నీచే ...
వరమడిగిన కుంతిచేత

19 శస్త్ర పాణి నిరాయుధుడై
క్రావడతో కదుల్తాడు

20 ఒక వరుసలో రెండు

21. వేద పండితుడి కష్టమైన కాయ
గాబోలు!

23 మొనగాడు (అల్లికలోనా?)

26 మణకామ గా!
తిప్పితే తిరుగు లేదు.

27 తెల్లనిది కాదు, నల్లనది!

## నిలువు

1 మోడర్న్ పోయెట్; ఉదాహరణకు కుందుర్తి
2 అరులో ఒకటి
3 కొందరు మిరియాలతో కలిపి నూరుతారు
4. విశ్వామిత్రుని తండ్రి మధ్య శూన్యంతో మహోత్ముడు
5 బలరాముడు వృద్ధుడు
7 త్రివేణికాదు. ఒకచే
8 .. కొట్టేదాన్ని కొట్టాలి
10 వీణా? లేక సమర్పించనా?
12 పగటి రాజుకు పట్టమహిషి కావచ్చు
16 శూద్రక నాయిక
18 ఇదో అవతారం
19 ఆటకీ పాటకీ ఇది చెల్లుతూంది
20 ఉన్నారా? (ఇది వస్తే లేక పోవచ్చు)
22 మూడు లఘువులూ ఒక గురువు అప్పుడొక కొండ
24 స్వాములారు-(లేదా వారి గుర్రం)
25 అంతా ఇంతే అన్నారు ఆదిశంకరులు

---

తూర్పు జర్మనీనుంచి బాగా బలిసిన ఒక కుక్క పశ్చిమ జర్మనీకి వొచ్చింది. చిక్కి శల్యమైన అక్కడి పశ్చిమ జర్మన్ కుక్క, తూర్పు జర్మన్ కుక్కను చూసి "ఏం తెగబలిసి ఉన్నావ్! అక్కడ తిండి బాగా దొరుకుతోందా?" అని అడిగింది.

"తిండికి వెతుక్కోనవసరంలేదు. ప్రతి ఇంట్లోంచీ మానవులు నోటపెట్టలేని ఆహారం లప్పలు లప్పలు వీధిలో పడుతూనే ఉంటుంది!"

"ఇక్కడ తిండి దొరకటమేలేదు పుష్కలంగా ఆహారం దొరికే స్థలం వొదిలి యీ నరకంలోకి ఎందుకు వొచ్చావు?" అన్నది పశ్చిమ జర్మన్ కుక్క.

"అక్కడి కమ్యూనిస్టులు మొరగనీయరు. కాసేపు మొరిగిపోదామని ఇటు వొచ్చా!" అన్నది తూర్పు జర్మన్ కుక్క!

• • •

ఒకతను:- అచ్చయ్యా! పట్నంలో చాలా మోసం చేస్తారోయ్. మొన్న పట్నం పోయి ఓ మంచి కెమేరా ఇమ్మంటే ఇదిచ్చార్రా. దీంట్లో అంతా తల్లక్రిందు లౌపడు తుందిరా.

కొండూర్

# సినిమా

## మధుసూదనరావూ
## కళ్యాణమంటపమూ:

ఏ పిక్చర్ అయినా మనకు ఎంత బాగా అర్థం అవుతుందో అది అంత మంచి పిక్చరన్నమాట - అన్నాడొక అమెరికన్ ఫిలిం క్రిటిక్ యీ మధ్యనే.


ఈ మాట వింటూంటే వెంటనే మన స్ఫురణకు వచ్చేవారు శ్రీ వీరమాచనేని మధుసూదనరావు. తనదంటూ ఒక విశిష్టమైన వ్యక్తిత్వం వున్న తెలుగు దర్శకులలో ఒకరయిన శ్రీ మధుసూదనరావు రానురాను 'ఫిల్మ్ టెక్నిక్' మీద మంచి అధికారం, ప్రావీణ్యం సంపాదించినట్లు యిటీవలి వారి చిత్రాలు మనకు తెలియచెపుతున్నాయ్. ఒకప్పుడు మధుసూదనరావుగారు తీసిన చిత్రాలకు, యీనాడు ఆయన చిత్రాలకు ఏమాత్రం సంబంధంలేకపోవటం అన్నది ఆశ్చర్యకరం గాదు. కాలంతోబాటు మారుతూ, తాను దర్శకత్వం వహించిన ప్రతి చిత్రంతోనూ సరికొత్త అనుభవాలను రంగరింపచేసుకొంటూ, తాను నమ్మిన సిద్ధాంతాలను తూ. చ. తప్పకుండా అమలుగరచగలిగిన వ్యక్తిఆయన.

శ్రీ మధుసూదనరావును గురించి యీనాడు వ్రాయటం ఒక రకంగా ఆయన రేపోమాపో విడుదల చేయదలచుకున్న స్వంత చిత్రం "కళ్యాణమంటపం" గురించి వ్రాయటమే.

"ప్రయోగాలు మనకు అట్టే లేవు" అంటే పెదవులు విరిచే క్రిటిక్స్‌కు ఒక జవాబుగా, తెలుగుచిత్ర సీమను చిన్న చూపు చూసేవారందరికీ సవాలుగా తయారవుతున్న "కళ్యాణమంటపం" చిత్రానికి మూలాధారం కన్నడ చిత్రం "గెజ్జెపూజ" అని కొందరనుకున్నా, యీ రెండు చిత్రాలు ఒక కథలో తప్ప-కథనంలోగాని పాత్రలచిత్రీకరణలో గాని-యింకెక్కడాసి మాత్రం పోలిక లేదని-రెండు చిత్రాలూ కనీసం రెండేసిసార్లు చూసిన నాలాంటి ఆశావాదుల అభిప్రాయం.

అసలు ఒక భాష చిత్రం మరొక భాషలో తయారవటం అంటే. గుండెలు బాదుకోవలసిన రోజులివి. హిందీలో దేశాన్ని వుర్రూతలూగించిన చిత్రాలెన్నో తెలుగులో తయారయి, ఆయా నిర్మాతలను ఎన్నోకష్టాలకు గురిచేశాయి. "ఒరిజనలే చాలా బావుంది" అంటుంటారు మన వాళ్ళు. నిజమేకావచ్చు!

కాని ఈ సిద్ధాంతానికి అతీతంగా మనకు "కళ్యాణమంటపం" కనపిస్తుంది కన్నడంలో లేని రంగులు తెలుగులో




దర్శకులు శ్రీ మధుసూధనరావు

వుండటమే గాక, మూలంలో లేని సరికొత్త వన్నెచిన్నెలెన్నో తెలుగులో కనిపిస్తాయి. ఒక రకంగా చెప్పాలంటే కన్నడ చిత్రాన్ని సరిదిద్దిన ఘనత 'కళ్యాణ మంటపం'కే దక్కుతుంది.

ఏమిటీ కథ?


చాలా వుంది కథా, కమామిషూ! పేరుకు అబ్బాయి, అమ్మాయి కథలాగున్నా, బొమ్మల్లో అచ్చం అలాగే కనిపించినా, నిజానికి యీ కథ వాళ్ళిద్దరి కీఎంత చెందుతుందో, ఇరుగుపొరుగు వాళ్ళకు, కథలో కనుపించే చిన్న, పెద్ద పాత్రలకు కూడా అంతే చెందుతుంది. అయినా, ఆడదంటే ఎవరు? వేశ్య కులంలో జన్మించిన ప్రతి ఆడదీ వేశ్యగానే తన జీవితాన్ని వెళ్ల బుచ్చుకోవాలా? ఈ 'సంఘం పురోగమించేది ఎన్నడు? — అన్న ప్రశ్నలకు మనకు లభించే అందమైన సమాధానమే "కళ్యాణ

విశాలాంధ్రంతటా విజయవంతంగా విడుస్తున్న చిత్రం!



డియల్ పిక్చర్స్

# దెబ్బకుఠా దొంగలముఠా




రవిచిత్ర పిక్చర్స్ వారి 'రివాల్వర్ రాణి'లో విజయలలిత.

మంటపం." చాలా త్వరలోనే యీ చిత్రాన్ని మీరు, మరోకసారీ నేనూ చూడబోతున్నాం గనుక, ఇప్పుడు ఇంతకంటే ఎక్కువ వ్రాయవలసిన అవసరం ఏముంది?

ఒక్కటి మాత్రం నిజం: 'కళ్యాణ మంటపం' యీ సంవత్సరమే 'సంచలన చిత్రం అవుతుంది? శ్రీ మధుసూదనరావు స్థాయి ఊహాతీతంగా పెరుగుతోంది!


ఆంధ్రదంతటా
విజయ విహారం చేస్తున్న
చిత్రం
రవి చిత్ర ఫిలిమ్స్ సమర్పించు
రివాల్వర్ రాణి
పూర్ణారిలీజ్
కె.వి.ఎస్. కుటుంబరావు
వై.వి. రావు



పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు కుమార్తె
వివాహ సందర్భంలో తీసిన ఫోటో!

## అక్కినేని చెప్పని రహస్యం!

ప్ర: మీరు సినిమాల్లో నటించటం త్వరలో ఆపేస్తారని, రిటైర్ అయే ప్రయత్నంలో వున్నారని విన్నాం నిజమా?

జ: రిటైర్ కావటమన్నది చాలా విచిత్రమైన అంశం. కొందరు నటులు, నటీమణులు ప్రజలు "వద్దో, మొర్రో" అనే వరకు రంగు పూసుకొంటూనే వుంటారు. అంటే బలవంతాన నటించటం మానేస్తారు. నేను ఆ స్థితిలో రిటైర్ కాను. నా అంతట నేనుగానే మానేస్తాను. ఒకరు "వద్దో" అనే రోజు నా చరిత్రలో రాదు. మీ అందరికీ తెలుసు. నేను చాలా సార్లు మానేయాలని అనుకోవటం, మన నిర్మాతలు అందుకు అంగీకరించకపోవటం జరుగుతూంది! ఇక నేను హీరోగా మానుకుంటానా లేక కారెక్టర్ యాక్టర్‌గా మానుకుంటానా అనే అంశం గురించి యిప్పుడు ఏమీ చెప్పను. అవన్నీ అతి రహస్యాలు. నేను ఏం చేయదలచుకొన్నా, అది ముందు చెప్పను. చేసి తీరవలసిందే!

('జ్యోతి' ఇంటర్వ్యూలో)

—అక్కినేని



# మీ ప్రశ్నలకు శ్రీమతి సూర్యాకాంతం జవాబులు

తాడాల రామకృష్ణ, పిఠాపురం.

ప్ర: కొంపకాలి నేనే ఒక సినీసంస్థ స్థాపించి హఠాత్తుగా నీకు హీరోయిన్ పాత్ర ఇస్తే ఏం చేస్తావ్?

**జ: కొంపే కాలిపోతే ఇంకా సినీసంస్థ ఎక్కడదలే! మీలాంటి వాడే అయితం పూడి ఉద్యోగం అయితేగియితే,ఆరు.అవుల పాడి చేస్తే మీ వాళ్ళకెంత పెరుగూ, మావాళ్ళ కెంత పెరుగు అని ఎగిరిపడ్డాడంట ఏమీ లేకుండానే అలా ఉంది మీ వాలకం.**

భారతి, సిర్పూరు భాగజ్‌నగర్.

ప్ర: పచ్చిమిరపకాయకన్నా పసం దయిన అత్తా నీకెంతమంది కోడళ్లున్నారు ఇప్పటిదాకా?

**జ: ఇప్పటిదాకా శతాధికం. మీ నెంబరు కూడ చేర్చి లెక్కకట్టి చెప్తా. ఆగు చిచ్చర పిడుగులాంటి కోడలా ఆగు.**

ఎన్. కృష్ణమూర్తి, అత్తిలి.

ప్ర: సినిమాలోని మీలాంటి అత్తగారి పయిన మీ అభిప్రాయం ఏమిటి? మీరిచ్చే సలహా ఏమిటి?

**జ: నన్నా, ఆఖరున నేను పడుతున్న అవస్తలు చూచిన తరువాత అయినా కాస్త మార్పువచ్చి మంచిగా మసలుకోమని.**

సి. హెచ్. వరలక్ష్మి, హైద్రాబాద్.

ప్ర: మీరు కోడళ్ళను ఇలా బాధ పెడుతూంటే కోడళ్లూరుకుంటారా? మామయ్యగారు ఏమీ అనరా? అసలు మీకు యీ అత్తగారి పోస్టు ఇచ్చిందెవరూ?

**జ: ఆలి గయ్యాళి అయితే ఆయన మాత్రం ఏం చేస్తారు? ఊరుకోక వీధిన పెడతారా మరి! అత్తపోష్టు మీలాంటి కోడళ్లే యిచ్చారు. కోడలా మీరు కాస్త తెలివిగల వాళ్ళయితే నాకెందుకీ ఘోష చెప్పు.**

కె. నాగశంకర్, పోలవరం.

ప్ర:మీరు ఏ సం॥లో సినిమా పరిశ్రమలో ప్రవేశించినారు?

జః 1944.

డి. సత్యసింహాచలం, ఏరవాసారం

ప్రః సూర్యకాంతంగారూ! యీ రోజుల్నిబట్టి చూస్తే భర్తలు భార్యల మాట వినాలా? భార్యలు భర్తల మాటలు వినాలా మాకు అర్థము కావడము లేదు.

జః సంసారం సక్రమంగా జరగాలంటే మంచికోసం ఎవరి మాట ఎవరు విన్నా తప్పులేదు.

కె. వి. నారాయణ, వరంగల్.

ప్రః నవీనయుగములో చలనచిత్రముల ప్రాముఖ్యత ఎంతవరకు?

జః చాలావరకూ ఉందండీ, చెప్ప లేనంత!

జె. రాంరెడ్డి, పోశిరెడ్డితల్ల.

ప్రః ఈనాడు 80% ప్రజలు చూస్తున్నారే అలాంటప్పుడు మళ్ళు పన్నిశేకాలు, సెక్సును ప్రవేశపెట్టి బూతు చిత్రాలను విడుదల చేస్తున్నారు. ఇది విద్యార్థులలో ఎలాంటి సంచలనాన్ని కల్గిస్తుంది?

జః నిజమే! మరి మీవాళ్ళూ చూస్తూనే ఉన్నారుగా!

పి. నరసింహం, హైద్రాబాద్.

ప్రః నాకు మిమ్మల్ని దర్శనం చేస్కుకో వాలని ఉన్నది. నా ఆశ యీ జన్మలో నెరవేరుతుందంటారా?

జః అంతదూర షక్కరలేదు. అదెంత భాగ్యం అలాగే!

వి. అంజయ్య, ఖమ్మం.

ప్రః సూర్యకాంతంగారూ! దయ చేసి మీ మొదటి చిత్రం చెప్పరా?

జః ఎందుకు చెప్పనూ చెప్తాను. నారద నారది.

వి వి. కుమారు, బాపట్ల.

ప్రః ఏమండీ బీద విద్యార్థులకు ఆర్థిక సహాయముచేసే మనసు మీవద్ద వున్నదని చదివేను.మరి మాలాంటి వాళ్ళకు మీకృప తగులుతుందా?

జః భగవత్ కృప ఉంటే తపీమని అదృష్టం తగుల్తుంది.

ఎమ్. ఎస్. రెడ్డి, బెల్లంపల్లి.

ప్రః ఏమె గంపగయ్యాళి, నీకేం పోయ్యేకాలం అని మిమ్మల్ని ఎవరైన అంటే మీ సమాధానం ఏమిటి?

జః ఇపుడు నువ్వు అమాట అన్నట్టేనా పిరికి మొహమా? అంత భయం దేనికి నువ్వుగనుక ఊరుకున్నానుగానీ యింకో కళ్ళయితే నీ పేరు చెప్పి శంకరగిరి మాన్యాలుదాకా తరుముకామ.

పి. యం. కొండారెడ్డి, చౌడపల్లి.

ప్రః పిన్నిగారూ! మీరు చలన చిత్ర ములో పినినారివి, నిత్య జీవితంలో కూడా...?

జః ఏదో కొద్దిగా.

టి. గుప్త, కొత్తవలస.

ప్రః మీరు సినిమాకు వెళ్ళితే కుర్చీకి వెళతారా? నేలకు వెళతారా?

జః మాయదారి కుర్చీ అయితే నాకెలా సరిపోతుందబ్బాయి.చిన్నచిన్న కుర్చీలాయె. ఏకంగా నేలయితేనే నయం. మా యిం ట్లోంచి కొత్త పెద్ద సోఫా పట్టుకెళ్ళి నాలుగు కుర్చీలు తీయించేసి సర్దుకుం టుంటా.

బి. బాబూరావు, సికింద్రాబాదు.

ప్రః మీరు ఎక్కువగా గయ్యాళి

పాత్రలు ధరిస్తూ ఉంటారు? ఆ పాత్ర అంటె మీకు ఇష్టమూ?

జ: మీకు ఇష్టమనేనండి.

యన్ వి కృష్ణయ్య, ఖమ్మం.

ప్ర: ఏవండోయి. అత్తగారు! ఇంట గెలచి రచ్చ గెలవమన్నారు పెద్దలు. మరి మీరు రచ్చ కెక్కారుగదా, ఇంట గెల్చారా? మీ ఫోటోలు చూసి పిల్లలు ఏడుసుకొంటున్నారు దయచేసి మీరు ఫోటోలు దిగడం మానేద్దురూ! నా ప్రశ్నలు చూచాక మీకు ఏడుపొచ్చింది కదూ!

జ: ఎ. ఇంట్లోనా! ఎవరితో పోట్లాడి గెలవనా! (బి) ఓసి పిచ్చి కుంకా—నాకా ఏడుపా—ఎందుకురా! వెర్రి నాయనా యింతకన్నా మంచి ప్రశ్న నీ బుర్రకు తట్టనందుకా, అవునవును. ఐడికి పోరు సరిగ్గా చదివి చస్తేగా మీరు. ఇలాటివి కాక మంచిదెలా వస్తుంది.

యమ్ వెంకట్రావు, చోడవరం.

ప్ర: ఏవండి సూర్యకాంతముగారూ! ఇదివరకు రోజు రాత్రి నాకు పీడ కలలు వచ్చేటివి. కాని నేను పడుకునేటప్పుడు, అనుకునే ముందు, భోజనము చేసే ముందు మిమ్మల్ని తలచుకుని నిద్రపోతే హాయిగా నిద్ర పడుతుంది. మీలో ఉన్న మహత్యమేమిటండీ' మిమ్మల్ని తల్లిగా భావిస్తున్నాను.

జ: అలాగే! ప్రతి క్షణం మర్చిపోకుండా దండకం మాదిరిగా చదువుకుంటూ నిద్రపో....పిచ్చోడా.

డి. మధుసూదన, హైదరాబాద్.

ప్ర: అత్తా! మీకు చీపురుకట్ట అంటే ఇష్టమా లేక గరిటె అంటే ఇష్టమా!. మీరు వాడే ఆయుధాల్లో పైవి గాక మరేమయినా ఉన్నవా?

జ! ప్రస్తుతానికి వీటితోనే కాస్త సర్దుకుంటూ కాలం గడుపుతున్నాను. క్రొత్తరకం ఇంకా మార్కెట్టులోకి రాలేదు, వస్తేనా అప్పుడు చెప్తాను.

ప్ర: మేడమ్ మిమ్మల్ని ప్రేక్షకులు చాలామంది గయ్యాళి అంటారు. వారిపై మీ అభిప్రాయం.

జ: సంతోషం, చాలా సంతోషం. మరి అనరూ. ఏం చేస్తాం చెప్పండీ ?

జ. రాఘవేంద్రమ్, బుచ్చి చర్ల.

ప్ర: సూర్యకాంతం గారూ? తెలుగు చిత్ర సీమలో మీకు నచ్చిన ప్రసిద్ధ నటీ నటులు లెవరండి?

జ: ప్రసిద్ధ నటీ నటు లందరూను.

సి నాగపద్మ కుమారి

ప్ర: గయ్యాళి అనే పేరు మీకు ఎలా వచ్చింది? దాన్ని గురించి మీరేమీ చర్య తీసుకోరా?

జ: అది అభిమానంతో మీరందరూ ఇచ్చిన బిరుదు. లేకపోతే వట్టి సూర్యకాంతమేగా!

ఆర్.కె దుర్గ, ఇచ్ఛాపురం.

ప్ర:మీకు చెడ్డ పేరు ఉందిగదా! పెళ్ళిళ్లు ఎలా అగుతాయని బెంగ లేదా మీకు?

జ: మీకా భయం అక్కరలేదు.

కె యస్ ఆర్. ఆంజనేయులు.

ప్ర: యన్.టి.ఆర్ మీదమీ అభిప్రాయమేమిటి?

జ: అఖిలాంధ్ర ప్రేక్షకాళి ప్రాయమే నా అభిప్రాయం.

యల్ , కె,యన్. సంపత్ కుమారు, ఖాజీ పేట.

ప్ర: మనకు వెలుగు ప్రసాదించే అతి ఉష్ణము గలదైన సూర్యుని హాట్ కలిసి "సూర్యకాంతం" అని పేరు పెట్టుకున్నారు. సూర్యుని హాట్ మీకుతగిలినట్లుంది!

జ: మరే, మరే!

యన్. రామ మోహనరావు.

ప్ర: ఏమండీ! మీరు సినిమాల్లో నటించక ముందు సినిమాల్లో నటించాలని ఎప్పుడయినా ఊహించినారా లేక అలా ఊహించకుండానే నటి కాగలిగారా?

జ: ఆనాటి ప్రఖ్యాత, అభిమాన హిందీ నటులు షానవాజ్, లీలాచిట్నీస్, యీ నాటికీ ప్రముఖ నటులు శ్రీ అశోక్ కుమార్ నటన చూచి, వాడియావారి శ్రీమతి వాడియాను చూచి అలా నటించాలని వచ్చాను.

ప్ర: మీరు గయ్యాళి పాత్రలే ఎందుకు వేస్తారు. క్రొత్త రకమయినవి ధరించరు ఎందు చేత?

జ: మీ అందరిచేత తిట్లు తినడానికి. క్రొత్త పాత్రలకు ప్రయత్నిస్తా.

యన్. మాణిక్యరెడ్డి, వర్వేదం.

ప్ర: మీరు సినిమాలో నటించినట్లే నిజ జీవితంలో కూడా నటిస్తారా? మీరెంత వరకు చదువుకున్నారు?

జ: నిజ జీవితంలో నటనా! బాగుంది. మరి అందుకు డబ్బు రాదు కద

యన్.యస్.యన్. దానా కుమార్.

ప్ర: మీరు సినిమా జీవితంలో భర్తలను ఎదిరించినట్లే మీ నిజ జీవితములో కూడ అలాగే ప్రవర్తించుతారా?

జ: అయ్యో! అయ్యో! అలా నిజం చెప్పేయడమే. శాస్త్ర నెమ్మదిగా అడుగుట బాగుండదు.

సి. నాగలత, ధవళేశ్వరం.

ప్ర: శ్రీమతి సూర్యకాంతంగారూ మీకు వంట వచ్చా? మీకు ఇష్టమయిన ఐయిటము ఏదండీ?

జ: మంచి మంచి పిండి వంటలు ఫలహారాలు ఒకటే అన్న మాట లేదు.

---

# గమనిక

ఈ సంచికలో ప్రచురించిన మహావీయులు సూక్తులు సేకరించినవారు శ్రీ బోదూరి దత్తాత్రేయ, రాజమండ్రి.

• • •

కథలు, సీరియల్స్, క్రొత్త శీర్షికలు జ్యోతినంతా ఆక్రమించుకోవటంతో సినిమా మ్యాచ్ తగ్గించాము. —మేనేజరు

# సినిమాజ్యోతి

## తుదిమాట

## నేటి కలకత్తాకు ప్రతి బింబం 'ప్రతి ద్వంది'

సత్యజిత్ రే తొలిచిత్రం 'పథేర్ పాంచాలి' చూశాక అతని గొంతులోని కొత్తదనం, అతని బొమ్మలోని ఆకర్షణ నన్నూ ఆ కట్టుకున్నాయి ఇండియాకొకడెసేకా (బైసికిల్ తఫ్ దర్శకుడు) అనిపించింది. శ్రీశ్రీ డెసేకాను 'దేశికావారి' అన్నారు అలాగే సత్యజిత్ రేను సత్య చిత్రరే అనొచ్చు పథేర్పాంచాలిలో కొన్ని సన్ని వేశాలు తలపుకు వచ్చినప్పు డల్లా నా కళ్ళు చెమ్మగిల్లేవి చాలా కాలం ఆ చిత్రం నా వెంటపడింది. ఆయితే సత్యజిత్ రే ప్రతిచిత్రమూ 'ఉత్తమచిత్రం' అనే గుడ్డి నమ్మకం నాకు కలగలేదు కథలో ప్రయోజనం లేనప్పుడు ఎంత చమత్కారంగా చెప్పినా దానిలో జీవం ఉండదు

సమాజాన్ని ఉన్నదున్నట్టు ఫోటోగ్రాఫ్ చేయడం 'వాస్తవికత' అనిపించుకోదు ఆ చూపించే బొమ్మ, బొమ్మ కొక అర్థం, ఒక ప్రయోజనం స్పష్టంగా కనిపించాలి అది కేవలం వినోదం కాకూడదు. ఉత్తమ ప్రయోజనాన్ని ఆశించి, కళాత్మకంగా ప్రజలను ఉత్తేజ పరిచేదే ఉత్తమ చిత్రం 'ప్రతిద్వంది' కచ్చితంగా ఈ కోవలోదే!

ఇది కాశీమజిలీ కథ కాదు. ఫార్ములా చిత్రం అంతకంటే కాదు. ఇతి వృత్తం క్లుప్తం. కొట్టె తెచ్చె అని టూకీగా చెప్ప వచ్చు. కాని ఆ మూడు మాటల వెనక ఎంత రామాయణం వుందో ఈ చిన్న కథ వెనక అంత కల్లోల భారతం వుంది.

సిద్ధార్థ చౌదరి కథ.

తండ్రి చనిపోయాడు రెండేళ్ళ డాక్టరు చదువు ఆపేశాడు ఇల్లంతా చెల్లెలు జీతపు రాళ్ళ మీద నడుస్తోంది ఉద్యోగపు వేట, ఇంటర్వ్యూ తిప్పలు, అధికారుల వింత ప్రశ్నలు మచ్చుకు కొన్ని.

'మెడికల్ కాలేజీలో ఏం చేసే వాడివి?''

''చదివే వాడిని''

''ఈ దశాబ్దంలో చెప్పుకోదగ్గ సంఘటన ఏది?''

''వియత్నాం యుద్ధం''

''చంద్రలోక యాత్ర కన్నానా?''

అవును

"ఎందుకని?"

"చంద్రలోక యాత్ర అందరూ ముందుగా ఊహించిందే."

"వియత్నాం యుద్ధంలో అంతకన్నా విశేషం ఏముంది?"

"ప్రజల ప్రతిఘటనా శక్తి, వారి ధైర్య సాహసాలు."

"నువ్వు కమ్యూనిస్టువా?"

"ప్రజల ధైర్య సాహసాలు మెచ్చుకోడానికి కమ్యూనిస్టు కానక్కరలేదు."

"సూటిగా జవాబు చెప్పు."

ఇదీ ఇంటర్వ్యూ తతంగం. ఫలితం వేరే చెప్పనక్కరలేదు. మళ్లీ వీధుల్లో పడ్డాడు. మరో ఇంటర్వ్యూకోసం ఎదురు చూస్తున్నాడు, భారంగా కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి రాగానే చెల్లెలుపై నీలాప నిందలు చెవినిపడ్డాయి. ఆఫీసరు భార్య మాటలు విని తల్లి తట్టుకోలేకపోయింది. తనే స్వయంగా మందలించాలనుకున్నాడు, కాని చెల్లెలకు ఆత్మవిశ్వాసం ఎక్కువ, అతను కటువుగా మందలించబోయేసరికి చెల్లెలు దాదా (అన్నా) అనిపిలిచింది. ఒక్కసారి చిన్నప్పుడు పిట్టకూతలో సంగీతం ఆనందిస్తూ, పిట్టవైపు చూపిస్తూ చెల్లెలు 'దాదా' అని పిలవడం గుర్తుకొచ్చింది. ఆ సంగీతం మళ్ళీ అతని జీవితంలో వినలేదు ఆ చెల్లెలే ఈ నాడు డ్యాన్సు నేర్చుకుంటుంటే శాశ్వతమయ్యేనట్టు ఊహించుకుని కంపించి . చెల్లెలుకు తనుచేసే పనిమీద నమ్మకం వుంది.

అటు చూస్తే కాలుకు కట్టుకుంటూ తమ్ముడు కనిపించాడు. అతను విప్లవకారుడు. అతను చేసే పనిమీద అతనికీ ప్రగాఢమైన విశ్వాసం వుంది. ఒకనాడు గువేరా పుస్తకం తమ్ముడు పుట్టిన రోజుకు కొనిచ్చాడు. ఆ సంగతి తమ్ముడు గుర్తుకు తెస్తాడు. ఒక్క క్షణం తాను గువేరా అయిపోయినట్టు భావిస్తాడు.

మిత్రుడు గదిలోకి వెళతాడు. ఆ మిత్రుడు రెడ్‌క్రాస్ డబ్బాలో డబ్బు కాజేస్తుంటే చూసి బాధపడతాడు. పైగా "దేశమంతా పతనమయిందని" ఆ మిత్రుడి ఉవాచ.

ఒకనాడు ఈ స్నేహితుడే తనను బార్‌కు తీసుకెళ్ళి తాగకపోవడానికి మ.. మేం మొరార్జీదేశాయి లంకాదు.ఊ(కానియ్ అంటాడు. జీవితంతో విసిగివేసారు తున్న సిద్ధార్థ చౌదరి కూడా ఒక పెగ్గు పుచ్చుకున్నాడు.

ఆ స్నేహితుడు అంతటితో ఆగక మరో చోటకు పట్టుకుపోయాడు. అక్కడ అప్పుడే 'డ్యూటీ'నుండి తిరిగొచ్చిన 'నర్సు'ను చూసేడు. తనను అక్కడకు తీసుకురావడంలో స్నేహితుడి అంతరార్థం గ్రహించాడు తట్టుకోలేక పారిపోతాడు.

అర్ధరాత్రి ఒంటరిగా వీధిలో వెళు
ఓ పదుదు పిల్ల పిలిచింది. ఇంట్లో
పోయింది. తీరా తాను 'ప్యూజు'
...ఎవరికి లైట్లన్నీ వెలిగాయి.

అనుకోకుండా రేడియో పాట వినిపించింది. తీరా వెలుతురులో అతన్ని చూసి ఆ పిల్ల సిగ్గు పడుతుంది. అర్ధరాత్రి అలా లైట్లు పోవడం, ధైర్యంచేసి ఆ అబ్బాయి పిలవడం, అతను తన క్లాస్‌మేట్ కావడం, అందులో తనకు ఇష్టమైనవాడు ...వడం, ఇవన్నీ తలుచుకుని సిగ్గు దొంతర... ఆ అమ్మాయి ఉక్కిరి బిక్కిరి అయింది. తరవాత ఆమె తన తండ్రికి తనకాబోయే మారుటి తల్లికి అతన్ని పరిచయం చేసింది.

మళ్ళీ ఇంటర్వ్యూ. అభ్యర్థులు. పెద్ద ... అం... కూర్చోడానికి కూడా ... లేదు. కొందరికి నిలువు జీతమే. యువకుడు అలసటతో సొమ్మసిల్లి ...తాడు. 'సిద్ధార్థ'కు కను విప్పకలుగు కలకత్తాలో ఉద్యోగం ఆశలు ...టుతాయి. అంతకు ముందు వద్దన్న ... సేల్సుమన్ ఉద్యోగం, మారు ...ళ్లో అయినా ఒప్పుకుని వెళతాడు. ... భారంగా ఆ ఊరు చేరకు చిన్నప్పటి పిట్ట కూత మళ్ళీ విని

ఇది కథ కాదు. కలకత్తా కల్లోల భారతాన్ని కళ్ళకు కట్టే కలకత్తా. ఈ చిత్రంలో సత్యజిత్‌రే ఎంతో ప్రతిభ. భావు కత చూపించారు. ఉదాహరణకు భావాల కోలాహలం, మానసిక సంఘర్షణ వచ్చినప్పుడల్లా పాజిటివ్, నెగిటివ్ చూపించాడు. 'సిద్ధార్థ' మెడికల్ విద్యార్థి కావడం వల్ల జీవితంలో ఎదురయిన వివిధ వ్యక్తుల మనస్తత్వాలు అతనికి ఎక్స్‌రేలో కనిపిస్తాయి.

ఉదాహరణకు ఇంటర్వ్యూ కోసం వేచి వున్న విషాద వదనాలు చూసి సిద్ధార్థకు అస్థిపంజరాలు గుర్తొస్తాయి. వాళ్ళంతా ఎముకల గూళ్ళుగా, బ్రతికి వున్న శవాలుగా అతని కళ్ళముందు కదులుతారు. అలాగే విప్లవకారుడైన తమ్ముడు ఆఖరుసారిగా ఇల్లు వదిలి వెళ్ళిపోయినప్పుడు అతని జీవితం ఎలా ముగిసేది సిద్ధార్థకు కళ్ళకు కడుతుంది. ఇలాంటివే ఇంకెన్నో దృశ్యాలు. కాని ఇలాంటి చిత్రం మాత్రం ఇటీవల ఇదొక్కటే.

అందుకే 'ప్రతిద్వంద' అంతా చూసి తీరాలి.

కె. ప్రత్యగాత్మ

28-5-71